సాహితీ
గత వారం పుస్తకాలపై విహంగ వీక్షణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 302, పేజీలు : 12 వెల : 6.50

మిజోరంలో ఓట్ల లెక్కింపు 4న 2లో

ఒడిశాలో ఘోర ప్రమాదం: 8 మంది దుర్మరణం 5లో

# 'సాగర్' వద్ద సిఆర్‌పి దళాల మోహరింపు



## జలవివాదంపై నేడు చర్చలు
## తెలంగాణ, ఏపి సిఎస్‌తో కేంద్ర కేబినెట్ సెక్రటరీ భేటీ

**హైదరాబాద్,డిసెంబర్ 1,ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదల విషయంలో యథాతస్థితి కొనసాగించాలని కేంద్ర హోంశాఖ కార్యదరి అజయ్‌కుమార్ భల్లా ఆదేశించారు. నాగార్జున సాగర్ జలాల విడుదలపై ఏపి, తెలంగాణ మధ్యనెలకొన్న వివాదం కేంద్ర హోంశాఖ స్పందించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వ కార్యదర్శులు, డిజిపిలతో శుక్రవారం కేంద్రహోంశాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.సాగర్ జలాల విడుదల విషయంలో నవంబర్ 29కి ముందు ఉన్న పరిస్థితి కొనసాగిస్తూ డ్యామ్ నిర్వహణన బాధ్యత కృష్ణానదియాజమాన్య బోర్డుకు, రక్షణబాధ్యతలు సిఆర్‌పిఎఫ్‌కు అప్పగించస్తున్నట్లు కేంద్ర హోంశాఖ కార్యదర్శి ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలు అంగీకరించాయి. తెలంగాణ ముఖ్యకార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ నవంబర్ 29వ తేదీ రాత్రి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దాదాపు 500 సాయుధ పోలీసులు ఎన్ఎస్‌పి డ్యామ్‌పైకి వచ్చి సిసి కెమెరాలు ధ్వంసం చేయడంతోపాటు 5,7నంబర్‌గేట్లు తెరిచి దాదాపు ఐదువేల క్యూసెక్కుల నీటిని విడుదలచేశారని ఆరోపించారు. తెలంగాణశాసన సభ ఎన్నికల నిర్వహణలో ఉండగా ఏపి ప్రభుత్వం చేసిన చర్య రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య సృష్టించింది. ఏపి ప్రభుత్వం ఈ విధమైన అతక్రమణలకు పాల్పడటం ఇది రెండోసారి. ఏపి చర్యలతో హైదరాబాద్‌నగరంతోపాటు పరిసరప్రాంతాలకు చెందిన రెండు కోట్ల మంది ప్రజలతాగునీటి అసరాలపై తీవ్ర ఆటంకం కలుగుతోందని ఆమె వివరించారు. 2014 నుంచి కొనసాగుతున్న మాదిరిగానే స్టేటస్‌కోని కొనసాగించాలని శాంతికుమారి కోరారు. సిఎస్‌తో శాంతికుమారితో పాటు డిజిపి అంజనీకుమార్, నీటిపారుదల కార్యదర్శి స్మితా సబర్వాల్,సాధారణ పరిపాలన అధికారి శేషాద్రి, హోంశాఖ కార్యదర్శి ముఖ్య జితేందర్,అదనపు డిజి ఎస్కేజైన్ ఐజి షానవాజ్‌కాశీం, ఈఎన్‌సి మురళీధర్ ఓఎస్‌డీ శ్రీధర్‌పాండే హాజరయ్యారు.

**నేడు ఉదయం హైబ్రీడ్ మోడ్‌లో ఏపి,తెలంగాణ సిఎస్‌లతో కేంద్ర కేబినెట్ సమావేశం:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కృష్ణానదీజలాల వివాదంపై కేంద్రం ప్రత్యేక దృష్టిసారించింది. శనివారం ఉదయం 11గంటలకు హైబ్రీడ్‌మోడ్ లో ఏపి తెలంగాణ ముఖ్య కార్యదర్శులతో కేంద్ర కేబినెట్ సమావేశం అవుతున్నారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రెండు రాష్ట్రాల సిఎస్‌లకు సమాచారం అందింది. శ్రీశైలం,నాగర్జునసాగర్ నీటివిడుదల విషయంలో ఈ సమావేశం ఉంటుంది. నాగార్జున సాగర్ వద్ద గురువారం తెల్లవారు జామున ఆంధ్రప్రదేశ్ పోలీసులతో నీటిపారుదల శాఖ అధికారులు దౌర్జన్యం సృష్టించారని తెలంగాణ సిఎస్ శాంతికుమారి ఫిర్యాదు చేయడంతో ఈ సమావేశం ఏర్పాటుచేస్తున్నారు.ఏపిమాత్రం తాము శాంతియుతంగా గేట్లు తీయాలని కోరామని కానీ వారు గేట్లు తెరవక పోవ డంతో మేము తెరుచుకోవాల్సి వచ్చిందని వివరణ ఇస్తున్నారు.

# విద్యలో వినూత్న సంస్కరణలు

## అన్ని స్థాయిల్లో ప్రయోగాత్మక మార్పులు
## కృత్రిమ మేధలో మరిన్ని అంశాలు
## సాంకేతిక విద్యలో కొత్త కోర్సులు
## విద్యాపరిస్థితిపై సమీక్షించిన సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు1 ప్రభాతవార్తప్రతినిధి:** విద్యా వ్యవస్థలో నిర్మాణాత్మకంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.విద్యార్ధుల సృజనాత్మక శక్తిని గుర్తింపులో తీసుకుని వచ్చే దిశలో మనం విద్యను అందిస్తున్నామన్నారు.మన విద్యార్ధులు ఈ మార్పులను అవగతం చేసుకుని విజ్ఞానాన్ని వృద్ధి చేసుకుంటున్నారన్నారు.మనం అను సరిస్తున్న బోధనా విధానాలు అత్యంత సరళంగా మారుతున్న వ్యవస్థీకృత పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్తున్నాయన్నారు.స్రీఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖపై సమీక్షను నిర్వహించారు. విద్యావిధానం, సంస్కరణలు తదితరంశాలపై సమీక్షలో ప్రస్తావించి పలు సూచనలు చేసారు.పభుత్వరంగంలో పూర్వ ప్రాథమిక విద్యా దశనుంచి ఉన్నత విద్యాస్థాయి వరకు అనుహ్య మార్పులు మనం తీసుకుని వస్తున్నామన్నారు.ఆర్టీఫీషియల్ ఇంటెలిజెన్స్(ఎఐ)లో మరిన్ని అంశాలను చేర్చుకు నేందుకు చర్యలు చేపట్టామన్నారు. అకడమిక్ కమ్యూనిటీలో ప్రసిద్ధసంస్థలను భాగస్వామ్యం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.మన రాష్ట్ర విద్యార్థులపై అంతర్జాతీయ స్థాయిలో దృష్టి ఉం దన్నారు.పాఠశాలలస్థాయి నుంచే ప్రపంచ స్థాయిలో విద్యను అందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ పరీక్షా విధానంలోనే అనుహ్యాంగా మార్పులు ఉంటాయన్నారు. అంతర్జాతీయ స్థాయి పరీక్షా విధానాలను మనం మన విద్యా వ్యవస్థలో తీసుకుని రావాలన్నారు.ఇప్పుడు ప్రపంచ విద్యారంగంలో పోటీని సృష్టించే దిశలో మన విద్యావిధానంలో మార్పు రావాలన్నారు. విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లు తమ యూనివర్శిటీకే పరిమితం కాకుండా ఇతర వర్శిటీలతో తరచు అనుసంధానం కావాలన్నారు. సాంకేతిక విద్యలో వస్తున్న మార్పులు ఎప్ప టికప్పుడు గమనించాలన్నారు. కొత్త కోర్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్సుల విషయంలో ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వర్చువల్‌గా విద్యను అందించే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. విద్యాసంస్థల్లో మెరుగైన ప్రమాణాలను పాటించడంతోపాటు అద్భుతమైన ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని సీఎంజగన్ అధికారులకు ఆదేశించారు. కృతిమ మేధస్సు(ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్సీ)ని విస్తృత స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. కృతిమ మేధోవిధానంపై మనం తీసుకుంటున్న విధానాలు ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు.మనం పరీక్షా విధానంలో తీసుకునే మార్పుల్లో కచ్చితంగా ఓపెన్ బుక్ విధానంలో పరీక్షలు అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.జాతీయ విద్యావిధానంలో కావాల్సిన కోర్సుల, లెర్నింగ్ ఆప్షన్లపై చర్చిం చాలన్నారు. పిల్లలకు ఎక్కడా కూడా ఉపాధ్యాయులు సరిపోలేదనే భావన ఉండకూద న్నారు. ఇంటరాక్టివ్ ప్లాట్ ఫ్యానెల్స్(ఐఎఫ్‌పీ) ఏర్పాట్లుపైన సీఎం జగన్ సమీక్షలో ప్రస్తావిం చారు.స్కూల్ పిల్లలకు టోఫెల్ సర్టిఫికెట్ పరీక్షలపై సీఎం జగన్ అధికారులకు కీలకా దేశాలు జారీ చేసారు.3 నుంచి 5 గ్రేడ్లు ప్రైమరీ విద్యార్ధులకు టోపెల్ పరీక్షలు,ఉత్తీర్ణులైన వారికి టోపెల్ ప్రైమరీ సర్టిఫికేట్ ఇస్తామన్నారు,6 నుంచి 10 గ్రేడ్లు వారికి జూనియర్ టెఫెల్ పరీక్షలు ఉంటాయన్నారు.వీరికి జూనియర్ స్టాండర్డ్ టోఫెల్ పరీక్షలు ఏర్పాటు చేస్తామన్నారు. మొత్తం మూడుదశల్లో వీరికి టోపెల్ పరీక్ష, ≫2



తిరుమలలో అభిమానులనుద్దేశించి చేయి ఊపుతున్న చంద్రబాబు

# త్వరలో కార్యాచరణ

## ప్రజలకు సేవచేసే శక్తిసామర్థ్యాలివ్వాలని తిరుమలేశుని కోరుకున్నా: బాబు

**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు జాతి ప్రపంచంలో నంబర్ ఒన్‌గా ఉండాలనేది నా ఆకాంక్ష అని, అదే సంకల్పంతో పనిచేస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. తెలుగుజాతిని అత్యున్నత స్థాయికి తీసుకెళ్ళాలనే నా సంకల్పానికి శక్తిని ప్రసాదించమని వేంకటేశ్వరస్వామిని ప్రార్థించానన్నారు. ప్రపంచంలోనే అత్యున్నత నాగరికత భారతదేశం సొంతమని, అందులో తెలుగుజాతి ప్రత్యేకమన్నారు. తెలుగుజాతి అగ్రస్థానంలో ఉండాలని స్వామి వారిని వేడుకున్నానని ≫2

# కరవు నుంచి కాపాడండి

## గవర్నర్ నజీర్‌కు విన్నవించిన కాంగ్రెస్ నేతలు



శుక్రవారం గవర్నర్ నజీర్‌కు వినతిపత్రి అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు

**విజయవాడ, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ఏపి గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితిపై ఏపిసిసి శుక్రవారం మెమొరాండం సమర్పించింది. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో కరువు కాటకాలనుండి తలెత్తుతున్న అత్యంత దుర్భరమైన పరిస్థితులను చక్కదిద్దడంలో గవర్నర్ వెంటనే జోక్య చేసుకోవాలని కోరారు. 12 జిల్లాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం వుందని, ఇతర జిల్లాల్లో కరువు ప్రభావితం చేస్తుందన్నారు. అలాగే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనందున ఈ సంక్షోభం నెలకొన్నదన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రకటించిన ప్రాజెక్టులను ఇప్పటివరకు పూర్తి చేయలేదని, పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులన్నీ రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. ఇప్పటికే రైతులు ఆత్మహత్యలు పరిస్థితి తీవ్రతను తెలుపుతోందన్నారు. ఈ సీజన్ లోనే ఇలా వుంటే వేసవి వస్తే మరింత నీటి కరువు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో వైసిపి ప్రభుత్వం 7 జిల్లాల్లోని 103 మండలాలు మాత్రమే కరవు బారిన పడినట్లు ప్రకటించిందన్నారు. కానీ దాదాపు 450 మండలాలు దెబ్బతిన్నాయని, పల్నాడు, మాచర్ల, వెల్దుర్తి మండలాల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి దాపురించిందన్నారు. శ్రీకాంత్ అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే తాను రు.50వేల ఆర్థిక సాయం చేశానన్నారు. నివారణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అలాగే రైతు రుణమాఫీ ప్రకటించాలన్నారు. ఈ సందర్భంగా మొత్తం 6 డిమాండ్లతో కూడిన మెమొరాండాన్ని గవర్నర్‌కు అందించారు. 450 మండలాలను కరువు పీడిత మండలాలుగా గుర్తించాలని, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు రు.25 లక్షల ఆర్థిక సాయం చేయాలని, కరవు వల్ల పంట నష్టపోయిన రైతుకు రూ.50 వేలు ఇవ్వాలని, కౌలు రైతులకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని, కూలీలు వలస వెళ్లకుండా 100 ≫2

# జనసేనకు పటిష్ఠమైన యువసేన

## జెఎస్పీ నేత పవన్ కల్యాణ్
## ఆరు లక్షలమంది యువ కార్యకర్తలున్నారు
## అవమానమైనా, దెబ్బపడినా మరువలేను: పవన్



**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనకు ఉన్న యువశక్తిని చేసి భారతీయ జనతా పార్టీ నేతలు ఆశ్చర్యపోయారని జెఎస్పీ వ్యవస్థాపకుడు,చలనచిత్ర కథానాయకుడు పవన్ కల్యాణ్ కొణిదల వ్యాఖ్యానించారు. మన పార్టీ కార్యకర్తల చిత్తశుద్ధి వల్లే జనసేనకు ఢిల్లీలో గుర్తింను వచ్చింది.ఆరు లక్షలమంది యువ కార్యకర్తలున్న పార్టీ మనదేనన్నారు.మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాయలయంలో జరిగిన పార్టీవిస్తృత స్థాయి సమావేశంలో పవన్ కల్యాణ్ అత్యంత ఉద్వేగంతో మాట్లాడుతూ తనను,తన భావజాలాన్ని నమ్మే యువత వెంట వస్తున్నారన్నారు.ఇంత మంది అభిమానుల బలం మనకు ఉందన్న గర్వం రాకూడదన్నారు. పొరుగు రాష్ట్రాల యువత కూడా మనకు మద్దతిస్తున్నారన్నారు.యువత ఆదరణ చూస్తే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 8చోట్ల పోటీ చేసామన్నారు. ఖమ్మం, మధిర, కూకట్‌పల్లి, దుబ్బాక ఎక్కడికి వెళ్లినా యువత పెద్దఎత్తున తరలివచ్చారన్నారు.వైకాంగ్రెస్‌కు భావజాలం అంటూలేదు, ఎందుకోసం వారు పనిచేస్తున్నారో వారికే తెలి యదన్నానరు.అన్న ముఖ్యమంత్రి కావాలని, అందుకోసం పని చేస్తున్నామని చెబుతున్నామన్నారు.తాను ఏం చేసినా దేశ సమగ్రత గురించే ఆలోచిస్తానన్నారు. సమాజాన్ని ఎలా చూస్తున్నామనే దానిపై జనసేనలో స్పష్టమైన అవగాహన ఉందన్నారు.హైదరాబాద్‌లో యువత ఓటింగ్‌కు దూరంగా ఉండటం చాలా బాధ అన్పించిందన్నారు. తన సినిమాల ఆపేసినా, తాను బసచేసిన హోటల్‌కు వచ్చి బెదిరించి ఇబ్బంది పెట్టినా, మన పోరాటం మనమే చేసుకున్నామన్నారు.తమపై జరిగిన దాడులు, ఇతర అరాచకాల గురించి ఏనాడు జాతీయ స్థాయి నాయకుల వద్దకు వెళ్లి మీ సహాయం కావాలని చేయిచాచి అడగలేదన్నారు. ఎందుకంటే ఇది మన నేల, మన పోరాటం కుదిరితే మనం వారికి బలం అవ్వాలన్నారు.మనం బలం చూపించకపోతే గుర్తింపు ఇవ్వరు, పోరాటం చేసేయ వాళ్ళనే వారు గుర్తిస్తారు,.స్వార్థం వదిలేయాలని నాయకులను కోరుతున్నా, చేసే పని,పోరాటమే మనకు గుర్తింపు ఇస్తుందన్నారు.వైకాంగ్రెస్ పార్టీ నేతలు వేసే కులాల ఉచ్చులో చిక్కుకోవద్దని పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ సూచించారు. ఏపీ సుస్థిరత,సమైక్యత,అభివృద్ధికోసమే తెలుగుదేశంతో పొత్తు పెట్టుకున్నామన్నారు. ≫2

## రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిన
# భూమి రిజిస్ట్రేషన్లు

## సర్వర్ ఇబ్బందులే కారణం!

**విజయవాడ,డిసెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్లు నేడు నిలిచిపోయాయి,దాదాపు రాష్ట్రమంతటా భూలావాదేవిల నిమిత్తం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చిన వారు పెద్ద సంఖ్యలో ఇబ్బంది పడ్డారు.ఆధార్ కేవైసీ రిజిస్ట్రేషన్ సమయంలో సర్వర్ ఓపెన్ అవకపోవడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయినట్లు ఆయా రిజిస్ట్రేషన్ కార్యాలయాల అధికారులు చెబు తున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ఇదిగో ,అదిగో సర్వర్ ఓపెన్ అవుతుందంటూ భూ క్రయ, విక్రయదారులు గంటల తరబడి ఎదురు చేసారు.ఈ రోజు ఉదయం సర్వేర్లు ఓపెన్ అవుతున్న సమ యంలో సాంకేతికసమస్యంటూ ఒక్క సారిగా నిలిచిపోయాయి.ఆ తరువాత అదే సమస్య కొనసాగింది. ఎప్పుడో ఉదయమే రిజి స్ట్రేషన్ల కోసం రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చిన వారు చేసేది లేక ఊసు రోమంటూ తిరిగి వెళ్ళారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా సాంకేతిక సమస్య కారణంగా ఈ పరిస్దితి ఏర్ప డినట్లు సమాచారం. రాత్రికి సమస్య పరిష్కారమవుతుందనే ఆశాభావాన్ని అధికారులు వ్యక్తం చేసారు. ఏపీలో తరచు సర్వర్లు తెరుచుకోలేదనే కారణంతో రిజిస్ట్రేషన్లు తరచు నిలిచిపోతున్న పరిస్దితులు న్నాయి. అవి తెరుచుకునే సమయానికి సాయంత్రం దాటిపోవడంతో ఏపీలో రాత్రుళ్లు కుడా రిజిస్ట్రేషన్లు చేస్తున్న పరిస్దితులున్నాయి.

## ఐఆర్ఆర్ కేసు
# జనవరి 5కు వాయిదా

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఐఆర్ఆర్ కేసులో విపక్షనేత చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు శుక్రవారం విచారణ జరిపింది.అమరావతిలో ఐఆర్ రోడ్డు అనలైన్‌మెంటు వ్యవహారంలో అప్పటి పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ వ్యక్తిగత ప్రయోజనాల కోసం,తమ బంధువులకు,మిత్రులకు మేలు చేసుకున్నారన్న సీఐడీ ఆరోపణ. చంద్రబాబు విజయవాడ సమీపంలో ఉండవల్లి కరకట్టపై నివాసముండే ఇళ్లను ఆయన ద్వారా లబ్ధిపొందిన లింగమనే రమేష్ ఇచ్చారన్నది సీఐడి ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే చంద్రబాబు విషయంలో తొందరపాటు పడవద్దని ఆదేశించింది. మరో వైపు విజయవాడ ఏసీబి కోర్టులో సీఐడీ చంద్ర బాబుపై వేసిన పిటివారెంట్‌లపై ≫2

# తాడిపత్రిలో మళ్లీ వేడెక్కుతున్న రాజకీయం

## సవాళ్లు, ప్రతిసవాళ్లతో జెసి, పెద్దారెడ్డి వర్గాలు
## జెసి ఇల్లును ముట్టడిస్తామన్న పెద్దారెడ్డి వర్గీయులు
## చేతనైతే మా ఇంటి ముట్టడికి రావాలని జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రతి సవాల్



**అనంతపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఎమ్మెల్యే పెదారెడ్డి-మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి వర్గాల మధ్య మళ్లీ సవాళ్లు, ప్రతి సవాళ్లు మొదలయ్యాయి. రెండు వర్గాల సవాళ్లు, ప్రతి సవాళ్లతో తాడిపత్రిలో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న టెన్షన్ వాతావరణం మళ్లీ చోటు చేసుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. తాడిపత్రిలోని పుట్లూరు రోడ్డులో జగనన్న లేఔట్ల పథకం కింద గృహ నిర్మాణం పనులను శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు గృహ నిర్మాణ శాఖ అధికారులు పరిశీలించారు. జగనన్న లేఔట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశించారు. ఇదిలా ఉండగా టిడ్కో ఇళ్ల ముట్టడికి డిసెంబర్ 4న తరలి రండి అంటూ టిడిపి నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సోషియల్ మీడియాలో పోస్టర్ విడుదల చేసినట్లు తెలుస్తోంది. టీడీపీ వారు విడుదలచేసిన ఈ పోస్టర్‌పై వైసీపీ నాయకుడు కందిగోకుల మురళీ ప్రసాద్‌రెడ్డి స్పందిస్తూ తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంచి పనులు చేస్తుంటే జెసి ప్రభాకర్‌రెడ్డి అడ్డుకుంటున్నారని, ఇటీవల తాడిపత్రిలో సామాజిక సాధికర బస్సు యాత్ర విజయవంతం కావడంతో జెసి సోదరులకు నిద్ర పట్టడం లేదని ధ్వజమెత్తారు. డిసెంబర్ నెలాఖరులోపు టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించేందుకు ఎమ్మెల్యే నిర్మాణం పనులను వేగవంతం చేస్తుంటే ఆయనకు మంచి పేరు వస్తుందని టిడ్కో ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారని కందిగోకుల మురళీ వివరించారు. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి టిడ్కో ఇళ్ల ముట్టడి చేపడితే, తాము జెసి ప్రభాకర్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని సవాల్ చేశారు. దీనిపై మళ్లీ శుక్రవారం రాత్రి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ≫2



ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ శుక్రవారం దుబాయిలో ప్రధాని మోదీతో భేటీ దృశ్యం

# మిచౌంగ్ తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో వానలు!

## అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాల సిఎస్‌లకు కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ సూచన

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళా ఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం తుఫానుగా మారొచ్చని విజయవాడ(అమరావతి) వాతావరణ కేంద్రం అధికారులు స్పష్టం చేసారు. ఈ ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి. అల్పపీడనం అది శనివారానికి తీవ్రవాయుగుండంగా మారుతుందని తెలిపారు. ఈ విషయంలో ఒక స్పష్టత ఉందని వివరించారు. క్రమంగా తుఫానుగా మారుతుంది. రాగల నాలుగైదు రోజుల పాటు రాష్ట్రం సాధారణ వాన జల్లుల నుంచి భారీ వర్షాలు కురుస్తాయి. మంగు(ముసురు)'వాతావరణ ఏర్పడే అవకాశం ఉంది. పశ్చిమ- వాయవ్య దిశగా కదులుతూ ఆదివారానికి ఈ వాయుగుండం తుఫానుగా మారే అవకాశాలు అధికంగా ఉన్నాయని చెబుతున్నారు. మిచౌంగ్ తుఫానుకు అధికారు పేరునె పెట్టారు. మిచౌంగ్ తుఫాను సోమవారం సాయంత్రానికి చెన్నయి- మచిలీపట్టణం మధ్య తీరం తాటే అవకాశం ఉందంటున్నారు. తుఫాను ప్రభావంతో ఆదివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడా భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే సూచనలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

ఈ తుఫానుప్రభావంతో సముద్రంలో అల్లకల్లోల పరిస్థితులు. తీర ప్రాంతంలో ఈదురుగాలులు భారీ వేగంతో వీచేఅవకాశం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. ఇప్పటికే ప్రభావంతో కోస్తా, ఉత్తర కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో పాటు రాష్ట్రంలోని ఇతరప్రాంతాల్లోను వానలు కురుస్తాయి. ఈ పరిణామాల నడుమ మన రాష్ట్రంతో పాటుగా తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలపై తుఫాన్ ప్రభావం అధికంగా ఉండే అవకాశాలు ఉండటంతో ఆయా రాష్ట్రాల సీఎస్‌లకు కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కల్పితంగా ఎటువంటి ప్రాణ నష్టం జరుగకుండా ప్రత్యమ్నాయ, పునరావాస చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో మన రాష్ట్రం పక్షాన ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కె. రాజేంద్రనాథ్‌రెడ్డి, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి, సీసీఎల్‌ఏ జి.సాయిప్రసాద్, అదనపు డీజీ ఎస్.బాగ్చి. ఎస్ఇబీ డైరెక్టర్ రవి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 5కు వాయిదా

విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను జనరి 5వ తేదీకి వాయిదా వేసింది.

## దేశంలో కరోనా తాజా కేసులు-71

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 71 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,02,015కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,365మంది కోలుకోగా 352 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# విద్యలో వినూత్న సంస్కరణలు

ప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్ష జరుగుతుందన్నారు. ప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్ష జరిగిందన్నారు. జూనియర్ స్టాండర్డ్ స్థాయిలో లిజనింగ్, రీడింగ్, స్పీకింగ్ నైపుణ్యాల పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్షల కోసం విద్యార్థులను, టీచర్లను సన్నద్ధం చేసేలా ఇ- కంటెంట్ రూపొందించాలని సీఎం జగన్ ఆదేశించారు. విద్యార్థులకు ట్యాబులు పంపిణీ, వారు వినియోగిస్తున్న తీరుపై సీఎం జగన్ అధికారులు వివరించారు. ట్యాబులు ఎక్కడ మరమ్మత్తు వచ్చినా వెంటనే దానికి రిపేరు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఎస్ఓపీ తయారు చేసామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ట్యాబులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా, వెంటనే ఫిర్యాదు చేయడానికి వీలుగా ఒక ఫిర్యాదు నంబరును స్కూల్లో ఉంచాలన్నారు. ఏ సమస్య వచ్చినా, రెండు మూడు రోజుల్లో పరిష్కరించి తిరిగి విద్యార్థులకు అప్పగిస్తున్నామని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. సీఎం జగన్ ఆదేశాలు అనుసరించి టెన్త్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అధికారులు వెల్లడించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఎక్కడా ప్రశ్నపత్రాల లీకేజీలకు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. నో మొబైల్ జోన్స్‌గా పరీక్షా కేంద్రాలను మార్చామన్నారు. ఎవ్వరికీ కూడా మొబైల్ అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఈ చర్యలు కారణంగా టెన్త్ పరీక్షలు సమస్యలు లేకుండా జరుగుతున్నా యన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లోనూ ఇలాంటి చర్యలే తీసుకున్నామన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ కొన సాగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు సీబీఎస్ఈ అఫిలియేషన్ పూర్తి స్థాయిలోచేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 1000 ప్రభుత్వ పాఠశాలలు సీబీఎస్ఈఅఫిలియేట్ అయ్యాయన్నారు. మిగిలిన స్కూళ్లలో కూడా చేసేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు,నేడు కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రాధాన్యతాక్రమంలో పనులు చేసుకుంటూ ముందుకు వెళ్లామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. విద్యావ్యవస్థలో మనం తీసుకుని వస్తున్న మార్పులు మంచి ఫలితాలను తీసుకుని వస్తున్నాయని సీఎం జగన్ అన్నారు. పేద విద్యార్థులకు ఈ మార్పుల ద్వారా ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. ప్రతి విద్యార్థి ఇంగ్లీష్ మాధ్యమంలో చదువుకుంటున్నాడన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం లేదనే దిశలో విపక్షాలకు అనుకూల మాధ్యమాలు కట్టుకథలు అల్లుతున్నాయ న్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఎంతో మార్పు వస్తుందన్నారుగ్లోబల్‌గా ఎడ్యుకేషన్ మాప్‌లో ఏపీ ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించాలన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధి జరగాలని, అందుకు విధానంలో మార్పులు కావాలన్నారు. ఉన్నత విద్యలో విజ్ఞాన సృష్టి, సృజనాత్మకత అధికంగా ఉండాలని సీఎం సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు(విద్యాశాఖ) ఆలూరి సాంబశివారెడ్డి, ఏపీఈడబ్ల్యుఐడీసీ చైర్మన్ నాగార్జున యాదవ్, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్, ఆర్ బీకేశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, పాఠశాల విద్యాశాఖ(మౌలిక సదుపాయాలు) కమిషనర్ కాటమనేని భాస్కర్, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ కె. హేమచంద్రారెడ్డి, ఎస్ఎస్ఏ ఎస్పీడీ బి.శ్రీనివాసరావు, ఎపిఎస్ఎస్ఎల్ ఎండీ మధుసూదనరెడ్డి, గవర్నమెంట్ ఎగ్జామ్స్ డైరెక్టర్ డి.దేవానందరెడ్డి, నాడు,నేడు టెక్నికల్ డైరెక్టర్ మనోహారరెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కరవు నుంచి కాపాడండి

రోజుల కంటే ఎక్కువ ఉపాధి చర్యలు చేపట్టాలని, వేసవిలో రాబోయే నీటిఎద్దడిని కట్టడి చేసే చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి సిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు మస్తాన్ వలీ, సుంకర పద్మశ్రీ, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి గురునాథం, సిటి కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.



తిరుమల శ్రీవారి ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు

## త్వరలో కార్యాచరణ

అన్నారు. భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండాలనేది నా ఆకాంక్ష అన్నారు. కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పాదాలచెంత పుట్టి, అంచెలంచెలుగా ఎదిగి ప్రజాసేవకు అంకితమయ్యానన్నారు. త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తానని చంద్రబాబు వెల్లడించారు. ప్రజలకు సేవచేసే శక్తి,సామర్థ్యాలు ఇవ్వాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నాన్నారు. ధర్మాన్ని కాపాడాలని ప్రార్థించానన్నారు.

**మా ఇంటిదైవం వేంకటేశ్వరస్వామి:** వేంకటేశ్వరస్వామి మా ఇంటిదైవమని, ధర్మం ప్రకారం ఆయన చెంత పెరిగానని, ఏ పనైనా ఆయన్ను తలుచుకునే ప్రారంభిస్తానన్నారు. 2003లో శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సమయంలో అలిపిరిలో తనపై దాడి జరిగినప్పుడు 24క్లెమోర్‌మైన్స్ నుండి తనను రక్షించి ప్రాణభిక్షపెట్టాడని గుర్తుచేశారు. మొన్ననాకు కష్టం వచ్చినప్పుడు కూడా వేంకటేశ్వరస్వామికి మొక్కుకున్నానని, మొదటగా ఆయన దర్శనం చేసుకున్న తరువాతే మిగతా కార్యక్రమాలు చేపట్టాలని అనుకున్నాన్నారు. నా కష్టసమయంలో తెలుగురాష్ట్రాల ప్రజలతో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలలోని తెలుగుప్రజలు మద్దతుగా నిలిచారన్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. మనందరిదే పనులకు దైవసంకల్పం, సహకారం ఉండాలని, అప్పుడే అవి విజయవంతం అవుతాయని బాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

**సాంప్రదాయాలు పాటిస్తూ:** అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఆయన సాంప్రదాయాలు పాటిస్తూ ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. అదే తరహాలో శుక్రవారం ఉదయం సతీమణి నారాభువనేశ్వరి, మాజీమంత్రులు గంటా శ్రీనివాసరావు, ఎన్.అమరనాథరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నరసింహయాదవ్, గాలి భానుప్రకాశ్, బొజ్జల సుధీర్‌రెడ్డి, తిరుపతి, చిత్తూరు జిల్లాకు చెందిన రాష్ట్రపార్టీ నాయకులతో కలసి చంద్రబాబు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ మార్గంలో ఆలయం మహాద్వారం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయం లోపల తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన చంద్రబాబు దంపతులు ఆనందనియంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జనసేనకు పటిష్టమైన యువసేన

పొత్తు గురించి వ్యతిరేకంగా మాట్లాడే వారు వైకాంగ్రెస్ కోవర్టులేనన్నారు. తాను మొదటి నుంచి పదవులు కోరుకోలేదన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న ప్రజలకు సేవ చేయాలనుకున్నా అన్నారుస్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ కలిసి పనిచేసాయన్నారు. వైకాంగ్రెస్‌ను తట్టుకునేందుకు టీడీపీ జనసేన కలిసి పనిచేస్తున్నాయన్నారు. వీళ్ళు మన జనబలం చూసి జడుసుకుంటు న్నారన్నారు. అందుకే అక్రమమార్గాల్లో మన కార్యకర్తలను బెదిరించాలని చూస్తున్నారన్నారు. మెగాస్టార్, సూపర్‌స్టార్‌ను కుడా వీళ్ళు బెదిరిస్తారన్నారు, అవమానం జరిగినా, దెబ్బపడినా ఎప్పటికి మరిచిపోను అన్నారు. ఒక కులం మీద రాజకీయాలు నడపలేం అన్నారు. అది సాధ్యం కాదన్నారు. ఓడిపోయినప్పుడు మనకు అండగా ఎవ్వరుంటారో అన్నదే ముఖ్యం అన్నారు. పార్టీ నుంచి వెళ్ళిపోతామని అనేక మంది బెదిరించారు. ఇష్టం లేకుంటే వెళ్ళి పోవాలన్నారు. ఆ నాయకులకు చెప్పా, మాకు ప్రజలు ముఖ్యం నాయకులు కాదని స్పష్టం చేసానన్నారు. మనం టీడీపీతో కలిసి నడుస్తున్నామన్నారు. వెనుక నడవడం లేదన్నారు. షణ్ముక వ్యూహంతో చెప్పినవన్ని అమలు చేస్తామన్నారు. జగన్ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడాలని ప్రయత్నించిన, దొంగ ఓట్లు చేర్పించినా ప్రజాబలం తలదించుకోక తప్పదన్నారు. పార్టీ నాయకులు నాగేంద్రబాబు కొణిదేల ,మనోహర్ నాదెండ్ల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తాడిపత్రిలో మళ్లీ వేడెక్కుతున్న రాజకీయం

వైసీపీ వారికి సవాల్ విసరడం చర్చనీయాంశంగా మారింది. వైసీపీ వారికి దమ్ముంటే మా ఇంటి ముట్టడికి రావాలంటూ కందిగోకుల మురళీ ప్రకటనపై మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సవాల్ విసిరారు. టిడ్కో ఇళ్ల లబ్దిదారులతో కలిసి తన ఇంటిని ముట్టడిస్తామని వైఎస్ఆర్‌సిపి నాయకులు చెబుతున్నారని తన ఇంటి వద్దకు వస్తే లబ్దిదారులకు ఇవ్వాల్సిన మొత్తాలను చెల్లించాల్సి ఉంటుందన్నారు. టిడ్కో ఇళ్లకు డబ్బులు కట్టిన వారికి ఎర్రగుంటపల్లి స్థలాలు ఇస్తామని అధికారులు చెబుతున్నారని, ఇక్కడ బబ్బులు కట్టిన వారికి అక్కడ ఎలా ఇస్తారో చెప్పా లని ఆయన సవాల్ విసిరారు. టిడ్కో ఇళ్ల లబ్దిదారుల సొమ్మును ప్రభుత్వం వాడుకుందని నోటీసులు ఇవ్వకుండా 670 లబ్దిదారుల ప్లాట్లను రద్దు చేశారని జెసి ప్రభాకర్‌రెడ్డి వివరించారు.

# మిజోరంలో ఓట్ల లెక్కింపు 4న

**ఐజ్వాల్,డిసెంబరు 1:** ఈశాన్యరాష్ట్రం మిజోరమ్‌లో ఓట్లలెక్కింపు తేదీని ఎన్నికల సంఘం మార్చింది. మొత్తం ఐదు అసెంబ్లీలకు జరిగిన పోలింగ్ తర్వాత ఓట్లలెక్కింపు మూడో తేదీ జరుగుతుందని ముందుగానే ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం మిజోరమ్ రాష్ట్రంలో మాత్రం నాలుగో తేదీనే ఓట్లలెక్కింపు జరుగుతుందని ప్రకటించింది.

మిజోరమ్ ఎన్‌జిఓ కోఆర్డినేషన్ కమిటీ నిరసనన ప్రదర్శనలు అధికంగా ఉన్నం దున శాంతిభద్రతలను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని, అందువల్లనే ఓట్లలెక్కింపును ఒకరోజు వాయిదా వేయకతప్పలేదని వెల్లడించింది. ఓట్లలెక్కింపు ఆదివారం రోజు వచ్చిందని, ఆరోజు క్రైస్తవులకు పర్వదినం అని ఓట్ల లెక్కింపును మార్చాలని ఎన్‌జిఓసిసిడిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించి వివిధ గ్రూపుల నుంచి అనేక విజ్ఞప్తులు, ఫిర్యాదులు వచ్చాయని, తేదీని మార్చాలని ఒక్కటే డిమాండ్‌గా వచ్చి నందున నాలుగోతేదీ ఎన్నికల ఓట్లలెక్కింపు నిర్వ హించేందుకు నిర్ణయించామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

# తెలంగాణలో రీపోలింగ్ లేదు

## 49 కేంద్రాల్లో కౌంటింగ్

## ఈసారి 13వేల కేసులు నమోదు

## తొలుత పోస్టల్ బ్యాలట్‌ల లెక్కింపు

## మీడియాతో సిఇఒ వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్1:** తెలంగాణలో 2018 ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ దాదాపు 3శాతం తగ్గిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) వికాస్‌రాజ్ తెలిపారు. ఈ ఎన్నికల్లో ఇప్పటి వరకు అందిన వివరాల ప్రకారం 71.34శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయిందని, థర్డ్ జెండర్ వాళ్లు కూడా ఎక్కువ సంఖ్యలో ఓటు వేశారని వివరించారు. శుక్రవారం ఆయన బిఆర్‌కెఆర్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయిందని, పరిశీలకుల సమక్షంలో పోలైన ఓట్ల వివరాల పరిశీలన కొనసాగుతోంది, ఇది పూర్తవగానే పోలింగ్ శాతం పూర్తి స్పష్టత వస్తుందని తెలిపారు.79 నియోజకవర్గాలలో 75శాతానికి పైగా పోలింగ్ జరిగిందని, డిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపు కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని, మొత్తం 49 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. రాష్ట్రంలో రీపోలింగ్‌కు అవకాశం లేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇప్పటి వరకు అందిన వివరాల మేరకు రాష్ట్రంలో అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 90.03 శాతం, అత్యల్పంగా 46.56శాతం పోలింగ్ నమోదైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16,005 మంది వృద్ధులు, 9,459 మంది దివ్యాంగులు హోం ఓటింగ్ ఉపయోగించుకున్నారని తెలిపారు. 1,80,000 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని, థర్డ్ జెండర్ కూడా ఎక్కువ సంఖ్యలో ఓటు వేశారు. 27,094 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, 7591 కేంద్రాల వెలుపల సీసీటీవీ సదుపాయం కల్పించామన్నారు. లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని, 40 కంపెనీల బలగాలతో భద్రత కల్పిస్తున్నామని, స్ట్రాంగ్ రూంల వద్ద సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. లెక్కింపు కేంద్రాల్లో 1766 లెక్కింపు టేబుళ్లు, 131 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఉంటాయని తెలిపారు. ఆరు నియోజకవర్గాలలో 500కి పైగా పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ 28 టేబుళ్లు ఉంటాయని తెలిపారు. కౌంటింగ్ రోజు ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమవుతుందని, 8-30 గంటల నుంచి ఈవీఎంల లెక్కింపు మొదలవుతుందని స్పష్టం చేశారు. మొదటి ఆధిక్యం 10.30 ప్రాంతంలో తెలిసే అవకాశం ఉందని తెలిపారు. చిన్న నియోజకవర్గాల్లో ఉదయం 10.30కు తొలిరౌండ్ ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ప్రతి టేబుల్‌పై మైక్రో అబ్జర్వర్, ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఇద్దరు అసిస్టెంటు ఉంటారు. ప్రలోభాలు, ఉల్లంఘనలకు సంబంధించి గతం కంటే ఈసారి ఎక్కువ కేసులు నమోదయ్యాయి. 2018లో 2,400 కేసులు ఉంటే, ఇప్పుడు 13,000 కేసులు నమోదయ్యాయి. కొందరు మంత్రులపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారని ఆయన వివరించారు.

## వారం - వర్జ్యం

తేది : 02-12-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, కార్తీకమాసం, దక్షిణాయనం, శరదృతువు, బహుళపక్షం
పంచమి సా.5.14,
పుష్యమి సా.6.54, వర్జ్యం లేదు,
దు.ఉ.6.21-7.05
శుభసమయం లేదు, అనురాధ కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఉన్నతాధికారులతో సంబంధాలను బలపరచుకుంటారు. ఆర్థికంగా అదనపు భారం ఉండవచ్చు.

**వృషభం:** కుటుంబ పురోభివృద్ధికి విశేషంగా కృషి చేస్తారు. ఋణాలు సద్వినియోగం అవుతాయి.

**మిథునం:** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలు మీకు అనుకూలంగానే ఉంటాయి. వాహన యోగం.

**కర్కాటకం:** జీవితభాగస్వామికి విలువైన బహుమతులు కానుకగా ఇస్తారు. ఋణాలు చేస్తారు.

**సింహం:** పొదుపు పై దృష్టి సారించి మంచి ఫలితాలు సాధిస్తారు. వాహన సౌఖ్యం.

**కన్య:** విద్యా విషయాలకు సంబంధించిన కృషి ఫలిస్తుంది. సంతాన పురోగతి బాగుంటుంది.

**తుల:** మీపై వైరివర్గం చేసే ప్రచారాలు మీ మీద ఏమాత్రం ప్రభావం చూపవు. ధనలాభం.

**వృశ్చికం:** వృత్తి, ఉద్యోగాల పరంగా అదనంగా బాధ్యతలు నిర్వహించవలసి వస్తుంది.

**ధనుస్సు:** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. దూరప్రాంత వ్యవహారాలు అనుకూలం.

**మకరం:** వ్యాపారంలో రొటేషన్ బాగుంటుంది. ప్రతి రోజూ హనుమాన్ చాలీసా పఠించండి.

**కుంభం:** నామినేటెడ్ పదవులు లభించే సూచనలు ఉన్నాయి. శాశ్వత విరోధం కొందరితో తప్పదు.

**మీనం:** ఆత్మీయ వర్గం, మీరు ఆశ పెట్టుకున్న వాళ్ళు మీ ఊహలను తలక్రిందులు చేస్తారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:01/12/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 368859
2nd Prize Rs.7000/- 36710
3rd Prize Rs.3500/-
03464 06165 07228 08357 09045
35076 52733 57565 63038 96123
4th Prize Rs.200/-
1057 1253 3583 3688 4189 5393 5941
6193 6273 8694
5th Prize Rs.100/-
1063 3752 4637 5253 5460 5512 5716
7017 8134 9218
6th Prize Rs.50/-
0032 1455 2515 3990 6013 7714 9250
0162 1517 2654 4162 6022 7771 9254
0166 1599 2727 4380 6156 7927 9276
0187 1683 2809 4593 6280 7965 9359
0222 1712 2856 4738 6345 8015 9372
0469 1754 3015 5125 6599 8239 9457
0528 1783 3028 5394 6667 8334 9546
0850 1804 3061 5560 6934 8504 9847
1005 1814 3108 5606 6946 8508 9896
1033 1986 3329 5693 7066 8522 9998
1047 2221 3373 5737 7122 8549
1145 2255 3406 5818 7263 8700
1335 2308 3534 5823 7321 8759
1416 2432 3953 5850 7591 8942
1454 2460 3956 5976 7606 9184

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 415193
2nd Prize Rs.7000/- 21430
3rd Prize Rs.3500/-
00193 05072 16977 19376 40478
55279 63295 84676 94526 98230
4th Prize Rs.200/-
0789 1169 2654 3048 4624 5038 5712
6744 7635 9998
5th Prize Rs.100/-
0958 2927 4058 4255 4286 4496 5978
6762 6934 8409
6th Prize Rs.50/-
0259 1987 3072 4459 5865 7592 8805
0282 2002 3368 4633 5925 7639 8814
0549 2108 3379 4649 6046 7658 8869
0592 2165 3457 4756 6081 7662 8894
0722 2252 3462 4826 6119 7665 9083
0795 2277 3510 4847 6270 8000 9242
0834 2293 3788 5223 6838 8169 9384
0961 2297 3930 5291 6873 8194 9583
0972 2406 3966 5384 6932 8338 9654
1009 2526 4046 5388 6945 8349 9842
1062 2567 4158 5393 6978 8364
1382 2793 4167 5467 7053 8498
1450 2797 4196 5689 7140 8570
1568 2851 4328 5702 7158 8778
1837 3014 4429 5818 7206 8804

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:01/12/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 682964
2nd Prize Rs.7000/- 91051
3rd Prize Rs.3500/-
00625 19029 46925 47877 53064
60501 65951 73854 84229 93284
4th Prize Rs.200/-
0929 1254 2163 3039 3714 4488 6736
7111 7233 9443
5th Prize Rs.100/-
0035 2818 5012 6778 7248 7418 8246
8386 8460 9517
6th Prize Rs.50/-
0168 2255 3423 4155 5676 7047 8335
0386 2329 3555 4408 5722 7070 8438
0947 2339 3641 4728 5780 7451 8511
0957 2489 3666 4763 5820 7464 8769
0971 2538 3667 4809 5953 7733 8890
1354 2597 3676 4892 6008 7781 9008
1379 2713 3814 5033 6017 7783 9138
1596 2962 3828 5103 6278 7835 9338
1709 2976 3831 5195 6545 7858 9626
1745 3098 3845 5334 6611 7875 9793
1774 3112 3862 5347 6617 7925
1929 3116 3867 5405 6650 8123
2039 3210 3934 5497 6675 8133
2207 3313 4085 5547 6847 8145
2237 3330 4107 5589 7007 8225

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 574351
2nd Prize Rs.7000/- 53560
3rd Prize Rs.3500/-
24588 34829 56489 56499 66522
66940 69555 70709 83623 96550
4th Prize Rs.200/-
0160 2366 2443 2909 5804 6683 6841
7740 7932 8905
5th Prize Rs.100/-
0093 1039 2811 3891 4494 5822 6845
6962 8995 9559
6th Prize Rs.50/-
0106 0801 2521 4273 6559 7738 9363
0185 0808 2941 4704 6574 7775 9415
0203 1283 3059 5063 6603 8160 9494
0260 1290 3248 5173 6718 8166 9560
0293 1397 3301 5184 6792 8185 9742
0346 1458 3354 5211 6799 8379 9776
0363 1459 3418 5240 6910 8413 9786
0418 1670 3427 5242 7093 8516 9891
0428 1735 3440 5372 7199 8662 9991
0449 1918 3541 5522 7244 8684 9998
0616 1927 3565 5606 7273 8688
0661 2051 3854 5619 7431 8779
0685 2138 3914 5826 7524 8933
0698 2452 4034 6170 7544 9270
0774 2512 4036 6283 7547 9349

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:01/12/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 316435
2nd Prize Rs.7000/- 70027
3rd Prize Rs.3500/-
19601 24230 31871 32835 34514
44601 51857 53242 58802 92662
4th Prize Rs.200/-
0332 0950 2060 2972 3443 5901 6171
6324 7369 8935
5th Prize Rs.100/-
0396 1701 1950 2155 2345 3587 5484
6097 8237 9722
6th Prize Rs.50/-
0057 1576 2725 4035 5601 7301 9375
0310 1581 2814 4093 5623 7426 9488
0347 1705 2938 4137 5777 7545 9571
0359 1830 2974 4152 5903 7731 9580
0478 1892 3060 4247 6414 8124 9674
0579 2041 3142 4355 6501 8598 9678
0685 2192 3237 4389 6579 8648 9681
0697 2208 3293 4475 6600 8679 9887
0734 2212 3322 4476 6897 8725 9902
0869 2237 3400 4651 6957 8858 9938
0908 2273 3577 4819 6985 8991
1077 2413 3620 4932 7182 9046
1244 2487 3657 5275 7202 9053
1286 2643 3663 5324 7234 9282
1306 2701 4024 5419 7281 9302

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 952673
2nd Prize Rs.7000/- 87111
3rd Prize Rs.3500/-
18942 27063 40019 41995 43947
46390 55025 61232 62232 95804
4th Prize Rs.200/-
0323 1369 1505 1647 1851 4530 5255
6245 8349 9657
5th Prize Rs.100/-
0187 1445 1565 2076 5339 6858 7262
7452 8982 9767
6th Prize Rs.50/-
0225 1550 3007 4392 5606 7335 9052
0245 1592 3119 4413 5838 7421 9069
0314 1604 3285 4444 5861 7591 9139
0340 1681 3291 4646 5952 7754 9215
0444 1886 3318 4704 6345 7903 9328
0463 1917 3372 4778 6381 7920 9535
0481 1958 3378 4919 6505 8054 9777
0639 2070 3579 4983 6541 8067 9780
0783 2267 3609 5050 6549 8178 9840
1165 2315 3759 5226 6680 8193 9904
1310 2591 3774 5264 6975 8405
1374 2628 3806 5300 7097 8445
1386 2847 3948 5375 7099 8575
1404 2856 4329 5393 7160 8888
1531 2903 4356 5527 7254 9012

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:01/12/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 771882
2nd Prize Rs.7000/- 18625
3rd Prize Rs.3500/-
06534 20033 33385 72209 72987
83543 90746 94275 94524 99893
4th Prize Rs.200/-
0245 3565 4183 4350 6828 7003 9074
9146 9589 9805
5th Prize Rs.100/-
0373 0902 1144 1264 1611 1847 3025
8291 8304 9104
6th Prize Rs.50/-
0047 1511 2484 4473 5679 7747 8883
0077 1630 2556 4554 5700 7754 8922
0276 1638 2734 4680 5730 8186 8948
0363 1650 2735 4792 5882 8242 9056
0452 1869 2764 4807 6026 8362 9068
0485 1879 2986 4821 6443 8364 9115
0643 1905 2993 4887 6549 8537 9183
0656 1943 3261 4976 6584 8562 9255
0757 1951 3331 5142 6773 8586 9710
0851 2281 3507 5152 6928 8609 9945
0876 2297 3561 5187 7116 8631
1166 2374 3648 5306 7239 8745
1174 2404 4252 5382 7477 8765
1440 2406 4351 5606 7546 8784
1485 2468 4375 5622 7580 8835

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 863475
2nd Prize Rs.7000/- 62410
3rd Prize Rs.3500/-
13583 28456 41859 53072 53801
58463 63207 84939 92873 99640
4th Prize Rs.200/-
0022 0201 0480 1326 2295 3408 5357
7425 7460 8114
5th Prize Rs.100/-
3397 4216 4416 4879 6842 7349 7484
8099 8403 8758
6th Prize Rs.50/-
0020 2004 3090 4103 5428 7663 9206
0241 2017 3108 4143 5537 7856 9222
0255 2072 3140 4461 5581 7865 9253
0497 2137 3144 4580 5805 7967 9384
0531 2180 3405 4680 6121 8075 9423
0548 2322 3424 4747 6181 8266 9511
0672 2400 3447 4762 6295 8282 9571
0732 2589 3467 4769 6472 8395 9579
0889 2918 3476 4831 6523 8520 9677
0971 2949 3477 4860 6526 8590 9739
1136 2950 3485 5040 6614 8657
1672 2951 3497 5086 6782 8803
1687 2991 3523 5090 7358 9019
1754 3003 3920 5381 7404 9033
1811 3009 4089 5385 7473 9175

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:01/12/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 724210
2nd Prize Rs.7000/- 38871
3rd Prize Rs.3500/-
23483 25598 34677 44034 63227
74004 74969 75439 92273 95259
4th Prize Rs.200/-
1015 1959 2192 2386 2516 4179 6014
8222 8766 9056
5th Prize Rs.100/-
1551 2950 4050 4415 4749 6032 6440
6632 7500 7669
6th Prize Rs.50/-
0002 2180 3400 4704 5956 7348 8892
0101 2223 3422 4719 5990 7404 8899
0563 2257 3429 4759 6009 7432 8919
0688 2309 3562 4767 6042 7468 8961
0738 2670 3575 4774 6070 7480 9009
1033 2770 3622 4920 6218 7769 9143
1079 2777 3695 5048 6290 8027 9257
1334 3027 3846 5249 6303 8071 9743
1370 3064 3918 5273 6382 8228 9845
1378 3083 4120 5310 6657 8329 9859
1647 3174 4187 5316 6882 8389
1730 3184 4207 5367 6977 8432
1764 3225 4213 5497 6994 8454
1859 3263 4540 5581 7034 8465
1918 3304 4661 5872 7224 8672

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 132727
2nd Prize Rs.7000/- 53780
3rd Prize Rs.3500/-
01569 12365 16860 49074 63128
75354 84589 84932 85696 88852
4th Prize Rs.200/-
0543 0976 0985 1757 1940 2515 7116
7920 8904 9171
5th Prize Rs.100/-
0195 1066 1346 1875 2144 2187 2251
2585 3426 5269
6th Prize Rs.50/-
0063 1367 2773 4950 5842 6782 8700
0333 1439 3097 4970 5974 7117 8777
0397 1494 3148 5169 6025 7287 8813
0570 1552 3197 5196 6089 7606 8834
0600 1905 3269 5207 6263 7610 8907
0883 2216 3559 5236 6310 7628 9033
1005 2247 3631 5345 6396 7632 9104
1089 2287 3655 5381 6490 7646 9557
1099 2380 3779 5411 6532 7699 9635
1188 2517 3782 5416 6598 7749 9878
1254 2608 3787 5610 6629 7801
1279 2656 4163 5614 6683 7951
1290 2658 4279 5789 6694 7953
1295 2676 4466 5815 6721 8042
1356 2741 4654 5820 6748 8560

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:01/12/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 929746
2nd Prize Rs.7000/- 86243
3rd Prize Rs.3500/-
18701 29420 31330 42430 53505
64303 75204 75613 86925 97262
4th Prize Rs.200/-
0768 2087 2395 3588 3698 4916 6021
6823 7273 8714
5th Prize Rs.100/-
0881 0886 2056 5804 6140 6211 6795
6854 7945 8357
6th Prize Rs.50/-
0188 2202 3609 5316 6614 7899 8864
0249 2307 3644 5511 6627 7953 8871
0369 2428 3706 5572 6654 8010 8905
0453 2548 3793 5616 6679 8062 8919
0493 2635 3969 5628 7008 8089 9002
0778 2725 4369 5636 7263 8166 9238
0829 2821 4487 5700 7270 8201 9250
0970 2887 4505 5857 7321 8354 9340
0975 2976 4540 5905 7391 8401 9811
1018 3016 4592 6132 7394 8404 9816
1434 3052 4623 6330 7499 8459
1505 3257 4673 6391 7522 8506
1848 3284 4855 6419 7738 8570
1927 3389 5073 6463 7763 8736
1933 3433 5177 6543 7855 8859

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 241848
2nd Prize Rs.7000/- 63745
3rd Prize Rs.3500/-
17480 28501 39549 41217 52456
63544 74264 85792 96359 96894
4th Prize Rs.200/-
0210 0501 1714 2634 3843 4346 4696
5884 6949 7115
5th Prize Rs.100/-
1188 1702 3812 4030 5784 6635 8119
8127 8794 9347
6th Prize Rs.50/-
0032 1861 2957 4040 5319 6614 8458
0051 1950 2967 4053 5349 6697 8520
0096 1960 2979 4267 5361 6836 8541
0540 1982 2983 4271 5427 6901 8587
0587 2062 3006 4287 5434 6952 8686
0783 2227 3070 4359 5644 7127 9058
0916 2235 3384 4550 5698 7133 9310
0917 2263 3553 4564 5922 7139 9430
0939 2367 3639 4723 5982 7378 9670
1043 2416 3724 4871 5999 7626 9675
1503 2504 3729 5049 6003 7659
1517 2574 3737 5109 6135 7684
1649 2578 3844 5153 6256 7842
1689 2892 3924 5244 6362 7885
1774 2928 3991 5309 6466 7988

# భావోద్వేగాలు రెచ్చగొడితే భవిష్యత్ పరిణామాలకు జగన్‌దే బాధ్యత



**సాగునీటి నిర్వహణలో వైఎస్సార్సీ ప్రభుత్వం పూర్తిగా విఫలం**

**చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఇరిగేషన్ మంత్రి యత్నం**

**సాగునీటి కేటాయింపులు, ఖర్చు, పూర్తయిన ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

**మీడియా సమావేశంలో మాజీమంత్రి దేవినేని**

**అమరావతి, డిసెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** సాగునీటి నిర్వహణలో పూర్తిగా విఫలమైన జగన్‌రెడ్డి తన అసమర్థత, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవటానికి కొత్తనాటకాలు మొదలుపెట్టి, చంద్రబాబుపై దుష్ప్రచారం చేస్తున్నారని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు.. శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా జలాలతో ఏ జిల్లాలో ఎంత ఆయకట్టు సాగులోకి వస్తుందో కూడ తెలియని, కెఆర్ఎంబి కార్యాలయాన్ని సముద్రం పక్కన విశాఖలో పెడతానన్న తెలివితక్కువ సిఎం పాలనలో తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం రాష్ట్ర రైతాంగానికి ఏకోశానా లేదని దేవినేని అన్నారు.. ఒక నేరస్తుడు సిఎం అయితే పోలీసు యంత్రాంగం ముద్దాయిగా మారుతుందనటానికి నాగార్జునసాగర్ వివాదమే నిదర్శనమని అన్నారు.చేసిన తప్పుని కప్పిపుచ్చుకుంటూ స్వామి మాలలో ఉన్నామనే ఇంగితం మరిచి మంత్రి రాంబాబు అబద్ధాలు చెబుతూ, మీసాలు తిప్పుతున్నారన్నారు.. చంద్రబాబు తన హయాంలో కేఆర్ఎంబితో ఎలాంటి వివాదాలు లేకుండా రాష్ట్రానికి రావాల్సిన నీటిని సాధించారనే వాస్తవాన్ని తెలుసుకోవాలన్నారు. టిడిపి హయాంలో ఏ సంవత్సరం ఏ ప్రాజెక్టు నుంచి ఎంతెంత నీరు ఇచ్చామనే వివరాలను తాము ఆధారాలతో ప్రజల ముందు ఉంచుతామన్నారు. జగన్‌రెడ్డికి, మంత్రి అంబటికి దమ్ము ధైర్యం ఉంటే సాగునీటి కేటాయింపులు, ఇరిగేషన్ రంగానికి నాలుగున్నరేళ్లలోచేసిన బడ్జెట్ కేటాయింపులు, పెట్టిన ఖర్చు, పూర్తయిన ప్రాజెక్టులకు సంబంధించిన పూర్తి సమాచారంతో శ్వేతపత్రం విడుదల చేయగలరా? అని ప్రశ్నించారు.. కృష్ణాజలాలపై రాష్ట్ర హక్కులను కాపాడటానికి బ్రిజేష్‌కుమార్ ట్రిబునల్ ముందు వాదనలు విన్పించలేని ఈ చేతగాని సిఎం ఎక్కడుంటే ఏంటి? అని అన్నారు. భావోద్వేగాలు రెచ్చగొట్టిపబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తే. జరగబోయే పరిణామాలకు జగన్‌రెడ్డి బాధ్యులవుతారని అన్నారు. స్వప్రయోజనాల కోసం ఏకంగా రాష్ట్ర రైతాంగానే బలిపెట్టారు: జగన్‌రెడ్డి తెలివితక్కువతనం అసమర్థత ఇప్పటిఏ ఎపి రైతులకు పూర్తిగా అర్థమైందన్నారు. ఇలాంటి వ్యక్తిని ఉన్నపళంగా ఒక్కసారిగా , పక్క రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో రాష్ట్ర రైతులు నీటి అవసరాలు గుర్తుకురావటం విచిత్రంగా ఉందన్నారు. పక్క రాష్ట్ర సిఎం 2019 ఎన్నికల సమయంలో తనకు అందించిన సహాయ సహకారానికి ప్రతిఫలంగా ఏకంగా రాష్ట్ర జీవనాడి అయిన పోలవరాన్నే గోదాట్లో ముంచేసిన ఘనుడు జగన్ స్వయంగా పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రే ... జగన్‌రెడ్డి జగన్నాటకాన్ని తెలంగాణ అసెంబ్లీలో బయటపెడితే ఈ సిఎం, మంత్రి అంబటి పట్టనట్టు కూర్చున్నారన్నారు.. 54 నెలలుగా చోద్యంచూసి, రాష్ట్రానికి రావాల్సిన కృష్ణాజలాలను పొరుగువారికి ధారాదత్తం చేసి స్వప్రయోజనాల కోసం ఏకంగా రాష్ట్ర రైతాంగాన్ని బలిపెట్టారని దేవినేని ధ్వజమెత్తారు.. సిఎం జగన్ అసమర్థత వల్లే కేంద్రం ఇరు రాష్ట్రాలకు గతంలో కేటాయించిన కృష్ణాజలాల కేటాయింపుపై పున: సమీక్షకు ఆదేశించిందన్నారు. తమ నాయకుడు చంద్రబాబు ఐదేళ్లలో సాగునీటి రంగానికి రూ.68,293 కోట్లు ఖర్చుపెట్టారని, 23 ప్రాజెక్టులను పూర్తిచేసి 32 లక్షల ఎకరాలు స్థిరీకరించి, 7లక్షల ఎకరాలకు టిడిపి ప్రభుత్వంలోనీళ్లందించామని అన్నారు. నాలుగున్నరేళ్లలోజగన్‌రెడ్డి ఏం చేశారోచెప్పాలన్నారు.

# 17నుండి తిరుమల ఆలయంలో తిరుప్పావై

## - 23నుండి వైకుంఠద్వార దర్శనానికి విస్తృత ఏర్పాట్లు

## -12 నుండి అధ్యయనోత్సవాలు



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర ధనుర్మాసంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజామున మేల్కొలిపే సుప్రభాతం స్థానంలో తిరుప్పావై ప్రవచనాలు పఠిస్తారు. డిసెంబర్ 17వతేదీ నుండి 2024 జనవరి 14వతేదీ వరకు ఉదయం సుప్రభాతసేవ స్థానంలో తిరుప్పావై నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నెలరోజులు తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి,భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు. 23వతేదీ నుండి మొదలయ్యే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి తెలిపారు. జనవరి 1వతేదీ వరకు పదిరోజులు పాటు ఆలయంలోపల వైకుంఠ ద్వారాలు తెరచి టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను అనుమతిస్తామన్నారు. ఇప్పటికే ఈ దర్శనాలకు సంబంధించి 2.25లక్షల ప్రత్యేక ప్రవేశ దర్శనాలటిక్కెట్లు, రోజుకు 2వేల టిక్కెట్లు శ్రీవాణి కోటాను విడుదల చేయడంతో భక్తులు అందుకున్నారన్నారు. ఈనెల 12వతేదీ నుండి ఆలయంలో అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం పరిపాటి. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమానికి ముందు టిటిడి జెఇఒ సదాభార్గవి, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితర అధికారులతో కలసి భక్తుల నుద్దేశించి ఇఒ మాట్లాడారు. 23వతేదీ నుండి జనవరి 1వతేదీ వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులు క్యూలైన్లలో చలికి ఇబ్బందులు పడుతూ ,ఎక్కువ సమయం వేచివుండటాన్ని నివారించేందుకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నామన్నారు. 22వతేదీ నుండి ఈ టోకెన్లు తిరుపతి,తిరుమలలో 94కౌంటర్ల ద్వారా 4.23లక్షల టోకెన్లు ఆఫ్‌లైన్‌లో ఇవ్వనున్నామన్నారు. దర్శన టిక్కెట్లు లేని భక్తులు తిరుమల రావచ్చుని, దర్శనానికి అనుమతించలేమని తెలిపారు. డిసెంబర్ 22వతేదీ నుండి 24వరకు, తిరిగి డిసెంబర్ 31వతేదీ నుండి జనవరి 1వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం సేవలను రద్దుచేశామన్నారు. 25వతేదీ నుండి 30వరకు ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు. అలాగే ఈనెల 23వతేదీ నుండి 1వరకు సహస్రదీపాలంకార సేవను ఏకాంతంగా నిర్వహిస్తా మన్నారు.

23వతేదీ వైకుంఠ ఏకాదశిన మలయప్పస్వామి స్వర్ణరథంపై విహరిస్తారు. 24వతేదీ ద్వాదశిన చక్రస్నానం ఉంటుంది. నవంబర్‌నెలలో 19.73లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా కానుకల రూపంలో హుండీకి సమర్పించిన మొక్కుబడుల ద్వారా 108.46కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. 97.47లక్షల లడ్డూలు విక్రయాలు జరిగాయి.

# ఎపిలో ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పెంపు

**విజయవాడ,డిసెంబర్1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు శుభవార్త తెలిపింది.గత నెలలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు గడువును పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఉత్తర్వులు ద్వారా ఈ నెల 5వ తేది వరకు విద్యార్థులు ఎటువంటి పెనాల్టీ లేకుండా ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించింది.ఏపీలో ప్రస్తుం ఇంటర్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 2024 మార్చిలో జరుగబోయే వార్షిక పరీక్షలకు ఫీజు చెల్లించేందుకు వాస్తవానికి నవంబరు30వ తేది గడువు ముగిసింది.అయితే విద్యార్థుల సౌకర్యార్థం ఫీజు గడువు తేదిని పెంచుతూ నిర్ణయం తీసుకుంది.పెంచిన గడువు తేది లోపు కుడా ఫీజు చెల్లించని విద్యార్థులకు రూ.1000 జరిమానాతో చెల్లింపుకు అవకాశం కల్పించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంటర్‌బోర్డు కార్యదర్శి సౌరభ్‌గౌర్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.విద్యార్థుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# తొలి రోజే 85శాతానికి పైగా వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ

## - సుమారు 65.33 లక్షల మందికి రూ.1800.96కోట్లు వరకు పెన్షనులు పంపిణీ

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ శుక్రవారం తెల్లవారు జామునే పంపిణీ ఆరంభమైంది.ఉదయం 8గంటల కల్లా సుమారు 30శాతం పెన్షన్ల పంపిణీ చేసారు.19.53లక్షల మందికి 537.40కోట్లు అందజేసారు.సాయంత్రం నాలుగు గంటల ప్రాంతానికి సుమారు 50లక్షల మందికి రూ.1100కోట్లు అందజేసారు, సాయంత్రానికి 85శాతానికిపైగానే గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది పెన్షనులను పంపిణీ చేసింది.ప్రభుత్వం రాష్ట్రంలో అవ్వతాతలు, వితంతు, దివ్యాంగులతో పాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఏపీలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీను పంపిణీ చేస్తుంది.65.33లక్షలకు పైగా పెన్షనరులకు ఈ నెల 1800.96 కోట్లు నిధులు విడుదల చేసింది.. గ్రామ,వార్డు సచివాలయాల వారిగా ఆ ప్రాంతంలోని లబ్దిదారురుల సంఖ్య ఆధారంగా పెన్షన్ డబ్బును ప్రభుత్వం ఆయా సచివాలయాల బ్యాంకు ఖాతాల్లో జమచేసింది. ఎటువంటి సాంకేతిక కారణాలతో ఏ ఒక్క లబ్దిదారునికికి పెన్షన్ అందలేదనే మాట రాకూడదన్న సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి నేటి తెల్లవారు జాము నుంచే గ్రామ/వార్డు సచివాలయాల వాలంటీర్లు రంగంలోకి దిగారు. సాధ్యమైనంత వరకు నేడే 90శాతానికిపైగా పెన్షనులు అందించాలని ,మొదటి వారంలో అయిదురోజుల లోపు మొత్తం లబ్దిదారులు అందరికి పెన్షన్ అందజేసేందుకు వీలుగా వారు పంపిణీని ఆరంభించారు.

### రాబోయే రోజుల్లో రాష్ట్రానికి అంతా మంచే :చంద్రబాబు ట్వీట్

అమరావతి, డిసెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీవారి అనుగ్రహం.. ప్రజల ఆశీర్వాదం..రాబోయే రోజుల్లో రాష్ట్రానికి అంతా మంచే జరుగుతుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం ఆయన ట్వీట్ చేశారు. తిరుమల శ్రీవారి దర్శనం, విజయవాడలో ప్రజల స్వాగతం ఫోటోలను కూడ చంద్రబాబు ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు.

# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

## - ఉప్పెనలా తరలివచ్చిన నిరుద్యోగ యువతీ యువకులు

## - ఉద్యోగార్థులకు ఆశాకిరణంగా మారిన ఆడారి



**విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త** పశ్చిమ నియోజకవర్గం లో మహోన్నత కార్యక్రమానికి వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త ఏపి ఎంఎస్ఎం ఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ శ్రీకారం చుట్టారు. పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి సంక్షేమం అభివృద్ధి విద్య ఆరోగ్యంకు తన సొంత నిధులు వెచ్చిస్తూ ప్రభుత్వం తరపున సాంకేతిక కారణంగా పెన్షన్లు అందని వేల మందికి తన సోంత నిధులతో ప్రతినెల ఒకటో తారీఖున ఫెన్షన్ ఇస్తూ తమ కుటుంబానికి పెద్ద కొడుకుగా నిలుస్తూ నిరంతరం ఒక యోధుడిలా పనిచేస్తున్న వ్యక్తి ఆడారి ఆనంద్‌కుమార్ అందులో భాగంగానే గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా ఆయన దృష్టికి వచ్చిన నిరుద్యోగ సమస్యను పారద్రోలడానికి కంకణం కట్టుకున్నారు. ఇందులో భాగంగా పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ని నిరుద్యోగులకు ఉపాధి లక్ష్యంగా ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌ఫేర్ కు విశేష స్పందన లభించింది వివిధ రంగాలకు చెందిన 85కంపెనీలు పాల్గొన్న ఈ జాబ్ మేళాకు పశ్చిమ నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు ఉప్పెనలా తరలివచ్చారు జాబ్ మేళాకు హాజరవుగా సుమారు 7వేల హాజరవ్వగా 1256మందికి ఆయా రంగాల్లో ఉద్యోగాలు పొందారు దీనికి ముందుగా డిసెంబర్ 1 అండ్ 2 తేదీల్లో రెండు రోజులపాటు ఎంఏవిపి జూనియర్ కళాశాల (ఆండాలమ్మ కాలేజీ) ఆల్వార్ పాలిటెక్నిక్ జింక్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాను శుక్రవారం ఉదయం 10.30గంటలకు వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆడారి ఆనంద్‌కుమార్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ఎంతమంది కి ఉద్యోగులు ఉన్నారో అంతమందికి ఉద్యోగాలు ఉన్నారో అంతమందికి ఉద్యోగాలు ఇచ్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆడారి ఆనంద్‌కుమార్ ఈ జాబ్ మేళా ఏర్పాటు చేయడం ఆనందాయకమన్నారు.తీసుకుంటుందని స్పష్టం చేశారు కేంద్ర ప్రభుత్వం డిఫెన్స్ కనెక్టివ్ కారిడార్ ప్రపోజల్ తీసుకురాగా 75శాతం స్థానికులకు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తామని చెబితేనే కనెక్టివ్ కారిడార్ వచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్య మంత్రి చెప్పిండన్నారు. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోర్టు త్వరలో అందుబాటులో కి రావడంతో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని ఆయన తెలియజేశారు. విశాఖ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వ తరపున ఇలాంటి జాబ్ మేళాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు జాయినింగ్ లెటర్లను ఆడారి ఆనంద్‌కుమార్ లెటర్లను ఆడారి ఆనంద్‌కుమార్ కలిసి ఆయన అందజేశారు. ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్రను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ గా రావడం వలన మనకు నిరుద్యోగ సమస్య తీరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్లేస్మెంట్లు పొందని నిరుద్యోగులు ఎవరు నిరుత్సాహ పడకూడదు అటువంటి వారికి మరొక ప్రయత్నం చేసి ఆడారి ఆనంద్‌కుమార్ తన సొంత ఖర్చులతో నైపుణ్య శిక్షణ అందించి ఇదే రీతిలో మరొక జాబ్ మేళాను ఏర్పాటు కు కృషి చేస్తారని చెప్పారు. సీడాప్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 27స్కిల్ కాలేజీల్లో 67 కోర్సులు నిర్వహించడం జరుగుతుంది దీనిలో ఈ ఏడాది 1162 మంది శిక్షణ పొందితే 1110 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఇంకా ఈకోర్సులో 1676మంది శిక్షణ పొందుతున్నారు. అదేవిధంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన లో దేశంలో తొలి ఐదు రాష్ట్రాల్లో ఏపీ 3వస్థానంలో ఉండగా ప్లేస్మెంట్లో రెండో స్థానం సాధించడం చాలా హర్షనీయం దీంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ24868 మందిశిక్షణ పొందితే 90221 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. ఇక ఏపిఎస్ఎస్‌డిసి ద్వారా ఏడాది 230జాబ్ మేళాలు నిర్వహిస్తే 17,692 మంది హాజరైతే 90శాతం మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. 82రంగాల్లో 25950మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. వీటిలో 2529మందికి శిక్షణ ఇవ్వగా 255 మంది ఆయా రంగాల్లో ఉద్యోగాలు పొందారు ముఖ్యమంత్రి కలల స్వరాజ్యమైన స్కిల్ డెవలప్మెంట్ శాఖపై ప్రత్యేక దృష్టి సాదించి రాష్ట్రంలోని 26జిల్లాల్లో ఆయా పార్లమెంట్ నియోజకవర్గం కేంద్రాలతో పాటు నియోజకవర్గాల వారీగా స్కిల్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇండస్ట్రీయల్‌కి అనుకూలంగా ప్రభుత్వ పరంగ ఆకాకుండా ప్రైవేట్ రంగాల్లో స్థిరపడేందుకు అన్నీ రకాల శిక్షణ ఇవ్వటం జరుగుతుందని వివరించారు. 50కంపెనీలతో ఈజాబ్ మేళాను నిర్వహించాలని భావించామని భావించనప్పటికీ వివిధ పరిశ్రమలు కూడా ఈజాబ్ వేళాలో పాల్గొనేందుకు ఆసక్తి కనపరచిగా సుమారు 90కంపెనీలతో ఈజాబ్ మేళా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాకు ఆన్లైన్లో ద్వారా సుమారు 7వేల మంది రిజిస్ట్రార్ అయ్యారని ఆయన సభ వేదికగా తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగ సమస్యలను అరికట్టడానికి ఒక సంవత్సరం కాలంలోనే 230జాబ్ మేళాలు పెట్టడం జరిగిందని అన్నారు. కొనసాగే ఈ జాబ్ ఫేర్ కు సంబంధించి మరిన్ని వివరాలు ఇస్తామన్నారు.

# తిరుమల సమాచారం

## టిటిడికి రెండు బస్సులు విరాళం



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతి దేవస్థానమ్ అవసరాలకు ,కొండపై భక్తులను ఒకచోటనుండి మరోచోటుకు తరలించేందుకు వీలుగా అవసరమైన మరో రెండు బస్సులు దాత విరాళంగా అందించారు. తమిళనాడు చెన్నైకి చెందిన ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపకులపతి ఆచార్య నారాయణరావు కలసి 80లక్షల రూపాయలు విలువైన రెండు బస్సుల తాళాలను టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డికి అందజేశారు. ఆలయం ముందు శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, రవాణా జిఎం శేషారెడ్డి, డిఐ జానకిరామిరెడ్డి పాల్గొన్నారు.

## విశాఖపట్నం శ్రీవారి ఆలయంలో భక్తులకు ఆర్జితసేవల అవకాశమివ్వండి

### - వరంగల్‌లో రంగనాథస్వామి ఆలయం జీర్ణోద్ధారణకు సహకారం అందించండి

### డయల్ యువర్ ఇఒకు భక్తులు



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆర్జితసేవలు ఏకాంతంగా నిర్వహిస్తున్నారని, భక్తులు పాల్గొనే అవకాశం కల్పించాలని విశాఖ నుండి అప్పన్న కోరారు. అన్నప్రసాదాలు కూడా అందించాలని, తిరుమల ఆలయంలో ప్రసాదంతోబాటు అక్షింతలు కూడా ఇవ్వండని సూచించారు. ఈ ప్రశ్నకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానంగా విశాఖపట్నంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే అన్ని ఆర్జితసేవల్లో భక్తులు పాల్గొనే అవకాశం త్వరలో కల్పిస్తామన్నారు. తిరుమల ఆలయంలో కల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులకు అక్షింతలు అందిస్తున్నామన్నారు. దర్శనానంతరం భక్తులకు అక్షింతలు అందించే విషయమై ఆగమ సలహామండలితో చర్చిస్తామన్నారు. హైదరాబాద్ నుండి విజయలక్ష్మి మాట్లాడుతూ వరంగల్‌లో పురాతన రంగనాథస్వామి ఆలయం జీర్ణోద్ధారణకు సహకారం అందించాలని కోరారు. దీనిపై ఇఒ స్పందిస్తూ శ్రీవాణి ట్రస్ట్ నుండి సహాయసహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. టిటిడి జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్టేట్ అధికారి మల్లికార్జున, డిప్యూటీ ఇఒలు శెల్వం, భాస్కర్, రాజేంద్ర, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఒ నీలిమ తో కలసి భక్తులు అడిగిన ప్రశ్నలకు ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానలిచ్చారు. హైదరాబాద్‌నుండి శంకర్‌గౌడ్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశికి తిరుమల,తిరుపతిలో గదులు విడుదల చేయలేదని, లడ్డూలో కలకండ ఎక్కువగా ఉందని అన్నారు. దీనిపై ఇఒ స్పందిస్తూ 23,24తేదీల్లో గదుల అడ్వాన్స్ రిజర్వేషన్ లేదని, తిరుమలలో వసతికోసం సిఆర్ఒ వద్ద పేర్లు రిజిష్టర్ చేసుకుని గదులు పొందవచ్చున్నారు. పోటు కార్మికులతో మాట్లాడి లడ్డూ నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చెన్నై నుండి ధనుంజయ్ మాట్లాడుతూ 25సంవత్సరాల ముందే దూర దృష్టితో ఆలయ నాలుగుమాఢవీధులను విస్తరించి అద్భుతంగా రూపొందించారని, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టుకు ప్రత్యేక అధికారిని నియమించండని కోరారు. దీనిపై స్పందించిన ఇఒ 2004-06 మధ్యకాలంలో తిరుమల మాఢవీధుల్లో ఉన్న దాదాపు600 ప్రైవేటు ఆస్తులను తీసుకుని నాలుగుమాఢవీధులను విస్తరించి గ్యాలరీలు ఏర్పాటు చేశామన్నారు.ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టుకు కాంట్రాక్టు పద్ధతిలో అధికారి ఉన్నాడు. రాజమండ్రినుండి కుమార్ మాట్లాడుతూ తిరుమలలో లగేజీ కౌంటర్ల వద్ద డబ్బులు అడుగుతున్నారని, ఇవ్వలేదని బ్యాగ్‌లు విసిరేస్తున్నారన్నారు. నా బ్యాగులోని కొన్ని దుస్తులు కనిపించలేదన్నారు. ఇఒ స్పందిస్తూ ఇలాంటి సంఘటలపై భక్తులు ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వివరాలు తీసుకుని సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటారన్నారు. హైదరాబాద్‌నుండి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయం మహద్వారం వద్ద కాళ్ళు శుభ్రం చేసుకునేందుకు కొన్నిసార్లు నీళ్ళు రావడం లేదని, కల్యాణకట్టలో అపరిశుభ్రంగా, దుర్గంధ భరితంగా ఉంటుందన్నారు. ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా ఆలయ మహద్వారం వద్ద నిరంత రాయంగా నీళ్ళు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, కల్యాణ కట్టలో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నామన్నారు.


## రూ.5కోట్లతో విద్యుత్ గాలిమర విరాళం



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో పవనవిద్యుత్ ఉత్పత్తితయారు చేసేందుకు వీలుగా జిఎన్‌సి ప్రాంతంలో గాలిమర ఏర్పాటుకు ముంబైకి చెందిన దాత 5కోట్ల రూపాయలు విలువైన పరికరాలు విరాళంగా అందించారు. ముంబైకి చెందిన విష్‌విండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ 800కిలో వాట్ల విద్యుత్ ఉత్పత్తిచేసే గాలిమరను శుక్రవారం ఉదయం అందజేశారు. దీన్ని అమర్చేందుకు, పనిసామర్థ్యం మొదలుపెట్టే ప్రక్రియ లాంఛనంగా ప్రారంభించారు. ఈ విద్యుత్ గాలిమర సంవత్సరానికి 18లక్షల యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల ప్రతి ఏడాది టిటిడికి కోటి రూపాయలు ఆదా అవుతుంది.

ఇప్పటికే టిటిడి అవసరాలకు 15సంవత్సరాల క్రితమే ఈ కంపెనీ 1.03మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే రెండు గాలిమరలను ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణ బాధ్యతను ఈ కంపెనీయే చూసుకుంటోంది. టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావుతోకలసి ఆ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తిరుమలలో చంద్రబాబును చూసి భావోద్వేగానికి గురైన మహిళ - ఓదార్చిన బాబు



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధినేత, మాజీముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం తిరుమల పర్యటనలో ఆలయం ముందుకు వచ్చిన ఆయనను చూసి ఓ మహిళ బావోద్వేగానికి గురయ్యారు. శ్రీవారి దర్శనానంతరం సతీమణి నారాభువనేశ్వరితో కలసి ఆలయం ముందుకు వచ్చిన బాబును భక్తులు చూసి గోవింద నామంతో పలకరించారు. ఆలయం ముందు పరిసరాల్లో గుమికూడిన భక్తులు, అభిమానులు చంద్రబాబుకు అభివాదం చేశారు. ఇదే సమయంలో నడచుకుంటూతన వాహనం వద్దకు వెళ్ళేటపుడు ఓ మహిళ (50)చంద్రబాబును చూసేందుకు చేయి చూపి దగ్గరకు వచ్చారు. కన్నీటిపర్యంతమైన ఆమెను హత్తుకున్న బాబు ఆమెను ఓదార్చి మాట్లాడారు. దేవుడున్నాడని, అంతా మంచి జరుగుతుందని అన్నారు.

వార్త


గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్ రోగర్స్

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?


జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశాం, చేస్తూనే ఉన్నాం. అటు కేంద్ర ప్రభుత్వంకానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని పథకాలు ప్రవేశ పెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యలగూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అందరికీ ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నట్లుగా చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై దాడులపరంపర కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యంకావడం లేదు.ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరూ అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. కొత్తకొత్త మందులు, చికిత్సలు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకురెట్టింపు స్థాయిలో కొత్తకొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. మొన్నటివరకు ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా బారినపడినవారు మందుల ప్రభావం నుండి ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. ఇవికాక దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీకావు. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధకశక్తి ఉన్నవారు బయటపడిన అవకాశాలు ఉన్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లేకాదు ఆయుర్వేదం హోమియో, తదితర అన్ని విభాగాల డాక్టర్లు,వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. అయితే ప్రజలకు ఈ వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు. ఈ రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్కరోజులోనో, వారంలోనో, నెలరోజుల్లో పెరిగేదికాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు.అర్ధాకలితో అలమటిస్తున్న వారు కోట్ల సంఖ్యలోనే ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. కాలుష్యనియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాయు,నీటి కాలుష్యాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి.మొన్న ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపుతప్పిపోవడంతో పాఠశాలలకు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఢిల్లీని చలికాలంలో వాయుకాలుష్యం చుట్టుముట్టడం ఇది మొదటిసారి కాదు. ప్రతియేడాది జరుగుతున్నదే. ఎందరో అనారోగ్యానికి గురై బలైపోతున్నారు. ఒక్క ఢిల్లీయే కాదు భారతదేశంలో దాదాపు వందనగరాలకుపైగా వాయుకాలుష్యంతో అతలాకుతలం అవుతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. మరొకపక్క వాహనాలు వదులుతున్న పొగ దీనికితోడవుతున్నది. ఇంకొకపక్క ధూమపానం కూడా ప్రజారోగ్యాన్ని పాడుచేస్తున్నది.ప్రపంచవ్యాప్తంగా 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నట్లు చెబుతున్నారు. భారత్‌లో ఇరవైకోట్ల మందికిపైగా పొగాకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ.బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల మైనర్లు కూడా ఈ బీడీలకు అలవాటుపడడం ఆందోళన కలిగించేఅంశం.దేశంలో దాదాపు ఐదువేల మందికిపైగా కొత్తగా ధూమపానానికి అలవాటుపడుతున్నారని అనేక అధ్యయనాలువెల్లడిస్తున్నాయి. బీడీ, చుట్టా, సిగరెట్, హుక్కా రూపురేఖలు విలాసాల్లో తేడాలే కానీ వాటన్నింటికి మూలంపొగాకే. ప్రపంచ వ్యాప్తంగా అనారోగ్యకారణాల్లో ధూమపానం ఇప్పుడు రెండో స్థానానికి చేరుకున్నది. ధూమపానం చేసే వారికే కాదు వారి చుట్టుపక్కల ఉన్నవారికి కూడా రకరకాల వ్యాధులను వ్యాపింప చేయగల శక్తిదానికి ఉంది. సిగరెట్‌పొగలో దాదాపు నాలుగువేల ఎనిమిదివందలకు పైగా విషవాయువులు ఉన్నట్లు గుర్తించారు.ఇవి అనేకరోగాలకు కారణాలు అవుతున్నాయి. మద్యపానం కూడా ప్రజారోగ్యానికి హాని కలిగిస్తున్న విషయం పెద్దలకు తెలియందికాదు.ప్రజాసంక్షేమమే తమ లక్ష్యమని పదేపదే చెప్పుకునే పాలకపెద్దలు ఆ ప్రజారోగ్యాన్ని పణంగాపెట్టి ధనార్జన చేయడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఇవేకాదు కల్తీకూడా ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతున్నది. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యాలకు కారణాలవుతున్నాయి. రోగనిరోధకశక్తి తగ్గిపోతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధకశక్తి ఎలా పెరుగుతుందో, ఎలా పెంచుకోవాలో పాలకపెద్దలు మనస్సుపెట్టి ఆలోచించాలి.

సంపన్నమైన హృదయం లేనప్పుడు, ఎంత సంపద ఉన్నప్పటికి అది వికారమైన బిచ్చగాడిలా కన్పిస్తుంది.



ఎమర్సన్

భూమి మీద నరకం అంటూ ఉంటే అది విషాదంలో మునిగిన మనిషి హృదయంలోనే ఉంటుంది.



రాబర్ట్ బర్టన్

## ప్రజావాక్కు

### ధరల పెరుగుదల మధ్యతరగతికి అశనిపాతం

నియంత్రణలేని ధరలపెరుగుదల ప్రజలబతుకులను నిర్వీర్యం చేస్తోంది. అక్షరాస్యత లేని కుటుంబాలైతే పూట గడవడం కోసం ఇంటిల్లపాది రోజువారి కూలిపనులకు వెళ్లి సంపాదించవలసి వస్తోంది. మధ్యతరగతి వాళ్లైతే కనీసం భార్యాభర్తలిద్దరూ పని చేస్తేనే మోతుకు తినగలిగేది.ఒకప్పుడు ఉత్పత్తి తక్కువైతే వేరే ప్రాంతం నుండి దిగుమతి చేసుకున్న వస్తువులకు మాత్రమే ధరలు పెరిగేవి.కానీనేడు అన్ని వస్తువులు ఉత్పత్తి మనదేశంలోనే నాలుగింతలు పెరిగినా ఉత్పాదక వ్యయం పెరగడం, పెరిగినజనాభా డిమాండ్‌కు సరిపోకపోవడం కారణంగా కూడా ధరలు పెరుగుతున్నాయి. దశాబ్దాల క్రితం గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చులేని సేంద్రియ ఎరువులు, పురుగుమందులతోను, సకాలంలో వర్షాలు పడడంతో తక్కువ ఖర్చుతో పంటలు పండేవి. కానీ నేడు విత్తనాలు, ఎరువులు పురుగుమందులు ఎక్కువ భాగం దిగుమతి చేసుకోవడం,ఆఖరుకు మనవద్ద నీటి లభ్యత సైతం ఖర్చుతో కూడుకున్నదై వ్యవసాయ రంగంలో వ్యయం బాగా పెరిగిపోయింది. వర్షాభావం, అకాల వర్షం, పంటనష్టం, పంట దిగుబడి తగ్గడం ఇవన్నీ రేట్లు పెరగడానికి కారణం.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### రహదారులు బాగు చేయండి

ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లు గోతులమయంతో కూడుకొని ఉండటమే. నిరంతరం రద్దీగా ఉండే విజయనగరం జిల్లా రాజాం నుండి పాలకొండ వెళ్లే రహదారి మరీఘోరాతిఘోరం.ప్రజలు పాలకులను తిట్టుకుంటూ భయం భయంగా ప్రయాణాలు చేస్తున్నా పాలకులు మాత్రం స్పందించడంలేదు. ప్రభుత్వం స్పందించి త్వరిత గతిన రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపట్టాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### విమాన సౌకర్యం కల్పించాలి

తెలుగురాష్ట్రాల నుండి అమెరికా దేశంలో స్థిరపడ్డవారు, ఉన్నత విద్యకోసంవెళ్లే వారిసంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. నిత్యం అనేక మంది అమెరికాకు ప్రయాణం చేస్తూ ఉన్నారు. హైదరాబాద్ నుండి అమెరికా దేశానికి నేరుగా విమానసౌకర్యంలేదు. హైదరాబాద్ నుండిఖతార్, జర్మనీ, లండన్,దోహాల మీదుగా అమెరికా వెళ్లడానికి ఎక్కువసమయం పడుతుంది. ప్రయాణం కన్నా ఆయా విమానాశ్రయంలలో ఆగే సమయం ఎక్కువగా ఉంది. లగేజీ మళ్లీ వేరే విమానంలోకి మార్చడం, ఎక్కడం ఇబ్బందిగా ఉంది.

-ఎన్.కిష్టయ్య, నల్గొండ జిల్లా

### వృద్ధులను ఆదుకోవాలి

నేడు వృద్ధులు సమాజానికి పెద్ద బరువు అయ్యారని అనుకుంటున్నారు వారిపిల్లలు. వారిని రోడ్లమీద, రైల్వే మెట్లపై దూరంగా తీసుకువెళ్లి ఎక్కడో వదిలి వేసి, వారి భారం తగ్గించుకుంటున్నారు.కాస్తో, కూస్తో మానవత్వం ఉన్నవాళ్లు డబ్బులు చెల్లించి వృద్ధులగృహంలో చేరుస్తున్నారు. ఇక పింఛన్ వచ్చే వృద్ధులకు ఏసమస్యా లేదు. పేద వృద్ధులు వేలకు వేలు చెల్లించి, వృద్ధాశ్రమంలో ఉండలేరుకదా. కనుక వాళ్లకు ప్రభుత్వం ఉచిత వృద్ధాశ్రమం నెలకొల్పాలి. ఉచితంగా భోజన, వైద్యసదుపాయాలు కల్పించాలి. ఉచిత గ్రంథాలయం, భక్తి ప్రవచనాలు కల్పించాలి. ఓల్డ్ ఈజ్‌గోల్డ్ అనే నానుడితో ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు వృద్ధులకు ఆసరా కల్పించాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

### సామాజిక భద్రత కల్పించాలి

సామాజిక భద్రతలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలకింద దేశంలోని వయోధికులకు వితంతువులకు ఒంటరి మహిళలకు దివ్యాంగులకు,ఇతరులకు వారు ఇతరులపై ఆధారపడకుండా ఉండటానికి సగౌరవంగా జీవనయానం సాగించడం కోసం కొంత మొత్తం ప్రతినెల చెల్లిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆసరాపథకం కింద ప్రతినెల కొంత మొత్తాన్ని ఏవిధమైన ఆసరాలేని వ్యక్తులకు చెల్లిస్తున్నది.బొగ్గు ఉద్యోగులు దేశీయంగా బొగ్గు డిమాండ్‌ను తీర్చడం, దేశంలోని అన్ని గృహాలను విద్యుదీకరించడానికి దిగుమతిని తగ్గించడం వంటి సవాళ్లను స్వీకరిస్తున్నారు. ఇది ప్రభుత్వం ఆశించిన విధంగా పెరుగుతోంది. బొగ్గు మైనింగ్ చాలా ప్రమాదకరమైన ఉద్యోగం. ఇక్కడ ప్రతి రోజూ మైనింగ్ పరిస్థితి మారుతుంది. జీవితం ఎల్లప్పుడూ ప్రమాదంలో ఉంటుంది.బొగ్గుగనుల భవిష్యత్తు నిధిపై 2021 లో ఉభయ సభలలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికను వివరణాత్మకంగా సమర్పించారు. కానీ ఈ నివేదిక ప్రకారం ఇప్పటికి కూడా కేంద్రప్రభుత్వం తగు చర్యలు తీసుకొనడం లేదు.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

### రైతు భరోసా డబ్బులేవి?

ఈయేడాది రెండోవిడత వైయస్సార్ రైతుభరోసా సాయాన్ని గతనెలఏడున అట్టహాసంగాముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బటన్ నొక్కి అమౌంట్ విడుదల చేసినా ఇంతవరకు రైతులఖాతాల్లో అమౌంట్ జమ కాలేదు. బ్యాంక్‌ల చుట్టూ రైతులు డబ్బులు పడ్డాయో లేదో అని పదేపదే తిరిగి ఇదేం రైతుప్రభుత్వం అని విసుగు చెందుతున్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలి.

-టి. రమణ, రాజాం, విజయనగరం జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇవిఎంల చుట్టూ అంతరంగాలు!

**పథకాలు, పాపాలు పక్కనపెట్టి కొన్ని ప్రాంతాల్లో అభ్యర్థులను కులప్రాతిపదికన చూసి ఓట్లు వేసినట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ ఓటు ఎటో చెప్పలేని స్థితి. పైకి ఎంత గంభీరంగా కన్పించినా పత్రికావిలేకరుల సమావేశాలు పెట్టి తమ పార్టీకే విజయమని ఎవరికివారు చెప్పుకుంటున్నా ప్రతి నాయకుడిలో అనుమానం, భయం రాజ్యమేలుతున్నది. దీనికితోడు కొందరిలో ఇవిఎంల మీద కూడా అనుమానాలున్నాయి. వాటి భద్రత విషయంలో ఎన్నికల కమిషన్ ఎంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా నమ్మకం లేక తమ పార్టీకి చెందిన కార్యకర్తలను ఇరవైనాలుగు గంటలపాటు స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ కేంద్రాలకు తీసుకువచ్చే వరకు కాపలా ఉండేవిధంగా ఎవరికివారు ఏర్పాటు చేసుకుంటున్నారు.**

దామెర్ల సాయిబాబ

టెన్షన్...టెన్షన్ అందులోనూ మామూలు టెన్షన్ కాదు.కొందరు రాజకీయ నాయకులకు, కార్యకర్తలకు, బెట్టింగ్ రాయుళ్లకు నరాలు చిట్లిపోయే టెన్షన్. ఒకటి, రెండు గంటలు కాదు. ఏకంగా డెబ్బై,ఎనభై గంటలకుపైగా టెన్షన్ భరించడం అనేది మామూలు విషయం కాదు. అది అనుభవించే వారికే తెలుస్తుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాలకు ఒక ఎత్తైతే తెలంగాణలో జరిగిన ఎన్నికల ఫలితాలపై పెరుగుతున్న టెన్షన్ అంతా ఇంతా కాదు. గురువారం రాత్రి పోలింగ్ ముగిసినప్పటి నుండి కొందరు రాజకీయ నాయకులు పడిన, పడుతున్న మానసిక సంఘర్షణ మాటల్లో వర్ణించలేం. టెన్షన్ తగ్గించుకునేందుకు ఎన్నెన్నో ప్రయత్నాలుచేస్తున్నా మనసును మరల్చేందుకు ఎంతగా ప్రయత్నించినా వారి అంతరంగాలు మాత్రం ఇవిఎంల చుట్టే తిరుగుతున్నాయి. గురువారం రాత్రి నుంచే లెక్కల మీద లెక్కలు, అంచనాల మీద అంచనాలు, కాగితాలపై వేయడం, చించడం, అటూఇటూ తిప్పి తమకు అనుకూలంగా తయారు చేసుకోవడం, గెలుపు మనదే అన్నట్లు తాత్కాలికంగా తృప్తిచెందడం, మరుక్షణం లోనే అనుమానం, ఇతరులు వేసిన లెక్కలపైనే కాదు తాము రాత్రింబవళ్లు వేసుకున్న లెక్కలపైనే సందేహం. ఇక సెల్‌ఫోన్‌లకు విరామం లేకుండాపోతున్నది. అనుచరులకు, అభిమానులకు కార్యకర్తలకు నిర్విరామంగా ఫోన్ చేయడం, గ్రామాలవారీగా, బూత్‌ల వారీగా పోలింగ్ అయిన ఓట్ల వివరాలు సేకరించడం,తమ పార్టీకి ఎన్ని ఓట్లు పడి ఉంటాయో తెలుసుకోవడం, అడిగిందే అడగడం, చెప్పే మాటలతో సంతృప్తి చెందడం,మళ్లీఅంతలోనే అనుమానం. ప్రత్యర్థిపార్టీ లెక్కలు ఎలా ఉన్నాయో ఆరాతీయడం, ఆదివారం మధ్యాహ్నం వరకు ఈ టెన్షన్ భరించాల్సిందే. అంతేకాదు కౌంటింగ్ సమయం దగ్గరకు వచ్చేసరికి టెన్షన్ మరింత పెరుగుతుంది. పోటీలోఉన్న అభ్యర్థులేకాదు, పార్టీనేతలు,సహచరులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పడుతున్న టెన్షన్ వర్ణనాతీతం. ఎక్కడికి వెళ్లినా, ఎవరిని కదలించినా ఎన్నికల ముచ్చట్లే తప్ప మరో ప్రశ్నకు తావులేకుండాపోతున్నది. ఏ పార్టీ గెలుస్తుందోననే ప్రశ్నలే. ఫలానా పార్టీగెలిచే అవకాశంలేదని చెబితే అలా ఎందుకుని లెక్కలు వేసి, వాదనలు వినిపించి ఏదోఒకటి, రెండు శాతం ఓట్ల మెజార్టీతోనైనా గెలవదా? గెలుస్తుందనే విధంగా మెప్పించి, ఒప్పించి వారికివారే సంతృప్తి చెందుతున్నారు. ఇక రాజకీయ పరిశీలకులు, పత్రికావిలేకరులు, కేంద్ర,రాష్ట్ర నిఘా విభాగం అధికారులు ఎవరికితోచిన అంచనాలు వారు జనంపైకి వదులుతున్నారు. వాట్సాప్‌లు అందుబాటులో ఉండ డంతో అంచనాలకు అంతులేకుండాపోతున్నది. ఇవి చాలవన్నట్లు ఎవరికివారు సొంత సర్వేలు చేయించుకొని లెక్కలువేసుకొని సంతృప్తి చెందుతున్నారు. కేవలం కొన్ని గంటలవ్యవధిలో ఆదివారం ఫలితాలు వెలువడుతున్న దశలో సర్వేలతో, అంచనాలతో ఆటలాడుకోవడం ఎంత సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి.ఈదశలో వారు ప్రకటించిన అంచనాలు, ఫలితాలు తారు మారైతే వారి పరిస్థితి ఏమిటి? బాధ్యతగల పదవుల్లో ఉన్ననేతలు సైతం ఈసర్వేలపై మాట్లాడడం దురదృష్టకరం. ఈ సర్వేలు పూర్తిగా బోగస్ అన్నట్లుగా ఒక పార్టీ నేత వ్యాఖ్యానిస్తే, మరొకరు ఆ సర్వేల ఆధారంగా తాము అధికారంలోకి వస్తున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఎవరు ఎన్ని సర్వేలు చేసినా అవన్నీ వాస్తవానికి ఏమేరకు దగ్గరగా ఉంటాయో చెప్పలేం. సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందిన అమెరికా లాంటి దేశంలో మొదటిసారి డొనాల్డ్‌ట్రంప్ పోటీచేసినప్పుడు ఆయన అధ్యక్షపీఠాన్ని అధిష్టిస్తారని ఒక్కసర్వే కూడా అంచనా వేయలేకపోయింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఒక రాజకీయ నాయకుడు నిర్వహించిన ఒకటి, రెండు సర్వేలు దాదాపు ఫలితాలకు దగ్గరగా ఉండడంతో ఆయన సర్వేలకు ఎక్కడలేని ప్రాధాన్యత వచ్చింది. ఆ తర్వాత ఆయన జరిపిన సర్వేలు ఘోరంగా విఫలం కావడంతో జీవితంలో సర్వేలు చేయనని రాజకీయాల నుంచే విరమించుకుంటున్నానని, అన్నమాట ప్రకారం నిష్క్రమించారు. గతంలో ఎన్నోసార్లు అంచనాలలో అపార అనుభవం ఉన్న

**ఒక్క మాట**

కొమ్ములు తిరిగిన పండితులు సైతం బోర్లపడిన సంఘటనలు కోకొల్లలు. అలాని అన్నిసర్వేలు తప్పని చెప్పడంలేదు. కొన్నిసార్లు కరెక్ట్ అయి ఉండవచ్చు. రకరకాల సర్వేలు వెల్లడైనప్పుడు ఏదో ఒక సర్వే నిజంకాక తప్పదు. ప్రస్తుతం తెలంగాణలో ప్రధానంగా మూడు పార్టీలు పోటీపడు తున్నాయి. అందులోనూ కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ప్రధాన పార్టీలనే చెప్పొచ్చు. భారతీయ జనతాపార్టీ కొన్ని స్థానాల్లోనే పోటీ ఇస్తు న్నది. ప్రధానంగా పోటీపడుతున్న బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లో ఎవరోఒకరు అధికార పీఠాన్ని దక్కించుకుంటారు. అధికశాతం సర్వేలు కాంగ్రెస్‌కు మేజిక్‌మార్క్ ఇస్తున్నాయి. ఒకటి,రెండు సర్వేలు మాత్రం హంగ్‌వైపు మొగ్గుచూపుతున్నాయి. బిఆర్‌ఎస్‌కు కేవలం రెండు సర్వేలు మాత్రమే అనుకూలంగా ఉన్నాయి. ఏదోఒకటి కచ్చితంగా నిజంకాకతప్పదు. కరెక్ట్ అయినవారు తమ సర్వేనే వాస్తవమని, తాము ఎంతో సైంటిఫిక్‌గా సర్వేలు నిర్వహించామని పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటారు. అంచనాలు తప్పినవారు రకరకాల కారణాలు వెతికి సమర్థించుకునే ప్రయత్నం చేస్తారు.ప్రజలు కూడా పెద్దగా పట్టించుకోరు. గత రెండు,మూడు దశాబ్దా లుగా జరుగుతున్న తంతు ఇదే. మొత్తం మీద కొందరి నేతలకు కలలో కూడా ఇవిఎంలు కన్పిస్తున్నాయి. ఓటర్లు మాత్రం చాలా గుమ్మనంగా ఉన్నారు. ఎవరు మీటింగులు పెట్టినా తండోపతండా లుగా వెళ్లారు. ఎవరు అడిగినా మీకే మా ఓటు అన్నారు. ఎవ రెన్ని డబ్బులు ఇచ్చినా తీసుకున్నారు. మరికొందరు ఎందుకుఇంత తక్కువ ఇస్తున్నారని నిలదీశారు. ఓటు మాత్రం ఎవరికి వేశారో ఆ పరమాత్ముడికే తెలియాలి. ఎన్ని నిబంధనలు ఉన్నా, మరెంత నిఘా ఉన్నా పెద్దఎత్తున డబ్బు వెదజల్లారు.మద్యం పారించారు. చివరి రెండు రోజులు ఇంటింటికి డబ్బులుపంచారు.కోట్లాది రూపాయలు గుమ్మరించినా,వేలాదిలీటర్ల మద్యం పారించినా మరొకపక్క అంతోఇంతో ఓటు బ్యాంకు ఉందని చెప్పుకున్నా,కచ్చితంగా గెలుస్తామనే నమ్మకం చాలామంది నేతల్లో లేదు. మనకే ఓటువేశారా? పోటీచేస్తున్న అందరి అభ్యర్థుల వద్ద డబ్బులు తీసుకున్నారని, మనకే ఓటు వేశారనే నమ్మకం ఏమిటి?తదితర ప్రశ్నలు అన్నిపార్టీలను కలవరపరుస్తున్నాయి. అంతేకాదు తాము పంపిణీ చేసిన డబ్బు ఓటర్లకు చేరిందా? మధ్యలోవారు భోంచేశారా?అనే అనుమాలు తీర్చుకోవడం కోసంమళ్లీ పరిశీలకులను పంపుతున్నారు. వీళ్ల చెప్పేది వాస్తవమా? కాదా? మళ్లీ అనుమా నమే.ఒక జిల్లాలో అభ్యర్థి ఓటుకు రెండువేల చొప్పున పంచాలని డబ్బుఇచ్చి పంపితే కానీ పంచింది వెయ్యి రూపాయలని తెలియడంతో విస్తుపోయారు.చేసేదిఏమీలేక మిగిలిన వెయ్యి రూపాయలు తానేస్వయంగా పంపిణీచేసివచ్చారు ఓ అభ్యర్థి.ఎన్నో నియోజకవర్గాల్లో మధ్యవర్తులు లక్షలాది రూపాయలు భోంచేసినట్టు ఆరోపణలు రావడంతో ఘర్షణలు కూడా జరిగాయి.కొన్ని పోలీసు స్టేషన్‌వరకు వెళ్లాయి. మరి కొన్నిసార్లు రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు పట్టుకున్న డబ్బును నిందితులు తారుమారు చేసి కొంత స్వాహా చేసినట్లుకూడా కొన్ని ప్రాంతాల నుంచి సమాచారం.పోలీసుల లోపాయికారీతనంతో చేతులు కలిపి డబ్బులు భోంచేసినట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. ఈసారి తెలంగాణలో కులాలవారీగా కూడా ఓట్లుచీలిపోయినట్లు చెబుతున్నారు. పైకి కన్పించకపోయినా ఓట్ల రూపంలో ఇవి ఎంలలో చేరుకున్నట్లు చెబుతున్నారు. సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతూ అణగదొక్కబడుతున్న వర్గాలన్నింటినీ ఏకం చేయాలనే ప్రయత్నం ఈసారికూడా సఫలీకృతంకాలేదనే చెప్పొచ్చు.ఏదిఏమైనాపథకాలు, పాపాలు పక్కనపెట్టి కొన్నిప్రాంతాల్లో అభ్యర్థులను కులప్రాతిపదికన చూసి ఓట్లు వేసినట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ ఓటు ఎటోచెప్పలేనిస్థితి. పైకి ఎంతగంభీరంగా కన్పించినా పత్రికా విలేకరుల సమావేశాలుపెట్టి తమపార్టీకే విజయమని ఎవరికివారు చెప్పుకుంటున్నా ప్రతి నాయకుడిలో అనుమానం,భయం రాజ్యమేలుతున్నది. దీనికితోడు కొందరిలో ఇవిఎంల మీద కూడా అనుమానాలున్నాయి.వాటి భద్రత విషయంలో ఎన్నికల కమిషన్ ఎంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా నమ్మకం లేక తమ పార్టీకి చెందిన కార్యకర్తలను ఇరవైనాలుగు గంటలపాటు స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్‌కేంద్రాలకు తీసుకు వచ్చేవరకు కాపలా ఉండే విధంగా ఎవరికివారు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక ఈ ఎన్నికల ఫలితాలపై కోట్లాది రూపాయల పందాలు కడుతున్నారు. తెలంగాణవారే కాదు పొరుగునున్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి వచ్చి కోట్లాది రూపాయల బెట్టింగ్ కాస్తున్నారు. కొందరు క్రికెట్ బుకీ లను రంగంలోకి దించినట్లు చెబుతున్నారు. మొత్తం మీద ఈ ఎన్నికల్లో పెట్టిన ఖర్చు, పంపిణీ జరిగిన తీరతో ప్రస్తుతం పడుతున్న టెన్షన్ చూస్తే మన ప్రజాస్వామ్యం ఎలా వర్ధిల్లుతున్నదో అద్దంపడుతున్నది. ●

# తాత్కాలిక ఉపశమనం శాశ్వతం కావాలి


డి.కోలాహలం రామ్‌కిశోర్

ఇజ్రాయెల్ తన బలమైన సైనిక శక్తితో గాజాపై ప్రతీకార దాడులతో విరుచుకుపడింది. గాజాలోని హమాస్ తీవ్రవాదులను అంతం చేస్తున్నామనే నెపంతో గాజా పౌరులపై కూడా దాడులు చేసింది. బాంబుల వర్షం కురిపించింది. మహిళలు,వృద్ధులు, చిన్న పిల్లలు వేల సంఖ్యలో మరణించారు. మొత్తంగా 13వేల మంది చనిపోయారని చూచాయగా లెక్క తేలింది. అసలు ఎన్ని మరణాలు సంభవించాయో ఇంకా పూర్తి సమాచారం గణాంక వివరాలతో బయటకు రాలేదు. ప్రస్తుతం తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కాస్త గాజా ప్రజలకు ఊపిరిపీల్చుకునే అవకాశం దక్కింది. యుద్ధ విరమణకు మరో రెండు రోజులు పొడిగించేందుకు ఇజ్రాయెల్ హమాస్‌ల మధ్య తాజాగా తాత్కాలిక అంగీకారం కుదరటం మంచిదే అయింది. సుమారు 23 లక్షల గాజా ప్రజలకు తాత్కాలిక ఉపశమనం దొరికింది. ఇరుపక్షాలు బందీలను విడుదల చేయడం మంచిదే. ఆ సంఖ్య సంపూర్ణంగా జరగాలి. గాజా బాధితులకు ఈ శాంతియుత పరిణామాలు కొంత ఊరటను కలిగించాయి. పలు దేశాలు అందించే మానవతా సహాయం ఎలాంటి ఆటంకాలు లేకుండా బాధితులకు చేరటంలో అనేక అవరోధాలు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం అరకొర సహాయం వారికి ఏ మాత్రం సరిపోవడం లేదు. ఐక్యరాజ్యసమితి విభాగాలు, ఇతర దేశాలు తమకు తోచిన సహాయం చేస్తున్నాయి. ఆహారం, మెడిసిన్, పాలు, దుస్తులు, నీరు, పెట్రోలు, ఇతర నిత్యవసర వస్తువులు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నాయి. మన భారతదేశం కూడా తనవంతు సహాయం నిండుమనసుతో చేస్తుంది. యుద్ధ మారణకాండను చూసి ప్రపంచ ప్రజల సానుభూతి వెల్లువలా గాజా బాధితుల పక్షాన నిలిచింది. ఇజ్రాయెల్ జనవాసాలపై, ఆస్పత్రులపై, స్కూళ్లపై విచక్షణారహితంగా బాంబుల వర్షం కురిపించటాన్ని ప్రపంచ ప్రజలు ర్యాలీలు నిర్వహిస్తూ తమ నిరసనను తెలుపుతున్నారు. యుద్ధం పూర్తిగా ఆగిపోవాలి. ఇజ్రాయెల్ ఆగడాలను పూర్తిగా బలపరుస్తున్న అమెరికా, ఇతర ఐరోపా దేశాలు తమ దృష్టి కోణాన్ని మార్చుకోవాలి. గాజాలో శాశ్వత శాంతికోసం ఇజ్రాయెల్‌పై తమ ఒత్తిడిని పెంచాలి. ఇజ్రాయెల్‌పై యుద్ధ నేరారోపణలను చేయాలి అని వారి స్వదేశ పౌరులు ప్రదర్శనల ద్వారా వారి ప్రభుత్వాలను డిమాండు చేస్తున్నాయి. అలాగే హమాస్, ఇజ్రాయెల్‌పై చేసిన అమానుష, ఆకస్మిక దాడులను జరిపి మారణకాండను, కిడ్నాపింగ్‌లను కూడా బలంగా ప్రపంచ దేశాలు ఎలాంటి శషభిషలు లేకుండా ఖండించాలి. దానితోపాటు ఈ దాడులకు గత 76 యేళ్లుగా ఇజ్రాయెల్ పాలస్తీనా ప్రజల పట్ల అనుసరించిన అక్రమ నిర్బంధాలు, అణచివేతలే కారణమన్న సత్యాన్ని కూడా ప్రపంచ ప్రజలకు ఆదేశాలు ప్రకటించాలి. గడిచిన చరిత్ర తేటతెల్లగా ప్రపంచం ముందు ఉంది. చరిత్రను ఎవరు వక్రీకరించినా నిజాలు దాగవు. సత్యాన్ని ఎవరు ఎన్ని రకాలుగా తమ మీడియాల శక్తి ద్వారా మసిబూసి మారేడు కాయ చేయాలన్నా అది నేటి ఆధునిక యుగంలో అసాధ్యం. సత్యాన్ని ప్రకటించడానికి అదేశాలకు ధైర్యం, నిజాయితీ కావాలి. తమ దేశాల ఆర్థిక ప్రయోజనాల కోసం ఆ దేశాలు ఇజ్రాయెల్‌ను బలపరుస్తున్నాయనేది ప్రపంచానికి తెలుసు. మొదటి నుంచి అమెరికా ప్రపంచ దేశాలపై తన గుత్తాధిపత్యం కోసం నాటో కూటమి ద్వారా చేస్తున్న ప్రయత్నాలు ప్రపంచానికి తెలిసిందే. ఇందులో దాపరికం లేదు. ఇజ్రాయెల్‌ను బలపర్చడంలో నాటో కూటమి ఆర్థిక సామ్రాజ్య విస్తరణనే కారణం.యుద్ధ విరమణ సంధికాలం ముగిసిన వెంటనే తమ సైన్యం గాజాను తిరిగి చెరపడతామని, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చేసిన ప్రకటన ఆయన తన కర్కశత్వాన్ని,కౄరత్వాన్ని, మరోసారి వెల్లడిచేశారు. ఈ యుద్ధోన్మాది ప్రకటన పశ్చిమాసియాతోపాటు ప్రపంచ శాంతి సుస్థిరతకు కూడా తీవ్రంగా చేటుచేస్తాయి. ఈ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే, వాస్తవాలను విస్మరిస్తే ప్రపంచానికే ప్రమాదం. ఈ పరిస్థితులు మరింతగా దిగజారకుండా ఉండాలంటే మరో ప్రపంచ యుద్ధం జరగకూడదనుకుంటే తాత్కాలిక ఒప్పందాలు లాంటి కంటితుడుపు చర్యలు సరిపోవు. గాజాలో మారణకాండ పూర్తిగా ఆగిపోవాలి. తక్షణం యుద్ధ విరమణ పూర్తిస్థాయిలో జరగాలి. మొన్న స్పెయిన్‌లో ఈయూ, అరబ్, ఉత్తర ఆఫ్రికా దేశాలు పిలుపిచ్చినట్లు ఇజ్రాయెల్ తన యుద్ధోన్మాదాన్ని తక్షణం విరమించాలి.గాజా పునర్నిర్మాణానికి, శాంతికి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రపంచదేశాల సహకారం అవసరం. ఈ విషయంలో అమెరికా, నాటో కూటమి కూడా మానవత్వంతో ముందుకు రావాలి. ●

# బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడమే మార్గం!

ఎస్. కిష్టయ్య

ఇష్టం లేని పనిని వివిధ కారణాల వల్ల బలవంతంగా చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేయడమే బానిసత్వం. పిల్లలతో బలవంతంగా పనిచేయించుకోవడం, బలవంతపు పెళ్లిళ్లు, ఇళ్లల్లో వెట్టిచాకిరి, వ్యవసాయ కూలీలు, పిల్లలను అమ్మడం, ఇటుక బట్టీలు, బలవంతపు పడుపు వృత్తి,పిల్లల అక్రమ రవాణా లాంటి వివిధ రూపాలలో బానిసత్వం కనిపిస్తున్నది. భయపెట్టి హింసించి, మోసగించి, బెదిరించి వివిధ రకాలుగా శ్రమదోపిడీ జరగడం అనునిత్యం జరుగుతున్నదే. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి జరిగితే తప్ప పరిష్కారం లేదని విజ్ఞుల భావన. ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధిలేక బాలకార్మికులుగానే ఉండిపోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడిపడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్తోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు.వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు.కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి, వెట్టిచాకిరి చేస్తున్న బాలలకు విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగంలోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసిపిల్లల బంగారు కలలు చెదిరిపోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత



పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించకపోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజ్యాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగచేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించుకోవడం అపరాధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో గనులలో ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని శక్తికి మించిన పనులలో నియమించరాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియమించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలా మంది పిల్లలు బాలకార్మికులుగానే మిగిలిపోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈ నాటికీ ఫలించని కలగానే మిగిలిపోతున్నది. ప్రపంచ బాలకార్మికుల్లో మూడో వంతు మంది మనదేశంలోనే ఉన్నారని ఒకఅంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఐదు నుండి పదిహేను సంవత్సరాలలోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మానివేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండుగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబరు 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత యేటా ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తూనే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడంలేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి,నిర్బంధప్రాథమిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది.ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవగాహన కల్పించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధారపడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి. ●

### అమెరికాలో ఘోరం: భారతీయ విద్యార్థిని బంధించి..

# పైపులతోకొట్టి హింసించిన దుండగులు




**వాషింగ్టన్, డిసెంబరు 1 :** అమెరికాలో కొన్ని నెలల పాటు కొందరు వ్యక్తుల చేతిలో తీవ్ర హింసలకు గురైన భారత విద్యార్థిని పోలీసులు రక్షించారు. ఏడు నెలలపాటు తీవ్ర వేదనకు గురైన ఒక భారతీయ విద్యార్థిని తాజాగా అమెరికా పోలీసులు రక్షించారు. అతడిని బంధించి మూడు ఇళ్లలో బలవంతంగా పని చేయించారని, కనీసం అతడికి బాత్రూమ్ సదుపాయం లేకుండా వేదనకు గురిచేశారని గుర్తించారు. పీవీసీ పైపులతో అతడిని శారీరకంగా హింసించినట్లు తెలుస్తోంది. మిస్సోరి రాష్ట్రంలోని సెయింట్ చార్లెస్ కౌంటీలో జరిగిన ఈ ఘటనలో పోలీసులు ముగ్గురు వ్యక్తుల్ని అరెస్టు చేశారు. వారిపై కిడ్నాప్, మానవ అక్రమ రవాణా, దాడి వంటి నేరాభియోగాలు మోపారు. ప్రస్తుతం బాధితుడిని రక్షించిన పోలీసులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడు వెల్లడించిన వివరాలు, కోర్టు పత్రాల ప్రకారం బాధితుడి పేరును పోలీసులు బయటకు వెల్లడించలేదు. అతడు మిస్సోరి యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో చదువుకునేందుకు ఎన్నో ఆశలతో గతేడాది అమెరికా వచ్చాడు. ఈ ఏప్రిల్‌లో సదరు విద్యార్థిని నిందితుడు వెంకటేశ్ ఆర్ సత్తారు తన ఇంటికి తీసుకువచ్చాడు. వారిద్దరూ బంధువులు కూడా. ఆ తర్వాత నుంచి బలవంతంగా ఇంటి పనులు చేయించడం మొదలు పెట్టాడు. రోజంతా పనిచేయాల్సి వచ్చేదని బాధితుడు తెలిపాడు. సత్తారు తన ఐటీ సంస్థతోపాటు అతడికున్న మూడు ఇళ్లలో కూడా పనులు చేయించేవాడు. గత ఏడు నెలలుగా అతడిని ఒక బేస్‌మెంట్‌లో బంధించారు. అక్కడే కాంక్రీట్ ఫ్లోర్‌పైనే నిద్రించాల్సి వచ్చేది. అక్కడ కనీసం బాత్రూమ్ సదుపాయం లేదని ఆ అభియోగాలను బట్టి తెలుస్తోంది. కేవలం మూడు గంటలు మాత్రమే నిద్రపోనిచ్చేవారని, సరిగా తిండి కూడా పెట్టలేదని బాధిత విద్యార్థి తెలిపాడు. బంధించి కూడా తనపై సిసికెమెరాల ద్వారా నిఘా పెట్టారన్నాడు. ఇచ్చిన పని సరిగా చేయకపోతే, ముగ్గురు నిందితులు అతడిని తీవ్రంగా కొట్టేవారు. కొన్నిసార్లు దుస్తులు తీయించి, ఒళ్లంతా కుళ్లబొడిచేవారు. ఎలక్ట్రిక్ వైర్లు, పివిసి పైపులతో దాడి చేసేవారు. అతడి ఒంటిపై గాయాలున్నాయని, పలుచోట్ల ఎముకలు చిట్లాయని, ఇదొక అమానవీయ ఘటన అని కోర్టు పత్రాల్లో అధికారులు పేర్కొన్నారు. 911 వచ్చిన ఫోన్ కాల్ ద్వారా పోలీసులు సత్తారు ఇంటికి వెళ్లారు. అయితే వారిని లోపలికి రానివ్వలేదు. అదే సమయంలో బేస్‌మెంట్ నుంచి బాధిత విద్యార్థి పరిగెత్తుకొచ్చాడని, అప్పుడు అతడు ఒంటినిండా గాయాలతో, వణుకుతూ కనిపించాడని వెల్లడించారు. సత్తారుతోపాటు మిగతా ఇద్దరు నిందితులు నిఖిల్‌వర్మ, శ్రావణ్ వర్మ తన స్టూడెంట్ వీసా కోసం సహకరిస్తున్నారని భావించానని, అయితే వారు తన పత్రాలను ధ్వంసం చేశారని ఆ విద్యార్థి ఆరోపించాడు.

సత్తారు ధనవంతుడని, భారత్‌లోని రాజకీయ నేతలతో సంబంధాలున్నట్లు చెప్పాడు. అతడు ఒక రింగ్‌లీడర్ అని పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం అతడిపై మానవ అక్రమ రవాణాకు దోహదం చేసేలా పత్రాలను దుర్వినియోగం చేస్తున్నాడనే అభియోగాలను మోపారు.

# భారత్‌లోనే కర్బన ఉద్గారాలు తక్కువ

## కాప్28 సదస్సులో మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ, డిసెంబరు 1 :** ప్రపంచవ్యాప్తంగా కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు సమిష్టికృషితో ముందుకురావాల్సి ఉందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రీన్‌క్రెడిట్ కార్యాచరణ అనేది సాధ్యం అవుతుందని, కర్బన ఉద్గారాల తగ్గింపులో ప్రజలభాగస్వామ్యం కూడా అనివార్యమన్నారు. దుబాయిలో జరిగిన కాప్28 వాతావరణ సదస్సులో ప్రధానిమోడీ ప్రసంగించారు. జనాభా తక్కువ ఉన్న ఇతర దేశాలతోపోలిస్తే భారత్‌లో కర్బన ఉద్గారాలు అత్యంత తక్కువ అని అన్నారు. ప్రపంచ జనాభాలో 17శాతంగా భారత్ జనాభా ఉందని, ప్రపంచస్థాయి కర్బన ఉద్గారాల విడుదలలో భారత్ వాటా కేవలం నాలుగుశాతం మాత్రమేనన్నారు. ఎన్డీసీ లక్ష్యాల సాధనలో భారత్ శరవేగంగా ముందుకు వెళుతోందన్నారు. శిలాజ ఇంధన లక్ష్యాలను గడువుకు తొమ్మిదేళ్ల ముందే సాధించామని ప్రధానిమోడీ అన్నారు. గతశతాబ్దంచేసిన తప్పులను సవరించుకునేందుకు మనకు ఎంతో సమయం లేదని, ప్రతి దేశం కూడా ఇందుకోసం ఎన్డీసీ లక్ష్యసాధనకోసం శరవేగంగా ముందుకు కదలాలని సూచించారు. కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్(కాప్)అనేది ఐక్యరాజ్య సమితి పరానయవరణ పరిరక్షణ, వాతావరణలో మార్పులపై చేసే కార్యాచరణను రూపకల్పనలో నిర్ణయాత్మక మండలిగా పనిచేస్తోంది. పర్యావరణ మంత్రిత్వశాఖ ఇప్పటికే భారత్‌లో సానుకూలథృకృథంతో ముందుకు పోతున్నట్లు మోడీ తెలిపారు. జీవనశైలి పర్యావరణ ఉద్యమాన్ని నడపించేందుకు మోడీ 2021లోనే స్వయంగాప్రకటన చేసారు. ఎన్డీసీ నిర్ణయించిన భూతాపం కట్టడికి భారత్ ముందుగానే కృషిని ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా భూతాపం 1.5 డిగ్రీలు సెల్సియస్‌గా ఉండేవిధంగా కృషిజరగాలని ఎన్డీసీ నిర్ణయించింది. ఈ సదస్సులో మోడీతోపాటు కాప్ 28 అధ్యక్షుడు సుల్తాన్ అల్‌జబేర్, సమితి వాతావరణ మార్పుల కమిటీ అధ్యక్షుడు సైమన్ స్టీల్‌కూడా పాల్గొన్నారు. సంపన్న దేశాలు తమ వద్ద ఉన్న సాంకేతికపరిజ్ఞానాన్ని ఇతర దేశాలకు అందించాలని, దీనివల్ల వాతావరణ మార్పులపై అన్ని దేశాలు సమిష్టికృషి చేసేందుకు వీలుకలుగుతుందనిమోడీ నొక్కిచెప్పారు.

# మహిళా శక్తిని తొక్కిపెడుతున్న ఆర్‌ఎస్‌ఎస్

## కేరళలో వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ



**వాయనాడు, డిసెంబరు 1:** బిజెపీ సైద్ధాంతిక గురువు ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పుడూ కూడా రాజకీయాల్లో మహిళలు ఎదగాలనికోరుకోలని, అధికారంలో మహిళల భాగస్వామ్యాన్ని వ్యతిరేకించిందని రాహుల్ గాంధీ అన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ అయితే అధికారంలో మహిళల భాగస్వామ్యం పెరగాలని ముందునుంచీ కోరుకుంటున్నదని పేరొనకన్నారు. వచ్చే పదేళ్లలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పదిశాతం మహిళలకు కేటాయిస్తుందని అన్నారు. కేరళ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించినసదస్సులో రాహుల్ మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ మొత్తం చరిత్రలో మహిళల భాగస్వామ్యం కోరుకున్న దాఖలాలులేవని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ విభాగాల్లోని వివిధ పదవుల్లోకి మహిళలను ఇప్పటివరకూ అనుమతించలేదన్నారు. తాను ఇదే ప్రస్తావనకు తెస్తే ఆర్‌ఎస్‌ఎస్ నాయకత్వం తమకు మహిళా విభాగాలూ ఉన్నాయని చెప్పారని గుర్తుచేసారు. అయితే వారికి ఇలాంటి మహిళా సంఘాలు ఉన్నాయా అన్నది కాదని, ఆర్‌ఎస్‌ఎస్ అధికారపదవుల్లో మహిళల భాగస్వామ్యం ఉన్నదా అన్నదే ప్రశ్నిస్తున్నామని రాహుల్ అన్నారు. తమ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా వచ్చే పదేళ్లలో కనీసం 50 శాతం మంది మహిళలు ముఖ్యమంత్రులు కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పార్టీకి ఇదొక మంచి లక్ష్యమని లక్ష్యసాధనకు కృషిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నేటినుంచి పదేళ్లలోపే ఈ లక్ష్యం సాధనకు కార్యోన్ముఖం అవుతుందన్నారు. ప్రస్తుతం మనకు ఒక్కరు కూడా మహిళా ముఖ్యమంత్రి లేరని అయితే కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహిళా నేతల్లో మంచి లక్షణాలున్నవారున్నారని, వారికి ముఖ్యమంత్రి అయ్యే సాధన సంపత్తి కూడా మెండుగా ఉందన్నారు.

# గాజాపై ఇజ్రాయెల్ కృత్రిమమేధతో టార్గెట్ల ప్రయోగం



**గాజా(పాలస్తీనా), డిసెంబరు 1:** ఇజ్రాయెల్, పాలస్తీనా హమాస్ మధ్య జరుగుతున్న పోరాటంలో గాజా ప్రాంతం నలిగిపోతోంది. వారం రోజుల తర్వాత మళ్లీ ఇజ్రాయెల్ కాల్పులు, బాంబుదాడులు ముమ్మరం కావడంతోప్రజలు భీతిల్లిపోతున్నారు. రెండు నెలలుగా జరుగుతున్న పోరాటంలో ఇప్పటివరకూ 14 వేలమంది వరకూ చనిపోయినట్లు తెలుస్తోంది ఇజ్రాయిల్ గాజాపై వైమానిక దాడులకు పూనుకోవడంతో అనేకమంది సమిధలుగా మారిపోతున్నారు. అటు భూమిపై నుంచి గగనతలం మీదునుంచి కూడా దాడులు నిర్వహించడంతో గాజా వాసులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. 11రోజుల పోరాటంలో కూడా ఫస్ట్ కృత్రిమ మేధ వార్‌'గా పిలుస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధంలో ఇజ్రాయిల్ రక్షణశాఖ మొత్తం కృత్రిమ మేధను వినియోగిస్తోంది. టార్గెట్లను ఎంచుకునేందుకు ఎఐఎంతో ఉపకరిస్తోందని చెపుతోంది. గాస్పెల్, ఆల్కెమిస్ట్, డెప్త్ ఆఫ్ విజ్‌డమ్ వంటి వ్యవస్థలను ఇందుకోసం వినియోగించింది. గాస్పెల్ వనయవస్థలో ఆటోమేటిక్ ఆయుధాలు లక్ష్యం ఛేదించేందుకు శరవేగంగా కదులుతాయి. ఇజ్రాయిల్ డిఫెన్స్ పరంగా చూస్తే ఇప్పటికే 27 రోజుల్లో 12వేల టార్గెట్లు ఛేదించామని చెపుతోంది. సగటున రోజుకు 444 టార్గెట్లు ఛేదించామని వెల్లడించింది. హమాస్‌వేట కోసం, హమాస్ స్థావరాలకోసం కూడా ఈ గాస్పెల్ టార్గెట్లనే వినియోగిస్తోంది. 30వేలనుంచి 40వేలమందివరకూ సందేహాస్పద మిలిటెంట్లు ఉన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ డేటా విభాగం అనుమానిస్తోంది. వీరందరినీ అంత మొందించడమే లక్ష్యంగా ఇపుడు ఇజ్రాయిల్ గాస్పెల్ ఎఐ వ్యవస్థను వినియోగిస్తోంది. గతంలో ఇజ్రాయిల్ ఏరోస్పేస్ ఇం డస్ట్రీస్‌కు మ్యాట్రిక్స్ డిఫెన్స్ భాగస్వా మ్యంతో కృత్రిమ మేధ టూల్స్ అభివృద్ధి చేసారు. టార్గె ట్లను అవే ఎంపిక చేసుకుని లక్ష్యాలను చేధి స్తుంటాయి. స్పైస్ బాంబుల్లోకి ఇప్పటికే రాఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ కృత్రిమ మేధనుచొప్పించింది. బాంబుల విభాగంతోపాటు నిఘాకోసం వినియోగించి అన్ని టెక్నాలజీల్లోను కృత్రిమమేధను అమలు చేస్తోంది.



**భువనేశ్వర్,డిసెంబరు1:**ఒడిశాలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. కియోంఝర్ జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఆగి ఉన్న ట్రక్కును వేగంగా దూసుకొచ్చిన వ్యాన్ ఢీకొట్టడంతో

## ఒడిశాలో ఘోరప్రమాదం, ఎనిమిది మంది మృతి

ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. 20వ జాతీయ రహదారి బలిజోడి గ్రామ సమీపంలో ఉదయం ఐదు గంటలకు ఈప్రమాదం జరిగింది. ఈఘటనలో 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. వీరిలో ముగ్గురిపరిస్థితి విషమంగా ఉండటంతో కలకత్తా ఆసుపత్రికితరలించారు.ప్రమాదంధాటికిజీపు ముందుభాగం నుజునుజ్జుఅయింది. ప్రమాదానికి కారణమయిన వ్యాన్‌డ్రైవర్ పరారీలో ఉన్నాడు. ఆతని కోసం గాలిస్తున్నారు. ఘటగావ్‌లో ఉన్న మాతాతారిణి ఆలయానికి వెళుతుండగా ఈప్రమాదం జరిగిందన్నారు.మృతుల్లో ముగ్గురు మహిళలున్నారని వారంతాగంజాం జిల్లాలోని పొడమరి గ్రామానికి చెందినవారని అన్నారు. బాధితుల్లో పలువురు మాజీ రాజ్యసభ సభ్యుడురేణు బాలప్రధాన్ బంధువులు ఉన్నారని పోలీసులు చెప్పారు.



### కైలాస దేశంతో ఒప్పందం..

# పరాగ్వేలో కీలక అధికారి పదవికి గండం!

**బ్యూనస్ ఎయిర్స్, డిసెంబరు 1:** వివాదాస్పద స్వామిజీ నిత్యానంద మళ్లీ వార్తల్లో నిలిచారు. ఆయన స్థాపించిన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాసతో ఒప్పందం చేసుకున్నందుకు పరాగ్వే వ్యవసాయ శాఖమంత్రి పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఇదే తరహాలో నిత్యానంద దక్షిణ అమెరికాలోని పలువురు ప్రభుత్వాధికారులను తప్పుదోవ పట్టించినట్లు సమాచారం. ఈ యేడాది మొదట్లో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస ప్రతినిధులు జెనీవాలో నిర్వహించిన ఐరాస సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కైలాసతో దౌత్యసంబంధాల ఏర్పాటుకు కృషి చేస్తానని అంతర్జాతీయ వేదికలపై కైలాసదేశ సార్వభౌమత్వానికి గుర్తింపు లభించేలా మద్దతు ఇస్తామని పరాగ్వే వ్యవసాయ మంత్రిత్వశాఖలోని ముఖ్యఅధికారి ఆర్నాల్డ్ చమర్రో ఓ ప్రకటనపై సంతకం చేశారు. అయితే దీనిపై పరాగ్వేలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. మరోవైపు ఇదో కుంభకోణమని ఆరోపిస్తూ నెటిజన్లు సామాజిక మాధ్యమాల్లో తూర్పా పట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆర్నాల్డ్ తన పదవికి రాజీనామా చేశారు. అమెరికా, కెనడాకు చెందిన స్థానిక నాయకులతో కూడా కైలాస ప్రతినిధులు ఇదే తరహాలో పలు ఒప్పందాలు చేసుకున్నట్లు సమాచారం. ఈ ప్రకటన గురించి ఆర్నాల్డ్ చమర్రో స్థానిక వార్తాసంస్థతో మాట్లాడుతూ 'యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస ఎక్కడుందో నాకు తెలియదు. మౌలిక సదుపాయాలు, నీటి పారుదలకు సంబంధించి పరాగ్వేకు సాయం చేస్తామని కైలాస ప్రతినిధులు ముందుకు రావడంతో నేను ప్రకటనా పత్రాలపై సంతకం చేశాను' అని తెలిపారు.మరోవైపు పరాగ్వేలోని స్థానిక మున్సిపాలిటీలతో చేసుకున్న ఒప్పందాలకు సంబంధించిన ప్రతులను కైలాస సామాజిక మాధ్యమ ఖాతాల్లో ఉంచడంతో దానిపై తీవ్ర దుమారం చెలరేగింది. గతంలో అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలోని నెవార్క్ నగర యంత్రాంగాన్ని కూడా కైలాస ప్రతినిధులు ఇదే తరహాలో మోసం చేశారు. ఈ మేరకు నెవార్క్ నగర యంత్రాంగం ఒక ప్రకటన విడుదల చేసింది.


నిత్యానంద భారత్‌లో అత్యాచారం సహా వివిధ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే ఆయన 2019లో దేశం విడిచి పారిపోయారు. తర్వాత ఈక్వెడార్ సమీపంలోని ఓ ద్వీపంలో ఉన్నట్లు ఇంటర్‌పోల్ వర్గాలు తెలిపాయి. ఆ ద్వీపానికే యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస అని పేరు పెట్టి తనను తాను ప్రధానిగా ప్రకటించుకున్నారు. కైలాసకు సొంతంగా డాలర్, రిజర్వ్ బ్యాంకు, జెండా, పాస్‌పోర్టును తీసుకొచ్చారు. అనంతరం కైలాస ప్రతినిధిగా చెబుతూ విజయప్రియ నిత్యానంద అనే మహిళ ఈ యేడాది ఫిబ్రవరిలో జెనీవాలో జరిగిన ఐరాస సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ నిత్యానందను భారత్ వేధిస్తోందని ఆరోపించారు.

# మణిపూర్‌లో భారీ చోరీ రూ.18.85కోట్లు దోచుకెళ్లిన సాయుధ దుండగులు


**ఇంఫాల్,డిసెంబరు 1 :** గత కొన్ని నెలలుగా రెండు జాతుల మధ్య నెలకొన్న ఘర్షణలతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో భారీ చోరీ జరిగింది. గత కొన్నినెలలుగా రెండు జాతుల మధ్య నెలకొన్న ఘర్షణలతో అట్టుడు కుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో భారీ చోరీ జరిగింది. ఉఖ్రుల్ జిల్లాలలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో దుండగులు కోట్ల కొద్దీ నగదు దోచుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బ్యాంక్ మేనేజర్, సిబ్బంది రోజు లావాదేవీలు, డిపాజిట్ కార్యకలాపాలను ముగించారు. కస్టమర్లు లోపలికి రాకుండా బ్యాంకు బయట ఉన్న మెయిన్ డోర్‌ను మూసేసి లోపల పనిచేసుకుంటున్నారు. ఆ సమయంలో సుమారు 10 మంది గుర్తు తెలియని సాయుధ దుండగులు అకస్మాత్తుగా లోపలికి ప్రవేశించారు. స్ట్రాంగ్ రూమ్ దగ్గర విధుల్లో ఉన్న బ్యాంక్ మేనేజర్, సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేశారు. అనంతరం బ్యాంకులో ఉన్న రూ.18.85కోట్ల నగదును దోచుకుని అక్కడి నుంచి ఉడాయించారు. ఈ దొంగతనానికి సంబంధించిన దృశ్యాలు బ్యాంకులోని సీసీటీవీ ఫుటేజ్‌లో నిక్షిప్తమయ్యాయి. దుండగులు ఏకే రైఫిల్స్ సహా పలు ఆయుధాలతో లోపలికి ప్రవేశించినట్లు సీసీటివిలో రికార్డయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దుండగుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, మే3న జాతి ఘర్షణలు చెలరేగిన తర్వాత మణిపూర్ రాష్ట్రంలో ఇది మూడో భారీ బ్యాంకు దోపిడీ ఘటన కావడం గమనార్హం.

# ఎక్కువ మంది పిల్లల్ని కనండి..

## రష్యన్ మహిళలకు పుతిన్ విజ్ఞప్తి



**మాస్కో,డిసెంబరు 1 :** రాబోయే రోజుల్లో రష్యా జనాభా పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలని దేశ మహిళలను అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విజ్ఞప్తి చేశారు. రష్యా రాజధాని మాస్కోలో జరిగిన వరల్డ్ రష్యన్ పీపుల్ కౌన్సిల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ 1990 నుంచి రష్యాలో జననాల రేటు పడిపోయిందని, ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి సుమారు మూడు లక్షలకు పైగా ప్రాణనష్టం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో రష్యా జనాభాను పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలని దేశ మహిళలను కోరారు. పాత తరంవారు నలుగురు, ఐదుగురు పిల్లల్ని కనడం వల్ల మన సమాజం బలంగా ఉంది. మన అమ్మమ్మలు, నానమ్మలకు ఏనిమిది మంది పిల్లలు ఉండేవారనే విషయాన్ని గుర్తుంచుకోండి. ఈ సంప్రదాయాన్ని మనం కాపాడుకుందాం. పెద్ద కుటుంబాలుగా ఉండటం అనేది దేశంలో ప్రామాణికంగా మారాలి.కుటుంబం అనేది కేవలం సమాజానికి పునాది మాత్రమే కాదు. ఆధ్యాత్మికతకు, నైతికతకు నిదర్శనం. భవిష్యత్తు తరాలు రష్యా జనాభాను పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. ఇది ప్రపంచంలో రష్యాని బలోపేతం చేస్తుంది అని పుతిన్ తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇరువైపులా సుమారు లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని బ్రిటన్ రక్షణ మంత్రిత్వ శాఖ అంచనా వేస్తోంది. సుమారు ఎనిమిది నుంచి తొమ్మిది లక్షల మంది సాధారణ పౌరులు దేశం వీడి ఉంటారని 'రష్యా పాలసీ గ్రూప్' తెలిపింది. మరోవైపు ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా పలు పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షల కారణంగా రష్యా తీవ్రమైన కార్మికుల కొరతను ఎదుర్కొంటోంది. ఇది ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనానికి కారణమవుతోందని అంతర్జాతీయ ఆర్థికరంగ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



# ఆహ్వానం అందక.. అరగంటపాటు విమానం డోర్ వద్దే నిల్చున్న అధ్యక్షుడు!

**దోహా,డిసెంబరు 1 :** జర్మనీకి ఖతార్ నుంచి దౌత్యపరమైన ఎదురు దెబ్బ తగిలింది. అయితే, అది ఉద్దేశపూర్వకంగా జరిగిందా? లేదా తెలియాల్సి ఉంది. విదేశీ నేతలకు వారి స్థాయి ప్రకారం ప్రొటోకాల్ స్వాగతం ఉంటుంది. ఇందుకోసం ముందస్తు ఏర్పాట్లు ఉంటాయి. అయితే ఇటీవల ఖతార్ పర్యటనకు వెళ్లిన జర్మనీ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ స్టీన్ మీర్‌కు ఇదే విషయంలో చేదు అనుభవం ఎదురైంది. అందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇటీవల జర్మనీ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ ఖతార్ రాజధాని దోహాకు వెళ్లారు. అయితే, ఆ సమయంలో విమానం వద్ద ఆయన్ను ఆహ్వానించేందుకు ఖతార్ అధికారులు ఎవరూ లేరని మీడియా కథనాలు వెలువడ్డాయి. దాంతో వాల్టర్ విమానం డోర్ వద్దే ఆగిపోయారు. అర్థ గంట పాటు చేతులుకట్టుకొని అక్కడే నిల్చుండిపోయారు. అయితే అప్పటికే అక్కడ ఖతార్‌లోని జర్మనీ దౌత్యవేత్తతో పాటు గౌరవవందనం ఇవ్వడానికి సిబ్బంది సిద్ధంగానే ఉన్నప్పటికీ ఈ పరిస్థితి ఎదురైంది. ఖతార్ విదేశాంగ శాఖకు చెందిన మంత్రి ఒకరు వచ్చే వరకు జర్మనీ అధినేత ముందడుగు వేయలేదు. దీని తర్వాత కూడా ఆయన అనుకున్న సమయానికే వాల్టర్.. ఖతార్ పాలకుడు షేక్ తమీమ్ బిన్ హమాద్ అల్‌థనీతో భేటీ అయ్యారు. కేవలం మూడుగంటలపాటు జరిగిన పర్యటనలో ఆయన హమాస్ చెరలో ఉన్న జర్మనీ పౌరుల గురించి ప్రధానంగా చర్చించారు. వారి విడుదలకు ఖతార్ తన వంతు కృషి చేస్తుందని అనుకుంటున్నాను. క్లిష్టమైన చర్చల సమయంలో.. ఎవరూ హామీలు ఇవ్వలేదరు అని భేటీ అనంతరం మీడియాతో అన్నారు. అక్టోబర్ 7వ తేదీన హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి జరిపి 240 మందిని బందీలుగా తీసుకెళ్లింది. వారిలో ఇజ్రాయెల్ వాసులతోపాటు విదేశీయులు కూడా ఉన్నారు. గాజాలో ఇజ్రాయెల్ కాల్పుల విరమణ, బందీల విడుదలకు ఖతార్ రెండు వర్గాల మధ్యవర్తిత్వం చేస్తోంది. ఈ క్రమంలో తమదేశీయులు విడిపించుకునేందుకు వాల్టర్ ఖతార్ వచ్చారు. అయితే, ప్రస్తుత పరిణామం షెడ్యూల్ లోపంవల్లా? లేక ఉద్దేశపూర్వకమా? అనేది స్పష్టత లేదు.

# బెంగళూరులో 44 స్కూళ్లకు బాంబు బెదరింపులు

**బెంగళూరు,డిసెంబరు 1:** బెంగళూరులో పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. రెండు విడతలుగా ఈ బెదిరింపులు రావడం సంచలనంగా మారింది. కర్ణాటక రాజధాని



బెంగళూరులోని పదుల సంఖ్యలో పాఠశాలలకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయని పోలీసులు తెలిపారు. పాఠశాలల్లోనే బాంబులు పెట్టామని సదరు ఈ మెయిళ్లలో పేర్కొనడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వణికిపోయారు. నేటి ఉదయం తొలుత ఏడు ప్రైవేటు స్కూళ్లకు ఈ బెదిరింపు మెయిళ్లు రాగా ఆ తర్వాత కొద్దిసేపటికే మరికొన్ని విద్యాసంస్థలకు అదే తరహాలో బెదిరింపులు వచ్చాయి. తొలుత ఆ సంఖ్య15 అని ఉండగా తర్వాత 44కు చేరింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులను పాఠశాలలను నుంచి బయటకు పంపించారు. తర్వాత వారు బాంబుస్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. వైట్‌ఫీల్డ్, కొరెమంగళ, బసవేశ్వరనగర్, యెళహంక సదాశివకుమార్‌లోని పాఠశాలలకు ఈ బెదిరింపులు వచ్చాయి. ఒక స్కూల్ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాసానికి అతి సమీపంలోని పాఠశాలకు కూడా ఈ మెయిల్ రాగా .. ఆయన స్వయంగా అక్కడకు వెళ్లి దానిని పరిశీలించారు. ఈ క్రమంలో ఒక పాఠశాల విద్యార్థి తల్లిదండ్రులకు అడ్వైజరీ జారీ చేసింది.ఎఈ రోజు మన పాఠశాల అనూహ్య పరిస్థితిని ఎదుర్కొంది. గుర్తు తెలియని వర్గాల నుంచి ఒక మెయిల్ వచ్చింది. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని.. తక్షణమే వారిని ఇళ్లకు పంపివేయాలని నిర్ణయించుకున్నా అని పేర్కొంది. గత ఏడాది కూడా బెంగళూరులోని ఏడు పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. అయితే, తర్వాత అవి నకిలీ బెదిరింపులే అయి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే ఈ మెయిళ్లు పంపిన వారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు బెదిరింపులు వచ్చిన పాఠశాలల సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తోంది.



# సిబిఎస్ఇ 10,12వ తరగతి ఫలితాల్లో మార్కుల డివిజన్ ప్రకటించం: బోర్డు

**న్యూఢిల్లీ,డిసెంబరు 1 :** 10,12వ తరగతి పరీక్షల ఫలితాల్లో మార్కులకు సంబంధించి ఎటువంటి డివిజన్లు/డిస్టింక్షన్ తాము కేటాయించమని సెంట్రల్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ స్పష్టం చేసింది. మార్కుల శాతాన్ని కూడా పేర్కొనమని స్పష్టం చేసింది.ఒకవేళ ఐదుకంటే ఎక్కువ సబ్జెక్టులను ఎంచుకున్న విద్యార్థుల విషయం కూడా వారు తర్వాత చేరాలనుకున్న ఉన్నత విద్యాసంస్థలు/కంపెనీలే వాటిలో ఉత్తమ పరిగణనలోకి తీసుకొని నిర్ణయం వెలువరిస్తాయని పేర్కొంది. ప్రస్తుతం సీబీఎస్ఇ మార్కులు, పొజిషనల్ గ్రేడ్‌లు ఇస్తున్న విషయం తెలిసిందే. బోర్డు పరీక్షల్లో మార్కుల శాతాన్ని గణించే విధానం గురించి తెలియజేయాలంటూ కొందరు విద్యార్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై సీబీఎస్ఈ పైవిధంగా స్పందించింది. ఫలితాల్లో భాగంగా ఎటువంటి డివిజన్, డిస్టింక్షన్ లేదా మార్కుల శాతాన్ని ప్రకటించం. ఒకవేళ విద్యార్థి ఐదుకంటే ఎక్కువ సబ్జెక్టులను ఎంచుకున్నట్లయితే వాటిలో ఐదు ఉత్తమ సబ్జెక్టులను గుర్తించడంపై సదరు ఇన్‌స్టిట్యూట్ లేదా నియామక సంస్థ నిర్ణయం తీసుకోవచ్చు అని సీబీఎస్ఈ ఎగ్జామినేషన్ కంట్రోలర్ సన్యమ్ భరద్వాజ్ పేర్కొన్నారు. మార్కుల శాతాన్ని లెక్కించడం, ప్రకటించడం లేదా వెల్లడించడం వంటివి బోర్డు చేయదని భరద్వాజ్ స్పష్టం చేశారు. ఉన్నత విద్యా లేదా ఉద్యోగ సమయంలో ఒకవేళ మార్కుల శాతం అవసరమైతే సదు ఇన్‌స్టిట్యూట్/నియామక సంస్థ వాటిని గణించుకోవచ్చన్నారు. ఇక మెరిట్‌టిస్ట్ ప్రకటించే విధానానికి బోర్డు గతంలోనే స్వస్తి చెప్పిన విషయం తెలిసిందే.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




# అర్హతే ప్రామాణికంగా అందరికీ సంక్షేమం

## : హోం మంత్రి తానేటి వనిత

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ అవినీతిరహితంగా సంక్షేమ పథకాలు అందరికీ అందిస్తున్నామని రాష్ట్ర హోంమంత్రి, ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 172వ రోజు పర్యటనను చాగల్లు మండలం మల్లవరం శుక్రవారం నిర్వహించారు. మెయిన్ రోడ్డులో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమాన్ని లెక్కలతో సహా కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు బాటలు వేసిందన్నారు. ముఖ్యమంత్రి తీసుకొచ్చిన సంక్షేమాభివృద్ధి ద్వారా రాష్ట్రంలో పేదరికం 12 శాతం నుండి ఆరు శాతానికి తగ్గిందన్నారు. చెప్పినవే కాకుండా చెప్పని హామీలను కూడా చేసి చూపిస్తున్న ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. అందుకే ప్రజలందరూ ముఖ్యమంత్రి జగనే మా నమ్మకం, మా భవిష్యత్ అంటూ జననీరాజనం పలుకుతున్నారన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సీఎం రూపొందించారని ఆమె తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులను హోంమంత్రి తానేటి వనిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# 'చెత్త' సమస్యను వెంటనే పరిష్కరించాలి..

**అంబాజీపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త..**

మండలంలోని మేజర్ పంచాయతీ మాచవరంలో గత ఏడాది కాలంగా ఉన్న 'చెత్త 'సమస్య పరిష్కారానికిఅధికారులు బాధ్యత తీసుకోవాలని కంజ్యూమర్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు అరిగెలబలరామమూర్తి అన్నారు. చాలా కాలంగా అపరిష్కృతంగా పేరుకుపోతున్న చెత్తసమస్యను పరిష్కరించడంలో ఏర్పడిన ప్రతిష్ఠంభనను అధికారులు పరిష్కరించడంలేదన్నారు. రహదారుల వెంబడి పేరుకుపోయిన చెత్త నుండి దుర్వాసన వెదజల్లుతొందని దానివలనప్రజలు రోగాల బారిన పడుతున్నా అధికారులు, పాలక వర్గం పట్టించుకోవడంలేదన్నారు. చెత్తకు నిప్పు పెట్టడంతో దట్టమైన పొగ అలుముకుని తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలనిలేని పక్షంలో రాజమహేంద్రవరం జిల్లా వినియోగదారుల ఫిర్యాదుల పరిశీలనఫోరంలో పిర్యాదు చేస్తామని బలరామమూర్తి తెలిపారు.



# కిత్తయ్య చెరువుగట్టు కొల్లగొట్టి ఆక్రమణ

## మూసేసిన బిళ్ళవాక గెడ్డ - పట్టించుకోని రెవెన్యూ

**రౌతులపూడి, డిసెంబర్ 1 ( ప్రభాతవార్త ):**

మండలంలోని ఎస్ అగ్రహారం శివారు బిళ్ళవాక సర్వే నెంబర్ 62 లో ఉన్న కిత్తయ్య చెరువుగట్టును జెసిబి తో ధ్వంసం చేసి యదేచ్ఛగా ఆక్రమించేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామాల్లో కబ్జాకు కాదేది అనార్హం అనేరీతిలో చెరువును ఆనుకొని ఉన్న రైతు కొత్తలంక లక్ష్మీ శ్రీరామమూర్తి దర్జాగా కబళించేశారు. దీనిపై రెవెన్యూ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంపై నవంబర్ 16న ఆయకట్టు రైతు శ్రీనివాస్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గట్టును ధ్వంసం చేయడమే కాకుండా చెరువు పొర్లుకట్టునుండి బిళ్ళవాక గెడ్డ కు వెళ్లే కాలవను మూసేసి మట్టిని చదును చేశారు. పక్క రైతులకు ఇబ్బంది కలిగేలా పిల్ల కాలవ త్రవి దిగువకు వదిలేశారు. ఈ చెరువు కింద 30 మంది ఆయకట్టు రైతులు అన్నారు. పశువులకు సైతం నీటి ఆధారం ఉంది. అయినప్పటికీ ఇటువైపు ఎవరూ కన్నెత్తి చూడరనే ఉద్దేశంతో చెరువుగట్టు ధ్వంసం చేసి ఆక్రమితం చేసుకున్నాడు. దీనిపై నవంబర్ 14న తాసిల్దార్ కు శ్రీనివాస్ ఫిర్యాదుచేశారు. ఆయన స్పందించకపోవడంతో కలెక్టర్కు ఫిర్యాదు చేశానన్నారు. వర్షాలు అధికంగా కురిస్తే పిల్ల కాలువ ద్వారా నీరు మా భూములకు ప్రవేశించి ముంపు కు గురవుతుందని వాపోయారు. పొర్లు ద్వారా బిళ్ళవాక గడ్డలోకి వెళ్లే మార్గం మూసేయడంతో దిగువ ఆయ కట్టు రైతుల పొలాలకు, పశువులకు నీరందని పరిస్థితి నెలకొంది. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని శ్రీనివాస్ కోరారు. చెరువుగట్టు ధ్వంసం చేసి ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో హైకోర్టును ఆశ్రయిస్తాను అన్నారు.

# యువగళం పాదయాత్ర విజయవంతం

## : పేద ప్రజలకు అండగా తెలుగుదేశం పార్టీ
## : కాకినాడ నగరాన్ని పేకాట, గంజాయిలకు ప్యారడైజ్ గా మార్చేసిన వైసిపి నేతలు
## : స్వచ్ఛందంగా తరలివచ్చిన అశేష ప్రజానీకం

**కాకినాడ రూరల్,డిసెంబర్ 1(ప్రభాతవార్త):**







తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు కాకినాడ రూరల్ నియోజకవర్గం లో టిడిపి శ్రేణులు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. శుక్రవారం కరప మండలం ఉప్పలంక గ్రామంలోని మహిళలు లోకేష్ కు హారతులు పట్టారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న అశేష జనవాహినికి లోకేష్ చేతులు జోడించి అభివాదాలు చేసుకుంటూ ముందుకు సాగారు. కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి పుష్పగుచ్ఛం ఇచ్చి భారీ గజమాలతో స్వాగతం పలికారు. జేఎన్టీయూ నుండి పాదయాత్రతో సర్పవరం జంక్షన్ లో కాకినాడ పార్లమెంటరీ ఇంచార్జ్ జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు లోకేష్ చేరుకున్నారు. ప్రజలను ఉద్దేశించి లోకేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కాకినాడలోఅత్యధిక జనాభా కలిగిన మత్స్యకారుల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని విమర్శించారు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో ఆదరణ పథకం కింద మత్స్యకారులకు సబ్సిడీపై బోట్లు, వలలు ,ఇతర పనిముట్లు అందజేశామని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారుల పిల్లల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ కళాశాలలను ఏర్పాటు చేసి, మత్స్యకార యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామని హామీ ఇచ్చారు.బీసీ సోదరులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, బిసి, ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామ న్నారు.

కాకినాడ రూరల్ నియోజకవర్గాన్ని కరప్షన్ కన్నబాబు అవినీతితో పరుగులు పెట్టిస్తున్నాడని ఆరోపించారు. నియోజకవర్గంలో ఏ పని చేయాలన్నా స్థానిక ఎమ్మెల్యే కుటుంబానికి కప్పం కట్టాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు.కాకినాడ రూరల్ నియోజకవర్గం లో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని తుంగలోకి తొక్కిన ఘనత వైసిపి పార్టీకే దక్కుతుందన్నారు.పంట కాలువలో పూడికతీత లేక నీటి కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంగతి నా దృష్టికి వచ్చిందని, రూరల్ మండలంలో తాగునీరు, సాగు నీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నీటి సమస్యలను తక్షణం పరిష్కరించి, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ఉభయగోదావరి జిల్లాలలో రోడ్ల పరిస్థితి తీవ్ర అధ్వానంగా ఉన్నదని అన్నారూ.కాకినాడ సిటీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి జగన్ కు బినామీగా తయారయ్యారని,పెన్షనర్ ప్యార డైజ్ పిలుచుకునే కాకినాడ పట్టణాన్ని పేకాట, గంజాయి మత్తు పదార్థాలకు ప్యా ర డైజ్ గా మార్చేసారని ఆరోపించారు. సిటీ ఎమ్మెల్యే దోపిడి రెడ్డి అక్రమాలకు గురైన కబ్జా స్థలాలను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వెనకకు తెచ్చి వారికి అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. సభా ప్రాంగణంలో మహిళలు సైకో జగన్ పోవాలి చంద్రబాబు రావాలి ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రత్తిపాటి పుల్లారావు, జగ్గంపేట మాజీ శాసనసభ్యులుజ్యోతుల నెహ్రూ, మాజీ హోం శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, కాకినాడ రూరల్ జనసేన పార్టీ ఇంచార్జ్ పంతం నానాజీ, కాకినాడ సిటీ జనసేన ఇన్చార్జ ముత్తా శశిధర్, టీడీపి మాజీ తెలుగు యువత అధ్యక్షుడు కటకం శెట్టి ప్రభాకర్, గుణ్ణం చంద్రమౌళి, నున్న దొరబాబు, వాసిరెడ్డి ఏసుదాస్, పెరా బత్తుల రాజశేఖర్, శ్రీనివాస్ బాబా అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సి ఐ ఆకుల మురళీకృష్ణ ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# ఆడుదాం ఆంధ్రా ద్వారా క్రీడాప్రతిభకు అవకాశాలు

## : హోంమంత్రి తానేటి వనిత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త**



క్రీడాకారుల్లో దాగియున్న ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేంకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. ఈ క్రీడా పోటీలను గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో డిసెంబర్ 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేది వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ... గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారుల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. యువత అంతా క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని, శరీర ధృడత్వం పెంచుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా క్రీడాకారుల జీవనశైలి లో మార్పులు వస్తాయన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రీడా మైదానాల్లో క్రికెట్, వాలీబీల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ వంటి ప్రముఖ క్రీడలతో పాటు స్థానిక ప్రాధాన్యమున్న క్రీడలకు సంబంధించిన పోటీలు జరుగుతాయన్నారు. 15 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించేందుకు క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ప్రతి గ్రామం నుంచి ఏదో ఒక క్రీడలో క్రీడాకారులు తప్పనిసరిగా పోటీలో పాల్గొనెలా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులు 1902 నంబర్కు కాల్చేసి లేదా తమ సమీపంలోని సచివాలయం నందు రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొనవచ్చుని తెలిపారు. క్రీడాపోటీలను విజయవంతం చేయడంతో పాటు ఆడుదాం ఆంధ్రాలో కొవ్వూరు నియోజకవర్గానికి మంచి గుర్తింపు తీసుకొచ్చేవిధంగా క్రీడాకారులు తమ ప్రతిభను చాటాలని కొవ్వూరు ఎమ్మెల్యేగా ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారులందరూ బాగా ఆడి.. తమ సత్తాను చాటి చెప్పాలని, ధైర్యంగా ఆడి విజేతలు కావాలని రాష్ట్ర యువత అంతటికీ హోంమంత్రి తానేటి వనిత 'ఆల్ ది బెస్ట్' అంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# రావులపాలెం బేతేస్ధలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

## - క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి రక్షణ మార్గం

## - ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

**రావులపాలెం, డిసెంబర్ 1, (ప్రభాతవార్త) :**

రావులపాలెం బేతేస్థ ప్రార్ధన మందిరంలో శుక్రవారం క్రిస్టమస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ ఎన్.వి రావు, మేరిప్రియల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, టీడీపీ యువ నాయకుడు బండారు సంజీవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్త మానవాళికి శాంతి, ప్రేమ, సమాధానం కలిగి ఈ సమాజంలో ఎలా నడుచుకోవాలో క్రీస్తు బోధలు తెలియజేస్తాయన్నారు. అహింస మార్గంలో శాంతియుతంగా పొరుగువారిని ప్రేమిస్తూ సమాధానం కలిగి ఉండడమే నిజమైన క్రిస్మస్ అన్నారు. అనంతరం వృద్ధులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేసారు. క్రిస్టమస్ కేకు కట్ చేసి, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. నాటికలు, నృత్యాలతో చిన్నారులు అలరించారు. ఈ క్రిస్టమస్ వేడుకలకు వేలాది మంది భక్తజనం హాజరై ప్రేమ విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఆర్.ఎస్.పట్నాయక్, పి.టాటా విక్టర్, బ్రదర్ ఎన్.అద్భుత్ రాజా, సిస్టర్ బ్లెస్సీ, ఎన్.రక్షణ్ రాజా, సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్రేయపురంలో ఈతల పోటీలు, ఓటర్లు అవగాహన ర్యాలీ.

## - పాల్గొన్నజిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల, అధికారులు.

**ఆత్రేయపురం, డిసెంబర్ 1( ప్రభాత వార్త )**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో అధికారులు ఈతల పోటీలు, ఓటర్లు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఒక పండుగ వాతావరణంలో ఇక్కడ ఆత్రేయపురం కాలువ రేవు తాడిపూడి వంతెన సమీపంలో స్థానిక టాలెంటును ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభుత్వం పెద్ద సంఖ్యలో విద్యార్థులను సమన్వయం చేసి కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం ముక్కంటి తొలిత ఓటర్లకు అవగాహన కల్పించడానికి, ఎన్నికలు వాస్తవ ఫలితాలు ప్రతిబింబించడానికి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సమక్షంలో ఈతల పోటీలు నిర్వహించారు. తగిన ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక్కడే పడవపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా అలరించాయి. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జిల్లాను అన్ని రంగాలలో ముందుకు నడుపుతున్నట్లు, ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు ఈ ప్రాంత ప్రజలుఅభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో ఆత్రేయపురం ఎంపీడీవో నాతి బుజ్జి, తాసిల్దార్ డి వి ఎన్ అనిల్ కుమార్, ఈవో పి ఆర్ ఎన్ ఆర్ డి శ్రీనివాస్, మండల పరిషత్ ఏవో సురేంద్ర రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పి వరప్రసాదరావు, ఇరిగేషన్ ఎయ్యి సత్యనారాయణ, స్థానిక ఇంజనీరింగ్ అధికారి ఆది, మహాత్మా గాంధీ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



# లోకేష్ యువ గళం పాదయాత్రకు భారీగా బైక్ ర్యాలీ

**జగ్గంపేట డిసెంబర్ 1 ప్రభాతవార్త :**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర కాకినాడ జిల్లాలోకి అడుగు పెట్టిన సందర్భంగా సర్పవరం జంక్షన్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. దీంతో జగ్గంపేట నియోజకవర్గం నుండి వందలాదిగా బైకులు, కార్లు ర్యాలీగా బయలుదేరి వెళ్లిన టిడిపి, జనసేన శ్రేణులు ముందుగా నాలుగు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జగ్గంపేట టిడిపి కార్యాలయంకు చేరుకున్నారు. ఈ ర్యాలీని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ, నిడదవోలు మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువ గళం పాదయాత్ర ఆంధ్ర రాష్ట్రానికి సువర్ణ యుగం తేవడానికి బాటలు వేస్తుందని వైసీపీ రాక్షస పాలన అంతం చేయడానికి లోకేష్ చేస్తున్న పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని ప్రజలు, మహిళలు బ్రహ్మరథం పడుతూ నేటికి 200 రోజులు పైబడి పాదయాత్ర సాగిస్తున్న ఆయనను చూసి వైసిపి మంత్రులకు ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి కి నిద్ర పట్టడం లేదని అందుకే ఏదో విధంగా పాదయాత్రను అడ్డుకోవాలని ఎన్నో కుయత్తులు కుతంత్రాలు ఎన్ని అడ్డంకులు సృష్టించిన మళ్లీ యువ గళం పాదయాత్ర పున ప్రారంభించుకుని ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శులు నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.



# ఎయిడ్స్ నివారణకు జాగ్రత్తలు పాటించాలి

## - గణేశుల బ్రహ్మానందం

**అమలాపురం టౌన్, డిసెంబర్ 01 ప్రభాతవార్త**

ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్బంగా ఎయిడ్స్ నివారణ అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. డాక్టర్ బీఆర్ అంభేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం శ్రీ కృష్ణ దేవరాయ మహిళా జూనియర్ కళాశాల, సర్. డాక్టర్. రావ్ బహుదూర్ రఘు పతి వెంకటరత్నం నాయుడు మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ గంధం శ్రీ రామ మూర్తి అధ్యక్షతన ఎయిడ్స్ నివారణ అవగాహనా సధస్సు, భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండంట్ గణేశుల బ్రహ్మానందం పాల్గొని ఎయిడ్స్ నివారణకు తీసుకో వలిసిన జాగ్రత్త లు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ,ఎన్. ఎస్. ఎస్ కో ఆర్డినేటర్ లు నర్సింహా, జి. మహేష్, వి. సురేష్, వై. వీరాస్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.




# 'మిచాంగ్' తుఫానుపై అధికారులతో సమీక్ష

**యానం డిసెంబర్ 1, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం బంగాళాఖాతంలో అల్పపీడనం తుఫాన్ గా మారడంతో తీసుకోవాల్సిన చర్యలుపై పరిపాలన అధికారి మునిస్వామి సమీక్షించారు. పరిపాలన అధికారి కార్యాలయంలో శుక్రవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.'మిచాంగ్' తుఫాను ప్రభావంతో శనివారం నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేయడంతో పరిపాలన అధికారి సమావేశం నిర్వహించారు. ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు పరిపాలనాధికారి మునుస్వామి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశం, రెవెన్యూ శాఖ డిప్యూటీ తాసిల్దార్ దండయాపాణి, విద్యాశాఖ అధికారి ప్రవీణ్, ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ రవిశంకర్,విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణారావు, పిడబ్ల్యుడి జెఈ జ్యోతిరాజు, అగ్రికల్చర్ ఏవో జోగిరాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్ళ నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి.

**మామిడికుదురు.డిసెంబరు01 ప్రభాతవార్త.**

జగనన్న లే అవుట్లతో పాటు స్వంత స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకునే వారికి మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎస్.జె.వి.రామ్మోహనరావు తెలిపారు.శుక్రవారం మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న లేఅవుట్ లలో 75 గృహాలు, స్వంత స్థలాలలో31 ఇళ్ళ నిర్మాణాలు మొత్తం కలిపి 106 ఇళ్ళ నిర్మాణాలను జనవరి నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు.పాశర్లపూడి లంక, మొగలికుదురు,ఈదరాడ,గెద్దాడ గ్రామాల లోని లే అవుట్ లతో పాటు స్వంత స్థలాల్లో కట్టుకునే ఇళ్ళు కూడా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎ.ఇ.కె.అయ్యప్ప నాయుడు, ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు,ఏపీఓ రమేష్ బాబు పాల్గొన్నారు.



# రాచపల్లిలో హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

**ప్రత్తిపాడు డిసెంబర్ 01 ప్రభాతవార్త:**

సమాజం నుండి హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి తరిమికొట్టాలని,ఎయిడ్స్ నివారణ బాధ్యత ప్రతి ఒక్కరిదీ అని రాచపల్లి పి హెచ్ సి వైద్యులు డాక్టర్ వై.గీతా సుధ అన్నారు.ఈరోజు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పి హెచ్ సి సిబ్బంది మరియు ప్రత్తిపాడు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్లు,న్యాయవాదులు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటు వ్యాధి కాదని అంటించు కొనే వ్యాధి అని,సురక్షిత దాంపత్య జీవితం,అక్రమ సంబంధాలకు దూరంగా ఉండడం,భారత దేశ సంస్కృతికి,వివాహ వ్యవస్థకు ప్రాధాన్యత ఇస్తూ జీవిత భాగస్వామితో మాత్రమే దాంపత్య జీవితం కలిగి ఉంటే ఎయిడ్స్ వ్యాధితో భయమే లేదన్నారు.ఎయిడ్స్ సోకిన వారి పట్ల మానవతా దృక్పధంతో వ్యవహరించాలని కోరారు.సిరేంజులు వాడేటప్పుడు,రక్త మార్పిడి సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రభుత్వాలు ఎయిడ్స్ వ్యాధికి సంబంధించిన మందులు ఉచితంగా అందిస్తున్నాయన్నారు.క్రమం తప్పకండా మందులు వాడితే ఎయిడ్స్ వ్యాధితో ప్రమాదం లేదని సాధారణ జీవితం గడపొచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు బి.మణిక్యం,నారా కుమారి,టి. వీరన్న ఇతర వైద్య సిబ్బందితో పాటు న్యాయవాదులు బుగత శివన్నారాయణ,బొంగులూరి మధుబాబు,మల్లేశ్వర్రావు,వరలక్ష్మి పాల్గొన్నారు



# వైయస్సార్సీపి పార్టీలో ప్రాదాన్యత లేదని రాజీనామాలు

**రాజవొమ్మంగి, డిసెంబరు 1, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా, రాజవొమ్మంగి మండలంలో గత అసెంబ్లీ ఎన్నికలు తరువాత టిడిపి పార్టీ నుండి వైయస్సార్సీపి పార్టీ లో చేరిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు వైయస్సార్సీపి పార్టీ కి రాజీనామాలు చేసినట్లు పత్రికా ప్రకటనలో తెలిపారు.. పార్టీ కోసం పనిచేసి వైయస్సార్సీపి లో తగిన ప్రాదాన్యత ఇవ్వక రాజీనామాలు చేసామన్నారు..300 కుటుంబాలకు చెందిన వారు వైయస్సార్సీపి వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక శుక్రవారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, మాజీ పీహెచ్ సి చైర్మన్ వాసంశెట్టి గంగాధర్, మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాల మ్మ , మాజీ కో ఆప్షన్ గురుజు ప్రతాప్, బొడ్డు రాంబాబు, మాజీ సర్పంచులు చలుమర్తి నాగేశ్వర రావు, తమదాల సత్యనారాయణ, తమదాల సరస్వతి పాల్గొన్నారు.



# యానం గ్యాస్ వినియోగదారులు ప్రభుత్వ రాయితీ కోసం వివరాలు నమోదు చేసుకోవాలి

**యానం డిసెంబర్ 1,ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం గ్యాస్ వినియోగదారులు ప్రభుత్వ రాయితీ కోసం వివరాలు నమోదు చేసుకోవాలని పరిపాలన అధికారి మునిస్వామి ఒక ప్రకటనలో కోరారు. యానంలో రేషన్ కార్డు కలిగి గ్యాస్ కనెక్షన్ ఉన్నవారు ప్రభుత్వం ఇవ్వనున్న 300 రూపాయల రాయితీ కొరకు గ్యాస్ వినియోగదారుల సంఖ్య, సెల్ ఫోన్ నెంబర్, రేషన్ కార్డు సంఖ్య, ఆధార్ కార్డులను హెచ్ టి టి పి ఎస్://పి డి ఎస్ ఎస్ డబ్ల్యూ ఓ. పి వై.జి ఓ వి. ఐ ఎన్/ఎల్ పి జి ఆన్లైన్లో గాని లేదా సంబంధిత గ్యాస్ ఏజెన్సీలో నమోదు చేసుకోవాలని కోరారు. గ్యాస్ కార్పొరేషన్ నోడల్ అధికారుల ద్వారా గ్యాస్ ఏజెన్సీల నుండి పొందిన నెలవారి బుకింగ్ జాబితా ఆధారంగా ఈ పథకం 12-7- 2023 రాయతీ మంజూరు చేస్తారని తెలిపారు. సంవత్సరానికి 12 సిలిండర్ వరకు రాయతీ వస్తుందని తెలిపారు.

# రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి.

**మామిడికుదురు.డిసెంబరు01 ప్రభాతవార్త.**

రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పాశర్లపూడి పిఏసీఎస్ చైర్మన్ యు.వి.వి.సత్యనారాయణ పేర్కొన్నారు.పిఏసీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ యువివి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తాము పండించిన ధాన్యాలను విక్రయించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి దుర్గాప్రసాద్,చిక్కం బుజ్జిబాబు,మొల్లేటి త్రిమూర్తులు,సీఈఓ యర్రంశెట్టి ఏసు,రైతులు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# వైద్య విజ్ఞాన ప్రదర్శనను ప్రారంభించిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం డిసెంబర్ 1, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం ప్రాంతీయ స్థాయి వైద్య విజ్ఞాన ప్రదర్శనను రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో శుక్రవారం ప్రదర్శించారు.వైద్య విజ్ఞాన ప్రదర్శనకు స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను వాటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు బాగున్నాయని భవిష్యత్తులో దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి మునిస్వామి, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఏడిపిసి కమిటీ ప్రభాకర్, సబ్ ఇన్స్పెక్టర్ షణ్ముగం, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**యానం డిసెంబర్ 1,ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. యానం ప్రభుత్వ ఆసుపత్రి పుదుచ్చేరి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిపాలన అధికారి మునిస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎయిడ్స్ పై ప్రజలను చైతన్యం చేయాలని దీనిని నివారించాలని సూచించారు.అనంతరం జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి డిప్యూటీ డైరెక్టర్ రవిశంకర్, అడిషనల్ కమిషనర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా హిందూ గ్రీవన్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సన్యాల్,మిస్ అనిత, డాక్టర్లు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తులతో ఎయిడ్స్ వ్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి మునిస్వామి, విద్యుత్ శాఖ అధికారి కృష్ణారావు, మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశం, మేనేజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ఎస్వీ డిగ్రీ కాలేజ్ లో ఎయిడ్స్ డే

**అమలాపురం టౌన్, డిసెంబర్ 01 ప్రభాతవార్త.**

శ్రీ వేంకటేశ్వరా డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ డే...స్థానిక శ్రీ వేంకటేశ్వరా డిగ్రీ కళాశాల నందు ఎన్.ఎస్.ఎస్ లో భాగం గా ఎయిడ్స్ డే సదర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు ప్రకార్డ్ లతో ర్యాలీ నిర్వహించారు ఎయిడ్స్ కు మందు లేదు నివారణ ఒకటే మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.వి.అర్.ఎన్ నరసింహారావు, ప్రిన్సిపాల్ కె.మనోహర్, సేవారత్న కరాటం ప్రవీణ్,వరప్రసాద్, కె.శ్రావణ్ దిలీప్,డా. కె.హేమమవిజిత,జాన్ పాల్, శ్రీనివాస్, రత్నావాని, సంసొన్, దివ్య తదితరులు పాల్గొన్నారు.




# రిఫరల్ లో ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం

## ఎయిడ్స్ రోగులకు

## అపన్న హస్తమందిస్తున్న రిఫరల్ ట్రస్ట్

**శంఖవరం డిసెంబరు 1 ప్రభాతవార్త**

శంఖవరం మండలంలోని సీతంపేటలో గల రూరల్ ఇండియా సెల్ఫ్ డవలప్మెంట్ ట్రస్ట్ (రిఫరల్)లో ఛైర్మన్ ఎన్ స్లెస్సర్ బాబు ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆర్ ఐ ఎస్ డి టి ఆధ్వర్యంలోని రిఫరల్ విధ్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది, లింకు వర్కర్లు, నాసా స్వచ్ఛంధ సంస్థ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రిఫరల్ ఛైర్మన్ స్లెస్సర్ బాబు మాట్లాడారు. ఆర్ ఐ ఎస్ డి టి ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఎల్ ఎ సి సెంటర్ లింక్, ఎఆర్టీ సెంటర్ ద్వారా 200మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఎఆర్టీ మందులను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈ రోగుల సంఖ్యను 300 నుండి 500 మంది వరకు పెంచేందుకు కూడా తమ ఆర్ ఐ ఎస్ డి టి ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఎయిడ్స్ రోగులను ఆదుకోవడంలో రిఫరల్ ట్రస్ట్ ఎప్పుడూ అపన్న హస్తం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఆర్ ఐ ఎస్ డి టి ఆధ్వర్యంలో నడుస్తున్న ఆర్ ఆర్ ఆసుపత్రి వైద్య పర్యవేక్షణాధికారి డాక్టర్ శ్రీరామ్ రాజీవ్ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అన్నారు. ఎయిడ్స్ వ్యాధి నివారణకు మందులు లేవని, జాగ్రత్తలతోనే నివారణ సాధ్యమని, సురక్షిత సంభోగం ఒక్కటే మార్గమన్నారు. అనంతరం రిఫరల్ విధ్యార్థులు, ఆసుపత్రి సిబ్బందితో ఎయిడ్స్ నివారణ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రిఫరల్ ట్రస్ట్ మేనేజర్ ఆర్ కేశవరావు, పిఆర్వో ఎన్ ప్రసాద్, కో ఆర్డినేటర్ ఆర్ ప్రవీణ్ దాస్, నాసా సంస్థ మండల కో ఆర్డినేటర్లు హేమలత, వేల్పుల దొంగబాబు, సిబ్బంది మంగాదేవి, విధ్యార్థులు పాల్గొన్నారు.




# అభివృద్ధికి జగనే కావాలి

**యు.కొత్తపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సీయం జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని జెడ్పిటిసి గుబ్బల తులసీ కుమార్ అన్నారు. మండలంలోని పొన్నాడ సచివాలయం 2లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మండల వైఎస్సార్ సీపీ ఆనాల సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని అందివ్వడంతోనే ఆంధ్రప్రదేశ్ కి జగన్ కావాలని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. జరగనున్న ఎన్నికలలో కూడా తిరిగి వైఎస్ఆర్సిపి పార్టీని కి మరొకసారి విజయం చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల బాబులు తదితరులు పాల్గొన్నారు



# శ్రావ్యంగా రామదాసు అష్టోత్తర శత సంకీర్తనార్చన

**అమలాపురం టౌన్, డిసెంబర్ 01 ప్రభాతవార్త**

అమలాపురం భూపయ్య అగ్రహారం రామాలయంలో గల పునర్వసు మండపంలో ఆర్ట్ ఫ్యామిలీ వారి నిర్వహణలో శ్రీ భక్త రామదాసు అష్టోత్తర శత సంకీర్తనార్చన శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం 240 సంవత్సరాలు చరిత్ర కలిగి భూపయ్య అగ్రహారం పురాతన రామాలయంలో జరిగటం విశేషం. ఉదయం ముందుగా గణపతి పూజ, ప్రార్ధన తో ప్రారంభమై సాయంత్రం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఫ్యామిలీ అధ్యక్షురాలు తాతపూడి సౌమ్యలక్ష్మి, ఉపాధ్యక్షురాలు పేరి సత్యవాణి, కార్యదర్శి కొత్తూరి బాల, కోశాధికారి ఆంధ్ర ఉషారాణి, పి. సుశీల, రాధామాధురి మరియు వారి శిష్య బృందం శ్రీనిత్య, పద్మావతి, ప్రియాంక, లక్ష్మి పాల్గొని భక్త రామదాసు రచించిన 108 సంకీర్తనలను ఆలపించారు. వీరికి పేరి రఘు మృదంగ సహకారం, పి. గణపతి వయోలిన్ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో రామాలయం ఈఓ లక్ష్మీనారాయణ, సంస్కారభారతి ప్రధాన కార్యదర్శి పుత్సా కృష్ణ కామేశ్వర్, మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు పుత్సా రాజేశ్వరి, పేరి లక్ష్మీనరసింహం, లలిత, శిష్టా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# సీఎం జగన్ ప్రభుత్వంలో రాష్ట్రం ప్రగతి పదంలో ప్రయాణిస్తుంది.

## ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

**గోకవరం డిసెంబర్ 1ప్రభాత వార్త**

సీఎం జగన్ ఆధ్వర్యంలో రాష్ట్రంప్రగతి పథంలో పయనిస్తుందని ఎమ్మెల్యే చంటిబాబు అన్నారు.

రాష్ట్రంలో పేద ప్రజలకు ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలో గోకవరం, గుమ్మల దొడ్డి గ్రామాల్లో 100 మంది నిరుపేదలకు కేటాయించిన భూ శాశ్వత హక్కు పత్రాలను ఎమ్మెల్యే చంటిబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుమ్మల దొడ్డి గ్రామములో వైసిపి పార్టీ పతాకాన్ని ఎగరవేశారు అదేవిధంగా గుమ్మల్ల దొడ్డి గ్రామ సచివాలయంలో రాష్ట్ర ప్రగతిని వివరిస్తూ ఏర్పాటుచేసిన డిజిటల్ సైన్ బోర్డులను ఎమ్మెల్యే చంటిబాబు ఆవిష్కరించారు. అదేవిధంగా నిరుపేదలకు కూడా త్వరలోనే ఇళ్లపట్టాలు కూడా పంపిణీచేస్తామనితెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ ముఖ్యమంత్రి చేయలేని అభివృద్ధిని ఒక్కజగన్మోహన్ రెడ్డి మాత్రమేచేస్తున్నారని ఆయన కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, మండల కన్వీనర్ పాటి రాంబాబు, కాకినాడ వైకాపా ఉపాధ్యక్షులు కర్రి శివరామకృష్ణ, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, వైసిపి టౌన్ కన్వీనర్ చింతల అనిల్ కుమార్, ఎంపీటీసీ తోలేటి రమ్యశ్రీ ప్రసాద్, తంటికొండ సర్పంచ్ బదిరెడ్డి అప్పన్న దొర, బదిరెడ్డి వెంకటేశ్వరరావు, నరాల శెట్టి నరసయ్య, ఉనుకూరి ఏసురత్నం తదితర వైసిపి నాయకులు



# టీడీపీ ప్రచారం

**అమలాపురం,డిసెంబరు1,ప్రభాతవార్త.**

అమలాపురం పట్టణంలో బూతులు వారిగా భవిష్యత్తు గ్యారంటీ బాబు షూరిటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు, క్లస్టర్ ఇంచార్జ్ పెచ్చెట్టి విజయలక్ష్మి సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ 12 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన జగన్మోహన్ రెడ్డిని ఓడించాలనిపిలుపు నిచ్చారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోని అభివృద్ధి చేసే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ లోకేష్ బాబు పాదయాత్రను జయప్రదం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ కర్రి రామస్వామి,బూత్ కమిటీ కన్వీనర్ భాష, చిట్టినేని శ్రీనివాసరావు, సాయి శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు



# పోషకాహార కిట్లు పంపిణీ చేసిన కలెక్టర్.

**అమలాపురం,డిసెంబరు1,ప్రభాతవార్త.**


హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధి బాధితులుమనో ధైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా జీవించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్క రించుకొని స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని పోషకాహార కిట్లను పంపిణీ చేశారు.డి ఎం అండ్ హెచ్ ఓ ఎం దుర్గారావు దొర ఆద్వర్యంలో జరిగింది.జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ,వంటెద్దు వెంకన్నాయుడు, కె రిశ్విక్,పి సతీష్, చిక్కాల నాగ జవహరి,జల్లి సుజాత, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమ కూర్చిన 40 మంది బాధితులకు రూ.2 వేలు విలువచేసే డ్రై ఫ్రూట్స్, రెండు టవల్స్, ఒక దుప్పటి, టూత్ బ్రష్, పేస్టు, కందిపప్పు,2 సబ్బులతో కూడిన పోషకాహార కిట్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బాధితు లకు పంపిణీ చేశారు.అనంతరం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నుండి గడియారపు స్తంభం సెంటర్ వరకు ఎయిడ్స్ నియంత్రణ,ముందస్తు అవగాహన ర్యాలీని ఆర్డీవో జి కేశవర్ధన్ రెడ్డి ప్రారంభించి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ ఢిల్లీ నారాయణ, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిహెచ్వి భరతలక్ష్మి, పురపాలక సంఘ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, జిల్లా దివ్యాంగుల సంఘం గౌరవాధ్యక్షుడు వంటెద్దు వెంకన్నాయుడు,జల్లి సుజాత, పురపాలక సంఘ వైస్ చైర్మన్ నాని రాజు,ఎయిడ్స్ సూపర్వై జర్ బుచ్చిరాజు,జనకళ్యాణ్ శ్రీనివాస్, జి అమల,ఎం ధనలక్ష్మి, అత్తిలి గణేష్,ఎస్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నా రు.




# ఆటో ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు..

**అంబాజీపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త..**


మండలంలోని కె.పెదపూడి మలుపు వద్ద శుక్రవారం లోడు ఆటో ఢీ కొట్టడంతో ఓ వ్యక్తికితీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కె.పెదపూడిశివారు బీరవారిపేటకు చెందిన బీర చంద్రరావు తన మోటారు సైకిల్పై పుల్లేటికుర్రునుండి ఇంటికి వెళు తున్నాడు. అదే సమయంలో అంబాజీపేట నుండి పుల్లేటికుర్రువైపు వెళుతున్న ఆటో కె. పెదపూడి మలుపు వద్ద మోటారు సైకిలిస్టు చంద్రరావును ఢీకొట్టింది. దాంతో చంద్రరావుకు తీవ్ర గాయాలు కాగా 108లో అమలాపురం ఆస్పత్రికితరలించారు.



# యువగళం పాదయాత్రకు తరలివెళ్ళిన ప్రత్తిపాడు తెదేపా శ్రేణులు

**శంఖవరం డిసెంబర్ 1 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కాకినాడ జిల్లా కేంద్రం చేరుకోవడంతో ప్రత్తిపాడు నియోజకవర్గం తెదేపా ఇన్ఛార్జ్ వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో భారీగా తెదేపా నేతలు, కార్యకర్తలు తరలివెళ్ళారు. నారా లోకేష్ ను ప్రత్తిపాడు ఇన్ఛార్జ సత్యప్రభ మర్యాదపూర్వకంగాకలసి యువగళం యాత్రకు సంఘీభావం తెలిపారు. అనంతరం వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ తెదేపాలో యువత ప్రాధాన్యత పెరగడంతోనే పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రకు రాష్ట్ర ప్రజల నుండి అనూహ్యమైన మద్దతు లభిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా, జనసేన పార్టీలు విజయకేతనం ఎగురవేసి, ప్రభుత్వం ఏర్పాటు చేస్తాయన్నారు. తెదేపా ఎప్పుడూ ప్రజల సంక్షేమానికై పథకాలు రూపొందిస్తే, వైసిపి మాత్రం ప్రజలను మభ్యపెట్టి, రాష్ట్రాన్ని దోచుకునే పథకాలను అమలు చేస్తుందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం హయాంలో శాంతి, భద్రతలకు మారుపేరుగా మన ఆంధ్రప్రదేశ్ నిలిచేదని, అటువంటి ప్రశాంత వాతావరణాన్ని వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి కక్షలు, కార్పణ్యాలతో ప్రజల్లోనూ, రాష్ట్రంలోనూ అశాంతి నెలకొనేలా మార్చిందన్నారు. వీటికి స్వస్తి పలికేందుకు రాష్ట్రంలో తెదేపా, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం తీసుకువచ్చేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని సత్యప్రభ రాజా అన్నారు. సత్యప్రభతోపాటు లోకేష్ ను కలిసిన వారిలో టిడిపి సీనియర్ నేతలు పర్వత సురేష్, వెన్నా శివ, బద్ది రామారావు, యాళ్ళ జగదీష్, అంబటి రాంబాబు, ఓలేటిలక్ష్మీనారాయణ, సర్నం గోవిందు, బద్ది రమణ, కేళంగి జనార్ధన్, ములికి వెంకన్న, రౌతు శ్రీను, బొర్రా వాసు, దాసరి నరేష్ , తదితరులు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# భవిష్యత్ కు బాటలు టిడిపి తోనే సాధ్యం..

## క్లస్టర్9 ఇన్చార్జి దాసరి..

**అంబాజీపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త..**

భవిష్యత్ కు బాటలు టిడిపితోనే సాధ్యమని,టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని క్లస్టర్-9 ఇన్చార్జి దాసరి వీర వెంకట సత్యనారాయణ పిలుపునిచ్చారు.బాబు షూరిటీ...భవిష్యత్తు గ్యారంటీ.. కార్యక్రమంను కె.పెదపూడి గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు తిరుమనాథం హనుమంతరావు, పెదపూడి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు క్లస్టర్-9 పరిధి కె.పెదపూడి గ్రామంలో బూత్ నెంబర్ 140 లో తెలుగుదేశం,జనసేన పార్టీలు సంయుక్తంగా బాబు షూరిటీ...భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంను నందెపు వారిపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,జనసేనాని పవన్ కళ్యాణ్ లు ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించి భవిష్యత్తులో టిడిపి, జనసేన పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఈ పథకాలను అమలు చేస్తారని హామీనిచ్చారు.ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలకు బాండ్లు పంచిపెట్టి పథకాల కోసం వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గుడాల ఫణి,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటూరు మురళీకృష్ణ రాజు, మంద రాజేష్, మోకా శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు గొలకోటి నరేష్, తిరుమనాథం శ్రీనివాసరావు, నేదునూరి పెద్దిరాజు, పెట్టా కృష్ణ కిషోర్,బండి అర్జున్,నేదునూరి సతీష్, నేదునూరి సుబ్బారావు, నందెపు సుబ్బారావు, నందెపు లక్ష్మి, కవితకం సుస్మిత తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన డిపిఎస్ విద్యార్థులు.

**అమలాపురం,డిసెంబరు1,ప్రభాతవార్త.**

జాతీయ స్థాయి సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో భాగంగా విజయవాడ కె.ఎల్ యూనివర్సిటీలో నిర్వహించిన సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శనలో అమలాపురం ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డిపిఎస్)విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రశంసలు అందుకుని,జాతీయ స్థాయికి ఎంపికైందని పాఠశాల డైరెక్టర్ నంద్యాల మనువిహార్ పేర్కొన్నారు. సైన్స్ కాంగ్రెస్ లో తమ విద్యార్థులు రెండు ప్రాజెక్టులు ప్రదర్శించారని వాటిలో కోనసీమ జిల్లాలో మత్స్యకారులు తమ ఆదాయవనరుల్లో కల్పవృక్షం గా భావించే పులస చేప సంరక్షణ పై రూపొందించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రశంసలు అందుకుందన్నారు.అంతే కాకుండా ఎంపిక కాబడిన మొదటి10 ప్రాజెక్టుల్లో జాతీయ స్థాయికి ఎంపికైందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 4,500 ప్రాజెక్టులు సైన్స్ కాంగ్రెస్ లో ప్రదర్శించగా రాష్ట్రవ్యాప్తంగా 184 ప్రాజెక్టులు మాత్రమే ఎంపిక య్యాయని వాటిలో తమ పాఠశాల నుండి రెండు ప్రాజెక్టులు ప్రదర్శింపబడడం గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రదర్శనలో మొదటి17 స్థానాలలో నిలిచిన ప్రాజెక్టులను జాతీయ స్థాయి సైన్స్ కాంగ్రెస్ దినోత్సవానికి పంపడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారని అన్నారు.సైన్స్ కాంగ్రెస్ ద్వారా జాతీయస్థాయికి ఎంపికైన తమ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా,జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎం.కమల కుమారి, జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్ సుబ్రహ్మణ్యం లు ప్రత్యేకంగా అభినందించారు.తమ అద్భుత ప్రదర్శనతో సైన్స్ కాంగ్రెస్ నందు విజయభేరి మ్రోగించిన విద్యార్థినీ విద్యార్థులను, ప్రాజెక్టుకు సహకరించిన ఉపాధ్యాయులను,తోడ్పాటు అందించిన విద్యార్థుల తల్లితండ్రు లను చైర్మెన్ నంద్యాల నాయుడు, ప్రిన్సిపాల్ దేవి దీక్షిత్,వైస్ ప్రిన్సిపాల్ సుకన్య అభినందించారు.



# ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం కార్యక్రమం

**గోకవరం డిసెంబర్1ప్రభాత వార్త**

గోకవరం మండలం గోకవరం నందు ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా అవగాహన మరియు ర్యాలీని నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో గోకవరంకొత్తపల్లి పి.హెచ్.సి. ఎమ్.పి.హెచ్.ఈ.ఓలు మూర్తి,శంకర్ లు పాల్గొని ఈ సంవత్సరం స్లోగన్ "లెట్ కమ్యూనిటీస్ లీడ్" అనే నినాదంతో ప్రజలందరూ ఎయిడ్స్ ను తరిమికొట్టిసమాజం ఆరోగ్య కరమైన అలవాట్లు పెంపొందించుకొని ఎయిడ్స్ నిర్మూలించుటలో ముందడుగు వేయాలని తెలిపి సిబ్బంది అందరితో నినాదాలు చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు గా చూసినట్లయితే 2022-23సంవత్సరం లో ఎయిడ్స్ కేసులు గణనీయంగా తగ్గాయని తెలిపారు.గోకవరం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణ నుండి ర్యాలీగా బయలు దేరి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పిలు రమ్య,అనూష హెల్త్ అసిస్టెంట్లు పవన్,రమణ,ఏ.ఏన్.ఎమ్.లు నాగలక్ష్మి,సూర్య శివాజీ,అబ్రహం,ఆశాలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు




# కొనసాగుతున్న మంత్రి గడపగడపకు కార్యక్రమం

**చాగల్లు,డిసెంబర్01,ప్రభాత వార్త**

అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ అవినీతిరహితంగా సంక్షేమ పథకాలు అందరికీ అందిస్తున్నామని రాష్ట్ర హోంమంత్రి, ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వనిత తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం స్థానిక మల్లవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 172వ రోజు నిర్వహించారు. ముందుగా మెయిన్ రోడ్డులో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు బాటలు వేసిందన్నారు. ముఖ్యమంత్రి తీసుకొచ్చిన సంక్షేమాభివృద్ధి ద్వారా రాష్ట్రంలో పేదరికం 12 శాతం నుండి ఆరు శాతానికి తగ్గిందన్నారు. చెప్పినవే కాకుండా చెప్పని హామీలను కూడా చేసి చూపిస్తున్న ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. అందుకే ప్రజలందరూ ముఖ్యమంత్రి జగనే మా నమ్మకం, మా భవిష్యత్ అంటూ జననీరాజనం పలుకుతున్నారన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సీఎం రూపొందించారని ఆమె తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులను హోంమంత్రి తానేటి వనిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వైభవంగా స్వామి వారి 26 వ వసంతోత్సవం... విశేష పూజలు... అర్చనలు... హోమదియాగాలు...

**మండపేట రూరల్:-**

జియ్యర్లు నడియాడిన పుణ్య క్షేత్రం ఆర్తమురు లో శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వారి 26 వార్షికోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు.శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి అమృత హస్తాలతో ప్రారంభించిన శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వారి దేవస్థానం 26వ వార్షికోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక కళ్యాణం మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వికాస తరంగిణి అధ్యక్షులు కర్రి పాపారాయుడు కుమార్తె భాగ్యర్క సిన్హా, అల్లుడు రాజశేఖరరెడ్డి దంపతులు చే స్వామి వారి కళ్యాణోత్సవం జరిగింది.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యగాది హోమాలు నిర్వహించారు. అర్చనలు అభిషేకాలు చేసారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ ఎంతో పుణ్య స్థలం గా పేరొందిన ఆర్తమురు ఆధ్యాత్మికత కు దర్పణం గా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక ఆలయం 26 వ వసంతోత్సవం లో తాను పాల్గొనడం అదృష్టం భావిస్తున్నామని పేర్కొన్నారు. పాపా రాయుడు ఆలయ విశిష్టత ఎమ్మెల్సీ కి వివరించారు. ఈ కార్యక్రమంలో నెక్ చైర్మన్ పడాల సుబ్బారెడ్డి, ఎస్ బి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్తి బులిస్వామి రెడ్డి , పడాల రామకృష్ణారెడ్డి, నల్లమిల్లి శ్రీహరిరెడ్డి ,కర్రి ధర్మారెడ్డి, నల్లమిల్లి వీర్రెడ్డి,ఆలయ అర్చకులు ప్రసాద్, కళ్యాణ అర్చకులు భాస్కరరావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నాడు నేడు లో అంగన్వాడి భవనాలకు మరమ్మతులు పీడి కొండ ప్రవీణ

## కమిటీ సభ్యులతో పిడి సమావేశం పనులు పారదర్శంగా నిర్వహించాలి

**శంఖవరం డిసెంబరు 1 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాడు నేడు ఫేస్ 2 బీలో అంగన్వాడీ భవనాలు మరమత్తులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఐసిడిఎస్ పిడి కొండ ప్రవీణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన శంఖవరంలో గల ఎంపిడివో కార్యాలయంలో సమావేశపు హాలులో శుక్రవారం కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారిని పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పిడి మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో గల శంఖవరం మండలంలో 16 కేంద్రాలు రౌతులపూడి మండలంలో 28 కేంద్రాలు మరమ్మతులకు ఎంపికైనయని, వీటిలో మరుగుదొడ్లు మరమ్మతులు విద్యుత్ సరఫరా నీటి సదుపాయం అంగన్వాడి కేంద్రాలకు

రంగులు వేయుట వంటి నాలుగు విధాలుగా పనులు భవనాల అవసరాన్ని బట్టి చేపడతారు అన్నారు. ఏడుగురు సభ్యులతో కమిటీలు వేయడం జరిగిందని అంగన్వాడి వర్కర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూపర్వైజర్ సచివాలయం ఇంజనీరింగ్ అధికారి ముగ్గురు తల్లులు కమిటీ సభ్యులుగా ఉంటారని ఆమె తెలిపారు పనులను




# యువగళం పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలించిన కాశి నవీన్ కుమార్

**రాజమహేంద్రవరం, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

ప్రభుత్వ అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూ రాష్ట్రంలోని ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ సాగుతున్న యువగళం పాదయాత్ర రేపు పిఠాపురం నియోజకవర్గంలో సాగనున్న నేపథ్యంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అధ్యక్షతన ఎస్.వి.ఎస్ వర్మ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో లిటీడీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు పిఠాపురం నియోజకవర్గం యు. కొత్తపల్లి మండలం యువగళం పరిశీలకులు కాశి నవీన్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం యు. కొత్తపల్లి వద్ద యువగళం పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని పాదయాత్రలోకి నారా లోకేష్ దృష్టికి వచ్చిన సమస్యలన్నింటిని అధికారంలోకి రాగానే తెలుగుదేశం పార్టీ పరిష్కరిస్తుందని అన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పేద ప్రజలకు అండగా తెలుగుదేశం, జనసేన పార్టీలు

## - కాకినాడ నగరాన్ని పేకాట, గంజాయిలకు ప్యారడైజ్‌గా మార్చేసిన వైఎస్సార్సీ నేతలు

## - స్వచ్ఛందంగా తరలివచ్చిన అశేష ప్రజానీకం - టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు కాకినాడ రూరల్ నియోజకవర్గంలో టిడిపి శ్రేణులు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. శుక్రవారం కరప మండలం ఉప్పలంక గ్రామంలోని మహిళలు లోకేష్‌కు హారతులు పట్టారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న అశేష జన వాహినికి లోకేష్ చేతులు జోడించి అభివాదాలు చేసుకుంటూ ముందుకు సాగారు. కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి పుష్పగుచ్ఛం ఇచ్చి భారీ గజమాలతో స్వాగతం పలికారు. జేఎన్టీయూ నుండి పాదయాత్రతో సర్పవరం జంక్షన్‌లో కాకినాడ పార్లమెంటరీ ఇంచార్జ్ జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు లోకేష్ చేరుకున్నారు. ప్రజలను ఉద్దేశించి లోకేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాకినాడలో అత్యధిక జనాభా కలిగిన మత్స్యకారుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో ఆదరణ పథకం కింద మత్స్యకారులకు సబ్సీడీపై బోట్లు, వలలు, ఇతర పనిముట్లు అందజేశామని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారుల పిల్లల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ కళాశాలలను ఏర్పాటు చేసి, మత్స్యకార యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. బీసీ సోదరులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, బీసీ, ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గాన్ని కరప్షన్ కన్నబాబు అవినీతితో పరుగులు పెట్టిస్తున్నాడని ఆరోపించారు. నియోజకవర్గంలో ఏ పని చేయాలన్నా స్థానిక ఎమ్మెల్యే కుటుంబానికి కప్పం కట్టాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని తుంగలోకి తొక్కిన ఘనత వైసిపి పార్టీకే దక్కుతుందన్నారు. పంట కాలువలో పూడికతీత లేక నీటికోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంగతి నా దృష్టికి వచ్చిందని, రూరల్ మండలంలో తాగునీరు, సాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నీటి సమస్యలను తక్షణం పరిష్కరించి, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ఉభయగోదావరి జిల్లాలలో రోడ్ల పరిస్థితి తీవ్ర అధ్వాన్నంగా ఉందని అన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి జగన్‌కు బినామీగా తయారయ్యారని, పెన్షనర్ ప్యారడైజ్ పిలుచుకునే కాకినాడ పట్టణాన్ని పేకాట, గంజాయి మత్తు పదార్థాలకు ప్యారడైజ్‌గా మార్చేశారని ఆరోపించారు. సిటీ ఎమ్మెల్యే దోపిడీ రెడ్డి అక్రమాలకు గురైన కబ్జా స్థలాలను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వెనకకు తెచ్చి వారికి అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. సభా ప్రాంగణంలో మహిళలు సైకో జగన్ పోవాలి చంద్రబాబు రావాలి ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రత్తిపాటి పుల్లారావు, జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, మాజీ హోం శాఖ మంత్రి నిమ్మకాయల చిన రాజప్ప, అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు,

కాకినాడ రూరల్ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణ మూర్తి, కాకినాడ రూరల్ జనసేన పార్టీ ఇంచార్జ్ పంతం నానాజీ, కాకినాడ సిటీ జనసేన ఇంచార్జి ముత్తా శశిధర్, టిడిపి మాజీ తెలుగు యువత అధ్యక్షుడు కటకం శెట్టి ప్రభాకర్, గుణ్ణం చంద్రమౌళి, నున్న దొరబాబు, వాసిరెడ్డి ఏసుదాస్, పెరాబత్తుల రాజశేఖర్, శ్రీనివాస్ బాబా అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు. ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సిఐ ఆకుల మురళీకృష్ణ ప్రత్యేక చర్యలు చేపట్టారు.



అంజంజి వినాయకుని ఆలయం వద్ద హోమాల్లో పాల్గొన్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

# శివయ్య సన్నిధిలో సంకటహార చతుర్దశి పూజలు

## - అంజంజి వినాయకునికి హోమాలు, అభిషేకాలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 1 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఒక్కొక్క దేవునికి ఒక్కొక్క రోజు ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మహిమాన్వితుడైన అంజంజి వినాయకుని ఆలయం వద్ద ప్రతి నెల సంకటహార చతుర్ధశి పూజల సందర్భంగా ప్రత్యేకంగా హోమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆలయంలో సంకటహార చతుర్ధశి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం ఎదురుగా భారీ ఎత్తున హోమాలు ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో గతంలో సంకట హర చతుర్ధశి పూజల్ని ఆలయం వరకు నిర్వహించేవారు. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత భక్తుల మనోభావాలకు అనుగుణంగా పలు పూజలు, సేవలను ఆర్జిత సేవలకు ప్రకటించి భక్తులు పూజలు జరుపుకునే అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో ప్రతి నెల నిర్వహించే సంకటహార చతుర్ధశిని ఆర్జిత సేవగా ప్రకటించి భక్తులకు భాగస్వామ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేదపండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంజంజి వినాయక ఆలయం ప్రసిద్ది చెందినది. శ్రీకాళహస్తిని సుమారు 35సంవత్సరాల పాటు పరిపాలించిన పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో మొదటి పూజలు నిర్వహించిన తరువాత ప్రచారం చేపట్టేవారు. ఈ నేపథ్యంలో ఈ ఆలయానికి ఎంతో ప్రాశస్త్యం వచ్చింది. ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత సంకట హర చతుర్ధశి పూజలను అర్జిత సేవగానే కాకుండాభారీ ఎత్తున హోమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం పూజల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తో పాటు సభ్యులు కొండూరు సునీత, ప్రత్యేక ఆహ్వాన సభ్యురాలు శ్రీదేవి, వేదపండితులు అర్ధగిరిశర్మ, ఆలయ అర్చకులు చరణ్‌శర్మ, గోవిందశర్మ, మరియు పట్టణ ప్రముఖులు వెంకటసుబ్బయ్య, ఆలయాధికారులు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుదర్శన్‌నాయుడు, సుధాకర్, సుదర్శన్‌రెడ్డి, మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కక్షసాధింపులు తప్ప, కేంద్ర పథకాలపై శ్రద్ధలేదు

## టిడిపి పార్లమెంటరీపార్టీ సమావేశం అభిప్రాయం



**అమరావతి, డిసెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం వివిధపథకాల కింద రాష్ట్రానికి నిధులు ఇస్తున్నా, వాటిని సద్వినియోగం చేసుకోవటంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి పార్లమెంటరీ పార్టీ అభిప్రాయం వ్యక్తంచేసింది.. శుక్రవారం సాయంత్రం ఉండవల్లిలో టిడిపి అధినేత చంద్రబాబు నివాసంలోపార్లమెంటర్లీ పార్టీ సమావేశం నిర్వహించారు.. రానున్న పార్లమెంట్ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించి ప్రస్తావించాల్సిన అంశాలపై ఈసమావేశంలో చర్చించారు.. కేంద్ర ప్రభుత్వం పలు పథకాలకు విరివిగా నిధులు ఇస్తుందని అయితే నేడు రాష్ట్రవాటా నిధులు విడుదల చేయకపోవటం వల్ల అనేక పథకాలు నిలిచిపోయాయని నేతలు పేర్కన్నారు. దీనివల్ల అంతిమంగా రాష్ట్ర ప్రజలు నష్టపోయారని సమావేశం అభిప్రాయం వ్యక్తంచేసింది.. రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయ కక్ష సాధింపులపై ఉన్న శ్రద్ధ నిధుల సద్వినియోగంపై లేదని నేతలు9 పేర్కొన్నార. రాష్ట్రంలో వ్యవస్థలు గాడి తప్పి వ్యవహరిస్తున్న విధానాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించాలని ఎంపిలకు చంద్రబాబు సూచించారు..అన్నివిధాలా విఫలమైన జగన్ ప్రభుత్వం ఓటర్ల జాబితాలో అక్రమాల ద్వారా లబ్ధిపొందాలని చూస్తోందనానరు.. ఈ అంశంపై ఢిల్లీలో గళం విన్పించాలని పార్టీ అధినేత చంద్రబాబు ఎంపిలకు సూచించారు.. పోలవరం ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంచేయటం, విభజన చట్టం హామీల సాధనలో విఫలం వంటి అంశానాలను లేవనెత్తాలని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజాసమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావన ద్వారా జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చంద్రబాబు పార్టీశ్రేణులకు సూచించారు. సమావేశంలో ఎంపిలు రామ్మోహన్‌నాయుడు, కేశినేని నాని, కనకమేడల రవీంద్రకుమార్, నిమ్మల రామానాయుడు, కంభంపాటి రామ్మోహనరావు, టిడిజనార్ధన్,గురజాల మాల్యాద్రి పాల్గొన్నార.



# నాగార్జునసాగర్ వద్ద ప్రభుత్వం చేసిన చర్యలో న్యాయం,ధర్మం ఉన్నాయి

## - మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** నాగార్జునసాగర్ వద్ద ఏపీ ప్రభుత్వం చేసిన చర్య న్యాయపరమైందని,,దర్మమైదని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు.రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవడానికే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.శుక్రవారం అంబటి రాంబాబు ఇక్కడి మీడియాతో మాట్లా డుతూ నాగార్జున సాగర్ వివాదంపై స్పష్టతను ఇచ్చారు.తాము తెలంగాణా భూభాగంలోకి వెళ్ళలేదని చెప్పారు. రాష్ట్ర విభజన సమయంలో సాగర్ గేట్లను సమంగా పంచారన్నారు.ఏపీ గేట్లను కుడా అధికారులే ఆపరేట్ చేస్తున్నారు.కుడి కాల్వ నిర్వహణ తెలంగాణా చేతుల్లోకి ఎందుకు వెళ్ళిందో ఆలోచించాలన్నారు.ఏపీ భూభాగంలోను తెలంగాణా పోలీసులు చెక్‌పోస్టులు ఉన్నాయన్నారు. మేం తెలంగాణా వారి గేట్లు ఆపరేట్ చేయలదన్నారు.మంచినీటి కోసం కుడా తెలంగాణా అనుమతి తీసుకోవాలా?. 2వేల క్యూసెక్కులు మంచినీటి కోసం విడుదల చేసామన్నారు. తెలంగాణలో మా పార్టీ లేదన్నారు. అక్కడ ఏ పార్టీని గెలించాల్సిన అవసరం మాకు లేదన్నారు. మా నీటి విడుదల చేసుకునే స్వేచ్ఛ మాకు కావాలన్నారు.శ్రీశైలం ఎడమ విద్యుత్తు కేంద్రాన్ని తెలంగాణా వాడుకుంటొంది.పరిమితికి మించి విద్యుత్తు ఉత్పత్తి చేస్తోందన్నారు.ఏపీ హక్కులను సాధించుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు.ఇప్పటికీ తెలంగాణ దయాదాక్షిణ్యాలపైనే మేం ఉన్నారు. తెలంగాణా వాటా మేం అడగం , మా వాటా వదులుకోమన్నారు. ఒకపై ఏపీ వాటా వినియోగంపై మేమే నిర్ణయం తీసుకుంటామన్నారు.ఇది మన రాష్ట్ర సమస్య అన్నారు.దీనికి రాజకీయాలద్దే ప్రయత్నాలు మంచిది కాదన్నారు.ఈ అంశంపై రాష్ట్రపోలీసుల పట్ల దుదుకుగా వ్యవహరించిన తెలంగాణా పోలీసులపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు.

# ముగిసిన సీటెట్ దరఖాస్తు గడువు

## జనవరి 21న సీ-టెట్ పరీక్ష

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** కేంద్రీయ విద్యాలయాలతోపాటు.. సీబీఎస్ఈ స్కూల్స్‌లో ఉపాధ్యాయుల నియామకం కోసం నిర్వహించే సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(సీటెట్) పరీక్షకు సంబంధించిన దరఖాస్తు గడువు ముగిసింది. వచ్చే ఏడాది జనవరి 21న పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షల తేదిని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. సీటెట్ 18వ ఎడిషన్‌కు సంబంధించిన పరీక్షను జనవరి 21న నిర్వహించాలని నిర్ణయించినట్టు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన వివరాలను సీటెట్ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచింది. పేపర్-1ను ఉదయం9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. పేపర్-2ను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా 20 భాషల్లోన 135 నగరాల్లో సీటెట్ పరీక్షను నిర్వహించనున్నారు. సీటెట్ 18వ ఎడిషన్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని వెబ్‌సైట్‌లో పొందుపరచినట్టు సీబీఎస్ఈ ప్రకటించింది.

సిలబస్, లాంగ్వేజెస్, ఎలిజిబిలిటీ క్రైటీరియా, పరీక్ష ఫీజు వివరాలు, పరీక్ష కేంద్రాలు, ముఖ్యమైన తేదిలను వెబ్‌సైట్‌లో పొందుపరిచామని.. అభ్యర్థులు వెబ్‌సైట్‌ను చూసి దరఖాస్తులను అప్‌లోడ్ చేసుకోవాలని సీబీఎస్ఈ సూచించింది.

# హైకోర్టులో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఊరట

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ధర్మపురి ఎమెల్యేగా కొప్పుల ఎన్నిక చెల్లదంటూ దాఖలైన పిటిషన్‌కు తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2018 లో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటి చేసిన కోప్పుల ఈశ్వర్ తన ఎన్నికల అఫిడఫిట్‌లో తప్పుడు వివరాలు సమర్పించి ఎన్నికల కమిషన్‌తో పాటు ప్రజలను కూడా తప్పుదోవ పట్టించారని, అంతేగాక వివి పాట్లు లెక్కించ కుండానే ఆయన గెలిచినట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారని అందువల్ల ఆయనపై అనర్హత వేటు వేయాలని కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం మరోమారు విచారించిన న్యాయస్థానం అడ్లూరి పిటిషన్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్‌పై ఈశ్వర్ 441 ఓట్లతో గెలిచారు. ఇదిలా ఉండగా, తాజాగా జరుగుతున్న ఎన్నికల్లో కూడా ఇరువురు నేతలు ధర్మపురి నియోజకవర్గం నుంచి ఆ పార్టీల నుంచే ఎన్నికల్లో తలపడు తుండడం విశేషం. నవంబర్ 30 న ఎన్నికల పోలింగ్ జరగగా, ఈ నెల 3న ఫలితాల ప్రకటన జరగనుంది.

# హైటెక్స్‌లో ఎస్‌బిఐ మెగా ప్రాపర్టీ షో

## ప్రారంభించిన చీఫ్ జనరల్ మేనేజర్ ఉషా




**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** హైదరాబాద్ కొండాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ హాల్‌లో ఎస్‌బి మెగా బిల్డర్ల హోస్ట్‌ను (ప్రాపర్టీ షో) నిర్వహిస్తోంది. మూడు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమాన్ని శుక్రవారం ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ ఉషాగౌతమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా ప్రముఖ బిల్డర్లను ఒకే వేదికపై తీసుకురావడం జరిగిందన్నారు. రియల్ ఎస్టేట్ పరిశ్రమకు తమ బ్యాంకు ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. రియల్ ఎస్టేట్ పరిశ్రమకు మద్దతు ఇవ్వడంమే కాకుండా నిబద్ధతతో వ్యవహరిస్తోం దన్నారు. ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ పరిధిలో రెండు సంవత్సరాల్లో రియల్‌ఎస్టేట్‌కు సంబంధించిన ఫైనాన్స్ మూడు రెట్లు పెరగిందని వివరించారు. అలాగే వాణిజ్య సంబంధిత స్థలాల విషయంలో కూడా వృద్ధి జరుగుతోందన్నారు. హైదరాబాద్ సర్కిల్‌లో 57 వేల కోట్ల రూపాయల పోర్ట్‌పోలియోను దాటిందని, గత మూడేళ్లలో 23 వేల కోట్ల రూపాయలు పెరిగిందని పేర్కొన్నారు. మార్కెట్ సర్వే ప్రకారం రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో 40 శాతం వృద్ధి నమోదవుతోందని వెల్లడించారు. ఈ ప్రాపర్టీ షో సందర్భంగా మంజూరు చేసే రూణాలపై 0.25 శాతం వడ్డీ రాయితీ, ప్రాసెసింగ్ ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. ఈ ప్రాపర్టీ షోను వినియోగదారులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బిల్డర్లకు లేఖలు, ఖాతాదారులకు గృహాలకు సంబంధించిన రుణ మంజూరు పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సర్కిల్ సిజిఎం రాజేశ్‌కుమార్, జనరల్ మేనేజర్ మంజూశర్మ, జనరల్ మేనేజర్ దేబాశిష్‌మిత్ర, క్రెడాయ్ అధ్యక్షుడు బి జగన్నాధరావు, జనరల్ సెక్రటరీ విద్యా సాగర్, నరెడ్కో అధ్యక్షులు సునీల్ చంద్రారెడ్డి, ఇతర ఎస్‌బిఐ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# అమలులోకి కొత్త మద్యం పాలసీ

## రెండేళ్లపాటు కొనసాగింపు

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా కొత్త మద్యం పాలసీ శుక్రవారం నుంచి అమలులోకి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2620 మద్యం దుకాణాల లైసెన్సు గడువు ముగియడంతో కొత్త పాలసీ అమలులోకి వచ్చింది. దీంతో ఇటీవల కొత్త మద్యం దుకాణాల కోసం నిర్వహించిన టెండర్లలో షాపులు దక్కించుకున్న వారు రెండేళ్ల పాటు మద్యం దుకాణాలను నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం తొలి సారిగా మద్యం దుకాణాల నిర్వహణకు సంబంధించి సామాజికవర్గాల వారీగా రిజర్వేషన్లను ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా 786 దుకాణాలు గౌడ్స్, ఎస్సీ, ఎస్టీలకు దక్కాయి. డిసెంబర్ 1న నుంచి కొత్త మద్యం పాలసీ అమలు కానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఒక్క నవంబర్ నెలలోనే మద్యం విక్రయాల ద్వారా ఒక్క నవంబర్ నెలలోనే రూ.2200 కోట్ల విక్రయాలు జరిగినట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు కూడా నవంబర్ నెలలోనే జరగడంతో భారీగా అమ్మకాలు జరిగాయి. కాగా, తెలంగాణలో కొత్త మద్యం పాలసీలో భాగంగా జనాభా వారీగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# సంపూర్ణ మెజార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం

## ఇబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో సంపూర్ణ మెజార్టీ సాధించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఈబీసీ జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు.

ఈనెల 9న కాంగ్రెస్ నేతృత్వంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటవుతుందని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయనిక్కడ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తాము ఇటీవల తెలంగాణవ్యాప్తంగా నిర్వహించిన జన చైతన్య యాత్రలో భాగంగా అన్ని వర్గాల ప్రజలను కలవడం జరిగిందనీ, వారంతా బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్న విషయం స్పష్టమైందన్నారు. అన్ని వర్గాలకు అన్యాయం చేసిన కేసీఆర్ నియంత పాలనను గద్దె దింపాలన్న నిర్ణయానికి తెలంగాణ ప్రజలు వచ్చారన్నారు.

# పర్యాటక శాఖ ప్రధాన కార్యాలయంలో అగ్నిప్రమాదం

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర పర్యాటక శాఖ ప్రధాన కార్యాలయంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో ఉన్న ఆ శాఖ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలకు ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లోని ముఖ్యమైన ఫైళ్లతో పాటు కంప్యూటర్లు, ఫర్నీచర్ ఆగ్నికి ఆహుతైనట్లు సమాచారం. కార్యాలయంలోని మొదటి అంతస్తులో మంటలు అంటుకున్న విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

**కంప్యూటర్లు, ముఖ్యమైన ఫైల్స్ ఆహుతి**

కార్యాలయం కింద ఉన్న రెండు కార్లపై అగ్ని కీలలు పడటంతో అవి కూడా కాలి బూడిదయ్యాయి.

కాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ పర్యాటక శాఖ ప్రధాన కార్యాలయంలో అగ్ని ప్రమాదం ఘటన చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రమాద స్థలాన్ని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అగ్ని ప్రమాదం ఉద్దేశ్యపూర్వకంగా చేసినట్లు ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారుతుందనే కారణం వల్లనే ఈ ప్రమాదాన్ని సృష్టించారనీ, బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి బాగోతం బట్టబయలు కాకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల పర్యాటక శాఖ ఎండీ మనోహర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వానికి అను కూలంగా వ్యవహ రిస్తున్న కారణంగానే ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసిందనీ, ఈ ప్రమాదంలో ఆయన ప్రమేయంపై విచారణ జరిపించాలని ఈ సందర్భంగా నారాయణ డిమాండ్ చేశారు.

# రైతు సబ్సిడీ దారిమళ్లింపునకు కెసిఆర్ పావులు

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రైతులకు సబ్సిడీలు ఇవ్వకుండా రైతుబంధు డబ్బులు రూ.5వేల కోట్లు దారి మళ్ళిం చేందుకు కెసిఆర్ పావులు కదుపుతున్నట్లు సమాచారం అందిందని టిపిసిసి ప్రచారకమిటటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ ఆరోపించారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ సపోర్టు చేస్తున్న అధికారులు, కాంట్రాక్టర్లు ఆరిపోతున్న దీపానికి సహకరింస్తే మీ బ్రతుకు ఆగం కావడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ధరణిలో రాత్రికిరాత్రి భూముల పేర్లు మార్చుకుంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరిగిన అవినీతిపై కల్వకుంట్ల కుటుంబంను వదిలిపెట్టంఅని ఆయన అన్నారు.

# రికార్డు స్థాయిలో 1,015.6 మెట్రిక్ టన్నుల సరకు రవాణా

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 1, ప్రభాతవార్త:** సరుకు రవాణాలో భారతీయ రైల్వే 128.4ఎం.టి సరుకు రవాణా సాధించింది... ఇదే కాలానికి గత సంవత్సరం సరుకు రవాణా లోడింగ్ కంటే 4.3 శాతం మెరుగుదలను సాధించింది. ఏపిల్- నవంబర్ 2023 వరకు గత సంవత్సరం 978. 724 ఎం.టి లోడింగ్‌కు భారతీయ రైల్వేలు మొత్తం గా 1015.669 ఎం.టి సరుకు రవాణాను సాధించించాయి. ఇదే కాలానికి గత సంవత్సరం లోడింగ్ కంటే సుమారు 36.9445 ఎంటి మెరుగుపడింది. రైల్వేలు గత ఏడాదితో పోలీస్తే రూ.105905.1 కోట్ల నుంచి రూ.110007.5 కోట్లు ఆర్జించాయి. ఇది గదేడాదితో పోలిస్తే సుమారు రూ. 4102.445 కోట్ల ఆదాయం అధికంగా ఉంది. గత సంవత్సరం లోడింగ్‌కు పోల్చితే 128.419 ఎం.టి యొక్క సంస్థాగతంగా సరుకు రవాణా సాధించింది. ఇది గత సంవత్సరం కంటే దాదాపు 4.33 శాతం మెరుగుదల సరుకు ఆదాయం రూ. నవంబర్ 2022లో రూ. 13559.83 కోట్ల సరుకు రవాణా ఆదాయానికి పోలిస్తే నవంబర్ 2023లో 14077.94 కోట్లను సాధించింది. దీంతో గత సంవత్సరంతో పోలిస్తే దాదాపు 3.82 మెరుగుదల చూపించింది. భారతీయ రైల్వే బొగ్గులో 65.48 ఎం.టీ,ఐరన్ ఓర్‌లో 14.99 ఎం.టి, పిగ్ ఐరన్,నినిష్ట్ స్టీల్‌లో 5.25 ఎం.టీ సిమెంట్‌లో 5.58 ఎంటి,4.61 ఎం.టి క్లింకర్‌లో,3.82 ఎం.టీ ఫుడ్ గ్రేన్స్‌లో ఎం.టి ఇజిజర్ ఫటిలేర్ 5 నవంబర్,2023లో మినరల్ అయిల్‌లో 4.176 ఎం.టి కంటైనర్‌లలో 6.91 ఎం.టి, బ్యాలెన్స్ ఇతర వస్తువులలో 8.59 ఎంటి. సరకు రవాణా చేసింది. హంగ్రీ ఫర్ కార్గో అనే సూత్రాన్ని అనుసరించి,వ్యాపారాన్ని సులభతరం చేయడానికి అలాగే పోటీ దరలకు సర్వీసెస్ డెలివరీని మెరుగుపరచడానికి భారతీయ రైల్వే నిరంతర ప్రయత్నాలు చేసింది.

# వేలమందికి ఉపాధినిస్తూ కోట్ల వ్యాపారం..

'ఇంట్లో నుంచి రూపాయి కూడా వాడొద్దు. వ్యాపారం పెట్టాక.. అద్దె చెల్లించాలి శీలా చిట్లిలపిల్లి వ్యాపారం చేస్తాననప్పుడు ఆమె భర్త పెట్టిన నిబంధనలివి! గృహిణి.. ఏ మాత్రం అనుభవం లేకుండా ఒంటరిగా ప్రయాణం ప్రారంభించారామె. వేలమందికి ఉపాధినిస్తూ రూ.కోట్ల సామ్రాజ్యాన్ని ఎలా నిర్మించగలిగారు?



'నాన్నది దుస్తులు, నగల వ్యాపారం. భర్త ఎలక్ట్రానిక్ పరికరాల సంస్థ 'వీగార్డ్' అధిపతి. కావాల్సినంత డబ్బు, సౌకర్యాలు, పేరు ప్రఖ్యాతలు. ఇంకా నీకేం తక్కువైంది? నా ఆలోచన విన్నాక తోటివారే కాదు.. నా భర్త కుచవ్‌సేఫ్ కూడా ఇదే ప్రశ్న అడిగారు. నా ఉనికి భార్య, కూతురుగానేనా అనడిగా. అప్పుడాయన ఆశ్చర్యపోయి ఆఫీసులో తనకు సాయం చేయమన్నారు. నాకూ అప్పటికి ఏ ఆలోచనా లేకపోవడంతో సరేనన్నా'నంటారు శీలా. ఈమెది కేరళలోని త్రిస్సూర్. బిఎస్సీ హోమ్‌సైన్స్ చేశారు. హాకీ క్రీడాకారిణి కూడా. కానీ పెళ్లయ్యాక ఇంటికే పరిమితం అయ్యారు. ఇద్దరు పిల్లలూ కాస్త పెద్దయ్యాక సొంతంగా ఏదైనా చేయాలనుకున్నారు. భర్త సలహా మేరకు ఆఫీసుకి వెళ్లినా అది తన వల్ల కాదన అర్థమైందామెకు.

**దక్షిణాది వారికోసం...** ఎంత ప్రయత్నించినా ఆ ఎలక్ట్రానిక్ వస్తువులు నాకు ఆసక్తి కలిగించలేదు. అలాగని ఖాళీగా ఉండటం ఇష్టం లేదు. అందుకే నాకు ఆసక్తి ఉన్న వస్త్ర వ్యాపారాన్ని ప్రయత్నిస్తానన్నా. అప్పుడు మావారు 'కుటుంబ ఆదాయంలోంచి రూపాయి ఇవ్వను. ఆఫీసు నిర్వహించుకోవడానికి స్థలమిస్తా. కానీ దానికీ అద్దె ఇవ్వాలన్నారు. నేనూ సరేనన్నా. కొంత అప్పుగా తీసుకుని పదిమందితో 1995లో 'మీ స్టార్' ప్రారంభించా. అప్పట్లో దక్షిణ భారతదేశంలో పెళ్లైన మహిళలకు వస్త్రధారణంటే చీరలే. ప్రసవమై ఇబ్బందిగా ఉన్నా అవే కట్టుకునేవారు. పెద్ద షాపుల్లో చుడీదార్‌లు దొరికినా మెరుపులతో మనవాళ్లకు తగ్గట్టుగా ఉండేవి కాదు. నేను వాటిపై దృష్టిపెట్టా. మీ గార్డ్ అప్పటికే పేరున్న బ్రాండ్ కాబట్టి.. నా ప్రయాణం సులువేన అనుకున్నా. నెలలు గడిచినా ఒక్క ఆర్డరూ రాలేదు. శాంపిల్ చూడటానికి అంగీకరించేవారు కాదు.కానీ నేను పట్టుబట్టి భిన్న వస్త్రాలు, ఎంబ్రాయిడరీ ప్రయత్నించేదాన్ని. స్వయంగా షాపులకు వెళ్లి చూపించేదాన్ని. ఇతరులకు పరిచయం చేయడానికి నేనే వేసుకునేదాన్ని కూడా. అలా కొనుగోళ్లు మొదలయ్యాయి అని గుర్తు చేసుకుంటారామె.

**వారికి సాయపడాలని....** అప్పట్లో లోదుస్తులు ముంబయి నుంచి వచ్చేవి. సకాలంలో సరఫరా అయ్యేవి కాదు. అప్పుడు ఓ డీలర్ కోరిక మేరకు వాటి తయారీపై దృష్టిపెట్టారు శీలా. లోదుస్తులు తయారీపై అవగాహనే లేదు. కొన్ని రకాల తెచ్చివాటిని విడదీసి పరిశీలించా. సౌకర్యంగా ఉంచే వస్త్రాల కోసం వెదికి తయారీ ప్రారంభించా. ఇక్కడా సమస్యే! తయారు చేశాక లోకల్ బ్రాండ్లు వద్దనేవారు. ఫొటోలు తీసి మ్యాగజీన్లలో యాడ్ కోసం ఇస్తే వేయనన్నారు. దీంతో చిన్న చిన్న బోర్డులు, హోర్డింగులు తయారు చేయించా. అది చూసి మావారి స్నేహితులు 'ఏంటి ఈ నామోషీ పనులు? మీ ఆవిడ నీ సంస్థ పరువంతా తీస్తోందన్నారట. దీంతో ఆయన కోపగించుకున్నారు. అది నా వ్యాపారమని నచ్చజెప్పాక అర్థం చేసుకున్నారు. లోదుస్తులే కాదు షేప్‌వేర్, బ్లవుజులు, లెగ్గింగ్స్ ఇలా కాలానికి అనుగుణంగా తయారు చేసుకుంటూ వచ్చా. ఇప్పుడు మా ఉత్పత్తులు అమెరికా, యూకె, దుబాయి, గల్ఫ్ దేశాలకూ ఎగుమతి అవుతున్నాయంటారు శీలా. దేశంలోని సంపన్న మహిళల్లో ఈమె కూడా ఒకరు. తన వ్యాపారం గత ఏడాది రూ. 540కోట్లు. వ్యాపారవేత్తగా ఎన్నో ఒడుదొడుకులు చూశారామె. అందుకే అలాంటివారికి సాయపడాలని 2017లో 'వెన్-విమెన్ ఆంత్రప్రెన్యూర్స్ నెట్‌వర్క్' ప్రారంభించారు. మహిళా వ్యాపారవేత్తలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి వారికి మెంటారింగ్, అవసరమైన శిక్షణతోపాటు అవకాశాలనూ కల్పిస్తున్నారు.

**'వద్దు.. చేయలేవు..** మీ ఆయన పరువు తీయకు అంటూ మొదట్లో నాకెన్నో ఉచిత సలహాలు. ఏపని చేసినా వ్యతిరేకించే వారెప్పుడూ ఉంటారు. మీ మనసు చెప్పిందా.. చేసుకుంటూ వెళ్లండి. మొదట నేనొక్కదాన్నే ఇప్పుడు కేవలం మహిళలే వెయ్యిమంది నా ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఓ సామాన్య గృహిణిని.. నేను చేసినప్పుడు మీరూ చేయగలరు' అంటారు శీలా. ❑

# పని అలసట తప్పాలంటే !



**వర్క్ బర్న్‌వుట్.. ఈ మధ్య ఎక్కువగా వినిపిస్తోన్నమాట. పనిపై విరక్తి, సహ ఉద్యోగుల పట్ల విముఖత, విపరీతమైన అలసట. . దీని చిహ్నాల్లో కొన్ని. ఇల్లు, ఆఫీసు మధ్య నలిగిపోయే మనలో ఇదెక్కువగా కనిపిస్తోందట. ఫలితంగా కెరియర్‌ని వదులుకుంటున్న వారూ ఎందరో దీన్నుంచి తప్పించుకోవాలా? నిపుణుల సూచనలివిగో !**

- సకాలంలో పని అవ్వాలన్న తొందర మనకు. విరామాలనీ పట్టించుకోకుండా చేసేస్తుంటాం. రోజులకొద్దీ అలాగే కొనసాగితే శరీరం ఎలా తట్టుకుంటుంది? ఆఫీసులో కొన్ని విషయాలు తెలియవు. పోనీ అర్థం చేసుకోవడానికి సమయం పడుతుంది. ఇదీ మానసిక అలసటకు దారితీస్తుందట. పక్కవాళ్లు వెక్కిరిస్తున్నారనో, ఏమనుకుంటున్నారో అన్న ఆలోచనలూ మెదడుపై భారం చూపుతాయి అంటున్నారు నిపుణులు. కాబట్టి పనిని భారం అనుకోవద్దు.
- పనన్నాక పొరపాట్లు మామూలే. పెద్దవైతే సరే! చిన్నవాటికీ తిడుతోంటే బాధనిపిస్తుంది కదూ. ఇంకోసారి ఎక్కడ పొరపాటు దొర్లుతుందో అన్న కంగారు. ఇదీ మెదడుకు భారంగా మారుతుందట. అలాకాక నెమ్మదిగా చెబితే మనమే ఇంకోసారి అలా జరకుండా జాగ్రత్త పడుతుంటాం కదా అనిపిస్తుంది. నిజానికి ఆ తీరు ఇంకా బాగా చేయాలి. తప్పులకు తావివ్వొద్దన్న ఆలోచనని ప్రేరేపిస్తుందట. మరి మీరూ ఇతరుల విషయంలో అలానే చేస్తున్నారా? లేకపోతే ఇప్పట్నుంచైనా అనుసరించండి. ఒక మంచి పని చేసినప్పుడు మనసుకుతెలియని ఆనందం. దాన్ని ఆఫీసులోనూ పాటించండి. సరిచేసుకునే వీలుంటే అవకాశమివ్వండి. ఇదీ సాయమే.
- ఆఫీసుకు సమయం మించి పోతుందని హడావుడి. తిరిగి ఇంటికి చేరాలనే హడావుడి. దీంతో అలసట మామూలే. ఆ సమయంలోనూ చిన్న వ్యాపకాలను పెట్టుకోండి. అంటే.. డెస్క్ మీద ఓ మొక్కను పెట్టుకొని అలసటగా అనిపించినప్పుడు దాని బాగోగులు చూసుకోవడం, స్నేహితులతో భోజనాన్ని నింపాదిగా ముగించడం, వీలుంటే చిన్న కునుకు.. అలాగన్న మాట. స్నేహితులు, ఇంట్లో వాళ్ల బాగోగులు చూసుకోవడానికి వెనుకాడం. దాన్ని అతి ముఖ్యమైందిగా భావిస్తాం. మీ గురించి మీరూ అంతే శ్రద్ధ చూపండి. స్వీయప్రేమకు మించిన ఒత్తిడి తగ్గించే కారకం మరోకటి ఉండదు. ❑

# వేడుకల్లో పరికిణీ ఓణీ

వేడుకలు, పండగ వచ్చిందంటే చాలు.. పరికిణీ ఓణీలకే పట్టం కడతారు అమ్మాయిలంతా. అలాగని ఎప్పుడూ ఒకే స్టైల్‌లో ధరించడానికి మాత్రం ఇష్టపడరు. ఆధునిక శైలిని అందిపుచ్చుకుంటూ సరికొత్త డ్రేప్‌లతో వారెవ్వా అనిపిస్తున్నారు. మీరూ అలా తయారవ్వాలనుకుంటే ఈ చిట్కాలు చక్కగా ఉపయోగపడతాయి.







చీర కట్టుకోవడంపై ఆసక్తి లేనివారు.. దానితోనే హాఫ్ శారీ కట్టే ప్రయత్నం చేయొచ్చు. ఇందుకోసం చక్కటి అంచున్న పరికిణీ ఎంచుకోవాలి. దీనికి కాంట్రాస్ట్‌గా ఓ పట్టు చీరను తీసుకుని పల్లూ భాగాన్ని వదిలి. మరోకొన నుంచి పావు వంతుకిపైగా కుచ్చిళ్లు పోసుకోవాలి. వీటిని పరికిణీ ముందు భాగంలో కదలకుండా పెట్టాలి. తర్వాత మిగిలిన చీరను తీసుకుని కొంగుకి ప్లీట్స్ పెట్టి వెనుక నుంచి ముందుకు తెచ్చి వదులుగా ఎడమ భుజంపై నుంచి వేసుకుంటే సరి. లుక్ అదిరి పోతుంది.

నవతరం ఆడపిల్లల్ని ఎక్కువగా మెప్పిస్తోన వాటిల్లో క్రాప్‌టాప్ హెంగాలొకటి. వీటితోనే వేడుకలకు హాఫ్ శారీ లుక్ తెచ్చేద్దాం. ఇందుకోసం ఓణీగా చక్కటి పట్టు చీరను ఎంచుకోండి. దీంట్లో కుచ్చిళ్లన్నీ నడుము వెనుక పరుచుకునేలా చేసి ఆపై రెండు కొనల్ని తీసుకుని సాధారణ ఓణీలా కట్టేయండి. బుట్టబొమ్మలా కనిపిస్తారు. సన్నగా ఉన్నవారికి ఈ ఎంపిక బాగుంటుంది.

కావాల్సినంత పొడవులో కొంగుకోసం కుచ్చిల్లు పోసి భుజం మీద వేసుకుని కదలకుండా పిన్ను పెట్టేయండి. ఇప్పుడు కుచ్చిళ్ల మడతలకు అనుగుణంగా ముందు వైపు మిగిలిన భాగాన్ని వదులుగా వెనక్కి తీసుకొచ్చి పరికిణీ లోపలికి కదలకుండా పెట్టేయాలి. ఆ పైన దానికి మ్యాచింగ్‌గా మరో ఓణీని నయా స్టైల్‌తో మెరిసి పోవచ్చు.

**చెలి చిట్కా**

బఠాణీన్ని ఉడికించేటపుడు చిటికెడు వంట సోడా కలిపితే నీరు పొంగదు. అవీ త్వరగా ఉడుకుతాయి. ❑

# ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో దృష్టి లోపాలు- 2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి



**హైపరోపియా :** దీన్నే దూర దృష్టి, ప్లస్ పవర్ దృష్టి లోపం, దూరదృష్టి, హైపర్ మెట్రోపియా అం టారు. పిల్లల్లో 16.5% మంది దగ్గరి వస్తువు లు చూడలేరు. దూరంగా ఉన్నవి చూస్తారు ఐ బాల్ ఆక్సిస్ తక్కువగా ఉండడం వల్ల రెటీనా వెనుక వైపు ప్రతిబింబం పడుతుంది. ఇది మగపిల్లల్లో ఎక్కువ..

**3 అస్టిగ్ మాటిజమ్ :** ఇది పిల్లల్లో 218% ఉంటుంది. రెటీనా మీద కాంతి సమానంగా పర్చుకోవడం వల్ల రెండు కన్నుల్లో దృష్టి లోపాలుంటాయి. ఒక కన్నులో దగ్గరి దృష్టి ఉంటే, మరొక దానిలో దూరదృష్టి ఉంటుంది. కార్నియా అబ్‌నార్మల్ (కర్వేచర్) వంపు కల్గి ఉండడం వల్ల రెండు డిఫరెంట్ లోకేషన్స్‌లో ప్రతిబింబం ఏర్పడుతుంది.

**వ్యాధి లక్షణాలు :** బ్లాక్ బోర్డుమీద అక్షరాలు సరిగా కనిపించకపోవడం, కళ్ళు చికిలించి చూడడం, కళ్ళు మాటిమాటికి అర్వడం, తప్పులు రాయడం, కళ్ళు వాల్చి వ్రాయడం, దగ్గరిగా కూర్చోవడం, తలనొప్పి, కళ్ళు నీరు కారడం, చూపు మసకగా ఉండడం, కళ్ళు రుద్దడం, అలసలు, కంటిపై వత్తిడి పెరగడం, మెల్ల, సరిగా చదవలేకపోవడం, స్కూల్‌కి వెళ్ళాలనిపించక పోవడం, దురదలు (6%) కంటినొప్పి (18%) చూపులో తేడా (71%) వంటి లక్షణాలుంటాయి.

**నిర్ధారణ :** సైక్లోప్లీజిక్ రిఫ్రాక్షన్ చేసి ఎంత దృష్టిలోపం ఉందో కనుక్కో వడం, విజన్ టెస్ట్, డైలెటేడ్ ఎగ్జామినేషన్, స్లిట్‌ల్యాంప్ టెస్ట్ ఆటోరిఫ్రాక్టరీ మీటర్, ఫండస్ ఎగ్జామి నేషన్, రెటినోస్కోపీ, టోఫోగ్రఫీ ద్వారా కార్నియల్ లోపాలు న్నాయా అని కనుగొనాలి.

**కాంప్లికేషన్స్ :** మయోపిక్ రెటినల్ డిటాచ్‌మెంట్, రెటీనల్ డిజినేరేషన్ మెల్ల, కార్నియల్ వీక్‌నెస్, అంధ్యత్వం, ఐస్ట్రెయిన్, చూపు మసకగా, తలదిమ్ము వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**జాగ్రత్తలు :** పిల్లల్లో వీటిని తేలికగా గుర్తించలేము. వీటికి ప్రివెన్షన్ లేదు. సకాలంలో ట్రీట్ చేయడం వల్ల ముదిరి పోకుండా చూడాలి. కంటి ఎదుగుదలని బట్టి 6 నెలల కొకసారి చెక్ చేయించాలి నిర్లక్ష్యం చేయరాదు. స్కూల్లో, ఇంట్లో చదవడానికి ఇబ్బందిపడుతుంటే కంటి పరీక్షలు చేయించాలి. పిల్లలకి దృష్టిలోపం ఉన్నా లేకున్నా ప్రతి సంవత్సరం టెస్ట్ చేయించడం అన్ని విధాలా మంచిది. కాంతి కిరణాల్ని మెదడుకి తీసుకోనిపోయేది రెటీనా ఇది సంక్లిష్టమైనది. కంటి చూపు ఉండి కూడా ఎటువంటి దృష్టిలోపాలు లేకుండా చూడాలి. గాలి, వెలుతురు ఉన్న ప్రదేశంలో ఉండాలి. నాల్గుగోడలకీ పరిమితం కాకుండా, ఆరుబైట ఎక్సర్‌సైజ్‌లు, ఆటలు ఆడుకోవడం మంచిది. దృష్టిలోపాల్ని సరిదిద్దడానికి సులభమైన, సురక్షితమైన చికిత్స కంటి అద్దాలు. మయోపియా ఉన్నవారికి పుటాకార (కాన్‌కెన్) అద్దాలు, హైపరోపియా ఉన్నవారికి కుంభాకార కటకం ఉన్న అద్దాలు అస్టిగ్‌మా టిజిమ్ ఉన్నవారికి సిలంట్రికల్ అద్దాలు వాడాల్సి ఉంటుంది. కాంటాక్ట్ లెన్స్, సర్జరీ కూడా (18 సంవత్సరాల తర్వాత) అవసరమవుతుంది. కంటి అద్దాలు కంటిన్యూగా, 12 సంవత్సరాల వరకు వాడాల్సి ఉంటుంది. హోమియో

**చికిత్స : మయోపియా:** యుఫ్రేషియా 30- కండ్ల నుండి బరువు, మంటతో నీరు కారడం, సాయంకాలం, ఇంటిలో, వెచ్చదనం వల్ల తాకిన కండ్లు వాచి, మంటతో, నొప్పి ఉంటుంది.

**ఎగారికస్ :** తలనొప్పులు, మెలకువ గా ఉన్నప్పుడు కండరాలదరడం, వేడిసూదులతో గ్రుచ్చినట్లు నొప్పి ఉండి చల్లదనాన్ని భరించలేరు. ఇవేగాక రూస్టాక్స్, ఆరంమూర్ , జెల్స్ మియం మందుల్ని వాడుకోవచ్చు.

**హైరోపియా :** పడుకున్నప్పుడు తలను కదిపిన, కనుల్ని కదిపినా, ప్రక్కకి తిరిగినా కన్నులు తిరగడం, కళ్ళు చికిలించి చూడడం రాత్రిళ్ళు మేలుకొని చదివేపిల్లల్లో తలదిమ్ము, వెలుతుర్ని చూడలేరు.

**సైలీషియా:..** తలనొప్పి మెడనుండి కండి కన్ను వరకుండి, ఐ స్ట్రెయిన్ వల్లపైకి చూచిన పడిపోవునట్లుండి, వెచ్చదనం వల్ల రిలీఫ్ ఉంటుంది. ఇవేగాక, డ్రోసిరా, సల్ఫర్, కాల్కే రియా కార్బ్, ఫాస్పరస్ మందుల్ని లక్షణాల్ని బట్టి వైద్యపర్యవేక్షణలోవాడుతూ గ్లాస్ కూడా వాడాల్సి ఉంటుంది. ❑

# వచ్చేను అలమేలుమంగ..

విష్ణుదేవుడిని దర్శించ వచ్చిన భృగుమహర్షిని గమనించలేదని, క్రోధంతో తన్నిన ఆయనను విష్ణువు ఆయన మూడవ నేత్రాన్ని చిదిమేసి, ఆ రుషి అహంకారాన్ని అణచివేసినా, ఆ అవమానం భరించలేని లక్ష్మి, భర్తను విడిచి, భూలోకం చేరింది. వైకుంఠం వీడిన భార్యలక్ష్మి కోసం శ్రీమహావిష్ణువు, ఆమెకోసం ఎంతో తపించి, గాలించాడు. చివరకు కోపం వదలి లక్ష్మీదేవి తిరుపతి దాపునే ఉన్న, తిరుచానూరు చేరి, పద్మావతిగా అవతరించి, అక్కడే కొలువై ఉన్న ఆమెను, 'వచ్చేను అలవేలుమంగ' అని తన సంకీర్తనలలో కీర్తించిన వారే, శ్రీ తాళ్లపాక అన్నమయ్య అనే పదకవితా పితామహుడు. అలివేలు మంగా పురంగా ప్రసిద్ధిగాంచిన, ఈ పుణ్యక్షేత్రాన్ని తిరుమలలో శ్రీ వేంకటేశ్వరుని దర్శనా నంతరం భక్తులందరూ, పద్మావతిదేవిని వీక్షించి తమయాత్రను పూర్తిచేసుకుంటారు. కోరిన వెంటనే మరాలిచ్చే పద్మావతీ దేవిని ఏమని పొగడుడుమే ఇక నిను ఆమని 'సొబగులఅలమేల్మంగ' అంటారు. అన్నమ్య. అంతేకాక పర మాత్ముడైన అహరిపట్టపురాణివి నీవు అంటూ, భక్తులు వేడిన వెంటనే వచ్చేసే, వెన్నెల బొమ్మగాఅమ్మవారిని వర్ణిస్తారు. మరో ఆసక్తికర అంశం ఏమొటంటే ఏడుకొండలవాడు కొండ దిగి, దేవేరి చెంతకు చేరినపుడు తమ మొరలేవీ ఆ వెంకటేశుడు సరిగా వినడం లేదని, మేముకరుణపొంద డానికి కలవారి మికామా! మరికరుణామయుడని ఆయనకి ఆ బిరుదుఎందుకని సూటిగా, అడిగే అలిమేలు మంగమ్మ భక్తులు. ఆమెకు వెంకన్నబాబుపై ఫిర్యాదులు కూడా చేస్తూ ఉండటం, మనం చూస్తూ ఉంటాము. దయామయి అయిన ఆదేవి, పుణ్యపుష్కరిణి కలిగి ఉండి, కన్నుపండువుగా కనపడుతూ, నిత్యకుంకుమ పూజలు, కల్యాణొత్స వాలతో తన వద్దకు వచ్చే వారికి శుభ ఫలాలు, ఆశీర్వాదాలు ఇచ్చే, పద్మావతీదేవి అందరికీ ఆరాధ్యదేవత. బ్రహ్మాండనాయకుడి బ్రహోత్సవాలు తిరుమలలో, శ్రీ వేంకటేశ్వరుడికి జరుపబడే విధానం మాదిరిగా, పవిత్రకార్తీక బ్రహోత్సఆలు, అలివేలుమంగా పురవాసినిఐన పద్మావతీదేవికి, కూడా వైభవంగా నిర్వహింపడం, నవరాత్రి పూజలు జరగడం ఆటపాటలు, కోలాటాల, సందడితో, భక్తజన సందోహంతో, ఆలయ ప్రాంగణం విద్యుద్దీపకాంతులతో, విరాజల్లుతూ, శోభాయమానంగా వెన్నెలలు వెదజల్లుతుంది. ఎన్నోమహిమలు కలిగిన మహాలక్ష్మి మహిలో అవతరించిన మహాశక్తి మూర్తి. కోటివరాలిచ్చే కొంగుబంగారం అంటే అలవేలుమంగమ్మ. సాక్షాత్తు కలియుగ దైవం అయిన వెంకటేశ్వరుని అర్థాంగి.

- యం.వి.రమణకుమారి.

ఆధ్యాత్మికం

# సగ్గుబియ్యం టిక్కీ



**కావలసినవి :** సగ్గుబియ్యం-కప్పు, వేయించిన పల్లీలు-కప్పు, బంగాళదుంపలు-రెండు, అల్లం-రెండు అంగుళాల ముక్క, పచ్చిమిర్చి-రెండు, జీలకర్ర-టీస్పూను, కొత్తిమీర తరుగు-పావుకప్పు, నిమ్మకాయ-అరచెక్క ఉప్పు-రుచికి సరిపడా.

**తయారీ విధానమిలా:..**

- సగ్గుబియ్యాన్ని దోరగా వేయించి, చల్లారాక పొడిచేసి పెట్టుకోవాలి. పల్లీలను బరకగా గ్రైండ్‌చేసి సగ్గుబియ్యం పొడిలో కలపాలి.
- బంగాళ దుంపలను తొక్కతీసి ముక్కలుగా తరగాలి. పచ్చిమర్చి, అల్లం కూడా ముక్కలుగా తరగాలి.
- ఇప్పుడు బంగాళదుంప ముక్కలు, అల్లం, పచ్చిమర్చి, జిలకర్ర కొత్తిమీర తరుగు వేసి గ్రైండ్ చేయాలి.
- నలిగిన మిశ్రమన్నీ, సగ్గుబియ్యం పొడిలో వేసి, రుచికి సరిపడా ఉప్పు, నిమ్మ చెక్కను పిండి రసం వేసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి.
- పదిహేను నిమిషాల తరువాత పిండిని టిక్కీల ఆకారంలో వత్తుకుని డీప్‌ఫ్రై చేస్తే సగ్గుబియ్యం టిక్కీలు రెడీ కొత్తిమీర చట్నీతో ఈ టిక్కీలు చాలా రుచిగా ఉంటాయి. ❑

# పెంకితనాన్ని ఆపేయండిలా !



ఏ తల్లి దండ్రులా తమ పిల్లలు చెడిపోవాలని కోరుకోరు. అయితే, కొన్నిసార్లు వారు మాట వినకపోవడానికీ, పెంకితనం చేయడానికీ ఇంట్లోని పెద్దలే కారణం కావోవచ్చు. అసలు సమస్యకు మూలం అర్థం చేసుకుంటే వారికి గాడిలో పెట్టొచ్చు. అదెలాగంటే..

- ఇంట్లో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలుంటే వారితో తరచూ గొడవపడటం, తిట్టడం చేస్తుంటారు కొందరు చిన్నారులు. అంతమందిలో తమ ప్రాధాన్యత తగ్గిందనే అభద్రత, తమని తక్కువగా చూస్తున్నారనే అపోహ లాంటివి ఏవైనా దీనికి కారణాలు కావొచ్చు. వారికి కాస్త సమయం కేటాయించి అడిగి తెలుసుకోండి. మీకు అందరూ సమానమేనన్న విషయాన్ని అర్థమయ్యేలా చెప్పంది.
- పిల్లల్లో అభద్రత పెరిగినప్పుడు తమ మాట అందరూ వినాల్సిందేనని మంకుపట్టు పడతారు. తల్లిగా వారు ఏ పరిస్థితుల్లో ఆ పనిచేస్తున్నారో మీరు అర్థం చేసుకోగలరు. పాపాయి బాధను తెలుసుకోండి. ఆత్మన్యూనతకు గురవుతుందా? ఎవరి వల్లైనా ఇబ్బంది పడుతోందా గమనించండి. అప్పుడు పరిష్కారం చూపించగలిగితే తను మారుతుంది. ❑




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,.RNI No. 64863. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.